RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 19 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, మే, 3, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

### 8న ప్రారంభించనున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, మే,2, తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభి ంచనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.


## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

**హైదరాబాద్, మే,2, తెలంగాణ పత్రిక:** కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వం లో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉ ద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉ భయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినం దుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగా ల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందు కు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి.



బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరులు కృతజ్ఞతలు





## ఢిల్లీలో భారీ వర్షం

### నలుగురు మృతి..

### 100 విమానాలు ఆలస్యం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షం ముంచెత్తింది. వర్షానికి ఈదురుగాలులు తోడవడంతో జనజీవనం స్తంభించింది. శుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. రాకపోకలకు అంతరాయం కలిగింది. లజ్‌పత్ నగర్, ఆర్కేపురం, ద్వారక తదితర ప్రాంతాల్లో నీరు నిలిచింది. మరోవైపు బలమైన గాలులతో చెట్లు నేలకొరిగాయి. ద్వారకలోని ఖరరి కెనాల్ గ్రామంలో పొలంలో నిర్మించిన ట్యూబ్‌వెల్ గదిపై చెట్లు విరిగి పడటంతో నలుగురు మృతించారు. వారిలో ఓ మహిళ, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## యావత్ దేశానికే తెలంగాణ రోల్ మోడల్ : రేవంత్

**హైదరాబాద్, మే,2, తెలంగాణ పత్రిక:** జన గణనతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన సర్వేకి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసిన కుల గణనను మోడల్‌గా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) తీర్మానం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శుక్రవారం (మే 2) అత్యవసర భేటీ అయ్యింది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు సీడబ్ల్యూసీ మెంబర్స్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు ఈ భేటీలో పాల్గొన్నారు.





## తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయ తలుపులు

రుద్రప్రయాగ్, మే 02: ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ దేవాలయం ద్వారాలు శుక్రవారం తెరుచుకున్నాయి. ఉదయం 7.00 గంటలకు వేద మంత్రోచ్చా రణల మధ్య ఈ అలయం ద్వారాలను తెరిచారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామీ హాజరయ్యారు. ఇక ఆలయాన్ని రకరకాల పువ్వులతో అందంగా అలంకరించారు. స్వామి వారిని దర్శించుకోనేందుకు భారీగా భక్తులు పోటెత్తారు.



## చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది



-స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
-అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి
-60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు
-ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు
-అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది
-చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
-అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
-అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం



అమరావతి, మే2,తెలంగాణ పత్రిక: ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు.



## దంచి కొడుతున్న ఎండలు..

### సతమతమవుతున్న ప్రజలు

జహీరాబాద్,మే,2, తెలంగాణ పత్రిక: జహీరాబాద్ నియోజకవర్గంలో ఎండలు దంచికొడుతున్నాయి. భానుడు ఉగ్రరూపం దాల్చి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉ దయం 8 గంటలు దాటితే చాలు సూర్యుడు భగభగమంటుండటంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఎండ లు దంచికొడుతున్నాయి. ఎండ వేడిమి తట్టుకునేందుకు ఫ్యాన్లు, కూలర్లు నడిచినా ఉక్కపోతతో సతమతమవుతున్నా రు. ఉదయం 10 గంటలకే ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఎండకు తోడుగా వడగాల్పుల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.





## ప్రజలకు శాపంగా పాలనా వైఫల్యం..

## కాంగ్రెస్ నిర్లక్ష్యం

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

సంగారెడ్డి: తెలంగాణను బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణకు అన్యాయం తప్ప ఏం చేయలేదని మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రారంభించిన బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టును రేవంత్ సర్కార్ పూర్తిగా పక్కన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం



మందమర్రి టౌన్ మే02 (తెలంగాణ పత్రిక):పాత బస్టాండ్ సెంటర్లో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగినది దేశంలో జన గణన మరియు కుల గణన చేయుటకు నిర్ణయం తీసుకున్నందుకుగాను బిజెపి మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపెల్లిసత్యనారాయణ,సీనియర్ నాయకులు డివి దీక్షితులు, ఎస్సీ మోర్చామాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రొడ్డ మోహన్ , రామటంకి దుర్గ రాజ్, కోలేటి శివ, కొంతం రాజు, ఎర్రోజు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పారిపెల్లి శ్రీనివాస్ఓం ప్రకాష్, రామ్మూర్తి, మొగిలి అంజయ్య, రాజేంద్రప్రసాద్ నాయకులు చెలిమేటి చంద్రమౌళి, జువ్వాజి భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ప్రచారం ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు ?

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో జాడలేని సిబ్బంది !

### - కేంద్రంలో కనిపించని కనీస వసతులు..- ప్రైవేటు వ్యక్తుల పై ఆధారపడుతున్న రైతన్న !-

### పేట ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆంధ్ర వ్యాపారుల హవా







అశ్వరావుపేట మే 2 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సకల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని చివర గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెబుతున్న కొందరు అధికారులు తీరు మాత్రం మార్చుకోవటం లేదు. పేరుకే సొసైటీలు రైతులకు మాత్రం అరకొరి వసతులు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేయటం అటువంటి కేంద్రాలలో ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేయుటలో మండలాల్లో సంచలన సృష్టిస్తుంది ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు లేకపోవడంతో ఆంధ్ర నుంచి కొందరు బడా వ్యాపారస్తులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని సేకరించటం అధికారులు లేకపోవడంతో రైతులు సైతం వారిపైనే ఆధారపడటం వంటి సంఘటనలు చూస్తుంటే ఇది కేవలం ప్రభుత్వ ప్రచారాలు ప్రైవేటు వ్యక్తుల వ్యాపారాల కనిపిస్తుందని నియోజకవర్గంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలోని ఓట్లపల్లి సైతం వ్యాసంగి పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది ఇటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయమన్న వసతులు కనిపించకపోగా కేవలం రైతులు కూర్చున్నటకు ఒకటి రెండు చోట్ల కుర్చీలు వేసి తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్న సందర్భాలు దర్శనమిస్తున్నాయి అంతేకాకుండా అధికారులు కేంద్రాల్లో కనిపించకపోవడంతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న ప్రదేశాలలో ఆంధ్ర వ్యాపారస్తులు యదేచ్ఛగా ధాన్యాన్ని కేంద్రంలో కొనుగోలు చేయుటలు రైతులు సైతం ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించటాలు చూస్తుంటే పేరుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్నట్లుగా కనిపిస్తున్నాయి

**ఇప్పటికే మండలంలో మొదలైన ధాన్యం కోతల పనులు !**

మండలంలో వరి పంటపై ఆధారపడే రైతన్నలు 70 శాతం మేరకు ఉన్నట్లు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్న యాసంగి పంటల వైపు కేవలం 50 శాతం మాత్రం రైతులే వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారన్నమాట వాస్తవం. ఇటువంటి సందర్భాలలో రైతులు పంట తరలించి ఆరు పూసుకుని విక్రయించుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా వసతులు కల్పిస్తుందని చెప్పటం అటువంటి ప్రదేశాలలో వసతులు కనిపించకపోవడం కొందరు రైతులకు శాపంగా మారుతుంది అధికారుల పనితీరు ఒకపక్క ప్రకృతి పై రైతులు ఆందోళన మరోపక్క ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తారో లేదోనని సందేహంతో రైతులు వ్యక్తులను ఆశ్రయించడం జరుగుతుందని సాక్షాత్తు రైతులే మీడియా ముఖంగా తెలపడం జరుగుతుంది. ఆరు నెలల కష్టం ప్రకృతి కోపానికి బలి అవుతుందని వాడి వేడిగా పనులు ప్రారంభించి భారీ స్థాయిలో పేట సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించడం జరిగినప్పటికీ అధికారులు మాత్రం కేంద్రంలో కనిపించకపోవడం ఓ చర్చనీయాంసంగా మారింది.

**లావు ఒడ్లు కొనుగోలు ప్రభుత్వం నిరాకరించటం నిజమేనా !**

తెలంగాణ రాష్ట్రం లో రైతులు పండించే ఏ పంట నైనా సరే ప్రభుత్వం బారాబరీగా కొనుగోలు చేస్తుందని మంత్రి మండలిలో మంత్రివర్యులు పదే పదే చెబుతున్నప్పటికీ కిందిస్థాయి అధికారులు మాత్రం సన్న ఒడ్లు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని లావు ఒడ్లు కొనుగోలు చేయటం లేదని అందువల్లనే ప్రైవేటు వ్యక్తులకు లావు ఒడ్లు కొనుగోలు చేస్తున్నారని మీడియా ముఖ్యంగా రైతులే చెబుతున్న మాట వేసవికాలంలో సన్న ఒడ్లు దిగుబడి కంటే లావు ఒడ్లు ఎక్కువ దిగుబడి రావటం జరుగుతుంది అందువల్ల తెలంగాణలో రైతన్నలు లావు ఒడ్లు ధాన్యాన్ని పండించుటకు సిద్ధపడతారని ప్రభుత్వ పరిశోధకులు సైతం వెల్లడిస్తున్న మాట

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనిపించని యంత్రాంగం**

అశ్వరావుపేట, ఓట్లపల్లి. వంటి ప్రాంతాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి సుమారు ఐదు రోజులు కావడంతో రైతులు వందల కొద్ది మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించడం జరిగింది ఇటువంటి కేంద్రాల్లో రైతులకు బరకాలు తాగునీరు విద్యుత్తు తూర్పార పట్టే మిషన్లు, రైతులు సమాచారం తెలుసుకునేందుకు చరవాణి చార్జింగ్ సౌకర్యాలు మహిళ రైతుల కోసం తాత్కాలిక టాయిలెట్లు బాత్రూమ్స్ తో పాటు కుర్చీలు బల్లలు మరియు సంబంధిత అధికారులు సైతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఉండేందుకు అన్ని సకల సౌకర్యాలను ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం నిధులను సైతం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు భారీ స్థాయిలో మూడు నెలలకు కాలానికి గాను భారీ ఎత్తున నిధులను వినియోగించుకునేందుకు ప్రాథమిక వ్యవసాయసంఘం సిబ్బందికి అన్ని అర్హతలు కల్పిస్తుందని ఇటువంటి సౌకర్యాలు ఉన్నప్పటికీ సెంటర్ కు సంబంధించిన సిబ్బంది గానీ రైతులకు కావలసిన వసతులు కానీ ఏర్పాట్లు చేసుకోకుండానే ప్రభుత్వ ఖజానాన్ని కొల్లగొడుతున్నారన్న వాదన లేకపోలేదు. ఇప్పటికైనా వేసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సకల సౌకర్యాలు కల్పించాలంటూ రైతు సంఘ నాయకులు సైతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

## ఘనంగా 1999-2000 పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

రంగారెడ్డి మే 02(తెలంగాణ పత్రిక):–హైదరబాద్ జిల్లా సైదాబాద్ మండలంలోని పూసల బస్తిలోని సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్ లో 1999–2000 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగినది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాలతో తమకు ఉన్న అనుబంధం,టీచర్లతో తమకు ఉన్న అభిమానాన్ని పాలు పంచుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రస్తుత పాఠశాల ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ శ్రీ అన్వేష్ హాజరుకావడం జరిగినది. ప్రిన్సిపాల్ అన్వేష్ స్కూల్ గురించి వివరంగా చెప్తూ విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి అధ్యాపకులు వింజమూరి ఈశ్వర్ (గణితం),శ్రీనివాస్ (ఫిజిక్స్),శోభారెడ్డి (బయలోజీ),వసంత టీచర్ (తెలుగు),సంగమని మేడమ్,మంజుల మేడమ్ మొదలుగు వారు పాల్గొని విద్యార్థులతో తమకుఉన్న అనుభవాన్ని పాలు పంచుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో 1999–2000 పూర్వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. విజయవంతం కావడం లో కీలక పాత్ర పోషించిన రాజేష్,వెంకటేష్ లను తోటి విద్యార్థులు ఘనంగా సన్మానించినారు. సరిత,రవి నాయక్,సుజాత, తులసి,జ్యోతి,పరుశురాం,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్ లో ఏఐటియుసి గేట్ మీటింగ్

మందమర్రి టౌన్ మే02 (తెలంగాణ పత్రిక):ఏరియా వర్క్ షాప్ లో ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ ఏరియా స్థాయిలో, కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో జరిగిన ఒప్పందం వివరాలు తెలిపారు. కార్మికుల చిరకాల కోరిక స్వంత ఇంటి కల నెరవేర్చడానికి త్వరలో కమిటీ సభ్యులు దసరా వరకు ఇవ్వాలని నిర్ణయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే పెర్క్స్ పైన ఇన్కమ్ టాక్స్ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. వర్క్ షాప్ లో కొత్త ఆర్ ఓ వాటర్ ప్లాంట్ మరియు మ్యాన్ పవర్ కన్వేయన్స్ వాహనం ఇవ్వాలని నిర్ణయం చేశారు. అలాగే కార్మికులకు మెరుగైన సంక్షేమ సౌకర్యం దృష్టి తో అధునాతన అంబులెన్సు ఏసీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసి ఒప్పందం చేయడం జరిగింది. ఇలాంటి అనేక డిమాండ్ లు సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్ , జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ ,ఏరియా అసిస్టెంట్ సెక్రటరీ సోమిరెడ్డి రాజేశం,స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు



సీవీ రమణ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు పిట్ కార్యదర్శి సి హెచ్ పి శర్మ మరియు ఏరియా నాయకులు పెద్దపల్లి భానయ్య,ఆంథోనీ దినేష్, ఎగ్గేటి రాజేశ్వరరావు అసిస్టెంట్ పిట్ కార్యదర్శి పారుపల్లి రాజేశం,కన్నం వేణు, సిద్ధం శ్రీనివాస్ అన్వేష్, పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారమే

## ఎమ్మెల్యే ఆన్ వీల్స్ లక్ష్యం ఎమ్మెల్యే కవ్వంపల్లి

తెలంగాణ పత్రిక మే 2 ఇల్లంతకుంట ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా వారి సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నదే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ముఖ్యోద్దేశమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పునరుద్ఘాటించారు. మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో శుక్రవారం ఆయన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలకు ఓర్చి సమస్యలు నివేదించడం కోసం క్యాంపు కార్యాలయానికి వస్తున్నారని, అలా కాకుండా యాప్ ద్వారా సమస్యలు నివేదిస్తే వాటిని స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. అధికారుల బృందంతో కలిసి ఆ గ్రామానికి వెళ్లి ఆ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన వివరించారు. శ్రమ లేకుండా సమస్య పరిష్కారం అవుతున్నప్పుడు శ్రమ తీసుకోవద్దన్నారు. 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమాలతో ప్రజలకు వారానికి మూడు రోజులు అందుబాటులో ఉంటూ వారికి మరింత చేరువగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన ఎమ్మెల్యే కార్యక్రమంలో అధికారులంతా భాగస్వాములు కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరఫున సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల చెంతకే వచ్చి సమస్యలు పరిష్కరించడం గొప్ప విషయమని, దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆయన కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని పూర్తి చేసేందుకు 40లక్షలు, అనంతరంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 25 లక్షలు మంజూరు చేస్తున్నట్టు కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న క్షేత్ర స్థాయి సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా,వాటిని తక్షణమే శాసనసభ్యులు



కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిష్కరించారు. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో మళ్లీ తిరిగి అసైన్ మెంట్ కమిటీల ద్వారా నిరుపేద ప్రజలకు భూమిని పంపిణీ చేసే సౌకర్యం ఉంటుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పెన్షన్, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి గ్యాస్ సబ్సిడీ, తదితర అంశాలపై ప్రజలు లేవనెత్తిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వాక ఇంజనీర్ సుదర్శన్ రెడ్డి, తహశీల్దార్ ఫారుక్, ఎంపీడీఓ శశికళ, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీఓ శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి, మిషన్ భగీరథ రాంరెడ్డి మిషన్ భగీరథ గ్రిడ్ చందు, ఏ ఈ ఓ జ్యోతి ఏపీవో చంద్రయ్య, ఏ డి ఎం వాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, సూర్యకళ, ఆరోగ్య విస్తరణ అధికారి బి.వి.ఆర్ ప్రసాద్%ష్ట్ర% సిబ్బంది తారాభాయ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్, కేశవరెడ్డి, రజనీకాంత్, సురేందర్ రెడ్డి, రాజేశం, సత్యారెడ్డి, బి లింగం, శ్రీనివాస్, పి వెంకటయ్య, శ్రీనివాస్ పుష్పలత నాగయ్య, చల్ల నారాయణ, ఆకుల సత్యం,ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



వనపర్తి జిల్లా పెబ్బేరు 02మే (తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ పెబ్బేరు శాఖ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం. చేయడం జరిగింది. దేశ జనగణన లో భాగంగా కులగణనను చేపట్టి, దాని ఆధారంగా వెనకబడిన వర్గాలకి ఆర్థిక,సామజిక, సంక్షేమ లాభాలు చేకూర్చాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాన్ని మేమంతాస్వాగతిస్తున్నామని మండల, పట్టణ బిజెపి నాయకులు తెలిపారు. ఒడ్డెక్కేదాకా ఓడ మల్లప్ప, ఒడ్డెక్కినంక బోడ మల్లప్ప అన్నట్టుంది కాంగ్రెస్ వైఖరి.. ఇన్నేండ్లు అధికారంలో ఉండి కూడా, ఓబీసీ ల కులగణన చేయాలనే సోయి లేని కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు బిజెపి చేయదలచిన కులగణనను తమ విజయం అని చెప్పుకోడానికి సిగ్గు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ టౌన్ అధ్యక్షులు క్రాంతి నాయుడు, జిల్లా అధ్యక్షులు డి నారాయణ , తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌని వేమారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మెంటంపల్లి పురుషోత్తం రెడ్డి, వనపర్తి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా బీసీ మోర్చా ఉపాధ్యక్షులు రామకృష్ణ, కంచఆంజనేయులు, గోనెల అరవింద్, కార్తీక్ శ్రీకాంత్, రాముడు, నాగరాజు, రాజు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శవాణి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి





నర్సంపేట మే 02 (తెలంగాణ పత్రిక) గత నెల 30న విడుదలైన పదవ తరగతి ఫలితాలలో శ్రీ ఆదర్శవాణి విద్యార్థులు ప్రతిభ కనబరిచి డివిజన్ టాపర్గా నిలిచారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను పూల మాలలతో అభినందించారు

2025 –2026 సంవత్సరంలో 10/10 జీపిఏ 600కు 563 మార్కులు సాధించి డివిజన్ టాపర్గా నిలిచిన కొత్త కార్తీక్ ను 558 మార్కులు సాధించిన బూర సాత్విక్ ను 557 మార్కులు సాధించిన మూలా అవినాష్ ల ను పూల బొకే తో అభినందించారు విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండాలని విద్యార్థులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా 100% ఉత్తీర్ణత సాధించడం చాలా గౌరవంగా ఉంది అని తెలియజేశారు అలాగే గత సంవత్సరం ముగ్గురు విద్యార్థులు 10/10 లు సాధించి జిల్లాలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారని ఈ సంవత్సరం నర్సంపేట డివిజన్ టాపర్గా నిలవడం చాలా గౌరవంగా ఉంది అని తెలియజేశారు 62 మంది విద్యార్థులకు 30 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉంది విద్యార్థులను అభినందించాడు విద్యార్థులు మంచిగా చదివి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకొచ్చినందుకు వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కవిత బిక్షపతి మణికంఠ శశిధర చారి ప్రిన్సిపల్స్ స్రవంతి సుధాకర్ స్వప్న చారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కోర్కాల్ లో మహిళల రాస్తారోకో..

### - ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అక్రమాలు...

### -అర్హులకు న్యాయం చేయాలంటూ బాధితుల ధర్నా...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 2. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అక్రమాలు జరిగాయంటూ కోర్కల్ గ్రామంలో మహిళలు, పురుషులు ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు. మండలంలోని కోర్కల్ గ్రామ మహిళలు, పురుషులు కరీంనగర్, జమ్మికుంట ప్రధాన రహదారిపై బైఠాయించి , నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు గంటపాటు రోడ్డు పై వాహనాలు నిలిచి పోయాయి. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. నిరుపేదలయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ కమిటీ సభ్యులు, అధికారులు వారికి నచ్చిన వారికే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు రాయడం విడ్డూరంగా ఉందన్నారు. కొంతమంది నాయకులు రూ. 20 వేలు ఇస్తే, ఇళ్ళు మంజూరు చెపిస్తామని అంటున్నారన్నారు. కవర్లు కప్పుకొని, ఉండటానికి నీడకూడ లేనివాళ్ళు ఉండగా సగం ఇళ్ల నిర్మాణం పూర్తయిన వారి దగ్గర డబ్బులు తీసుకొని వారి పేరు మీద ఇళ్ళు రాస్తున్నారని , మా బాధఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ మర్రి స్వామి ,మాజీ ఉప సర్పంచ్ పూదరి అనిల్, కృష్ణ, కొలిపాక రాకేష్, ఆంజనేయులు, రాజు బాబు, తిరుపతి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అమెరికన్ క్యాంపస్‌లలో భయోత్పాతం

అమెరికన్ విద్యా సంస్థలలో ఉన్న విదేశీ విద్యార్థులంతా ఇప్పుడు చాలా భయపడిపోతున్నారు. వాళ్ళని ఎత్తుకుపోవచ్చు లేదా వాళ్ళుంటున్న ప్రదేశాలకు వందలాది మైళ్ళ దూరంలో ఉండే నిర్బంధ కేంద్రాలకు వాళ్ళని తరలించవచ్చు. అక్కడ ఎంతకాలమైనా నిర్బంధించవచ్చు, ఆ తర్వాత వాళ్ళని వాళ్ల స్వదేశాలకు పంపేయవచ్చు. అక్కడి చట్టాలను ఉల్లంఘించినందుకు కాదు. కేవలం అక్కడి అధికారులు వాళ్ళకి తోచినట్టు వ్యవహరించడమే కారణం. కచ్చితమైన అంచనాలు లేవు కాని కనీసం 1500 మంది విద్యార్థులకు ఇప్పటిదాకా వీసాలు రద్దయ్యాయి. వారందరినీ త్వరలో వారి వారి దేశాలకు వెనక్కి పంపేయనున్నారు. ఆ విద్యార్థులలో ఎక్కువమంది "యూదు వ్యతిరేకత"ను కనబరచినందుకుగాను వారిని లక్ష్యంగా చేసుకున్నామని అధికారులు అంటున్నారు. అయితే ఈ "యూదు వ్యతిరేకత" అంటే ఏమిటన్నది ఎవరు తేలుస్తారంటే అదంతా అక్కడి అధికారుల ఇష్టమే. ఏ యే కార్యకలాపాలు "యూదు వ్యతిరేకత"గా పరిగణించబడతాయో నిర్దేశించే నిబంధనలు కాని, పరిధులు కాని ఎక్కడా లేవు. టఫ్ట్స్ యూనివర్సిటీ అని ఒకటుంది. అక్కడి విద్యార్థులు 'టఫ్ట్స్ డైలీ' అనే పత్రికను నడుపుతారు. ఆ పత్రికలో ఇజ్రాయిల్ నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని యూనివర్సిటీని కోరుతూ ఒక సంపాదకీయ వ్యాసం మరొకరితో కలిసి రాసినందుకు ఒక విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. మరొక విద్యార్థికి ఒక బంధువు ఉన్నారు. ఆ బంధువు హమాస్ కి సలహాదారుగా పని చేశారు. ఒక దశాబ్దం కిందట ఆ పదవిని వదిలేశారు. పైగా 2023లో హమాస్ చేసిన దాడిని విమర్శించారు కూడా. అయినా సరే ఈ విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు కూడా విద్యార్థులను ఇక్కట్లపాలు చేయవచ్చు. విద్యార్థుల సోషల్ మీడియా పోస్టులన్నింటినీ ఇప్పుడు అక్కడ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని బట్టి ఎవరిని ఎత్తుకుపోవచ్చు, ఎవరిని నిర్బంధించబచ్చు, ఎవరిని వారి స్వదేశాలకు తిప్పి పంపవచ్చు అన్నది నిర్ధారించనున్నారు. దాంతో భయపడిపోతున్న విద్యార్థులు వాళ్ళ సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసే పనిలో పడ్డారు. ఇంతకూ "యూదు వ్యతిరేకత"ను వ్యక్తం చేయడం అనేది చట్ట విరుద్ధం అని ఎక్కడా చెప్పలేదు. దానిపై చర్యలు తీసుకోవచ్చునని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము లక్ష్యంగా చేసుకుని శిక్షిస్తున్న విద్యార్థులంతా అమెరికన్ విదేశాంగ విధానానికి విరుద్ధంగా పని చేస్తున్నారని మాత్రమే అధికారులు చెప్తున్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా యూదు వ్యతిరేకత అనేది లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని కలిగివుంది. ఆ విధానాన్ని విమర్శించే విధంగా ఏ విదేశీ విద్యార్థి అయినా మాట్లాడినా, సోషల్ మీడియా పోస్టులు పెట్టినా ఆ విద్యార్థిని వెనక్కి పంపేస్తాం అన్నది అమెరికా పాలసీగా ఇప్పుడు ఉంది. కోట్లాది మంది పాలస్తీనియన్లను నిర్వాసితులుగా మార్చి వారి భూభాగాలను స్వాధీనం చేసుకుని అక్కడ ఇజ్రాయిల్ అనే దేశాన్ని ఏర్పాటు చేసిన "ఆక్రమణ వలసవాదాన్ని" గురించి కాస్సేపు మరిచిపోదాం. గాజాలో ఒక జాతినే ఉనికిలో లేకుండా చేయడానికి ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం, అది మానవత్వ విలువలను ఎంత ఘోరంగా నాశనం చేస్తున్నప్పటికీ, దానినీ కాస్సేపు పక్కన పెడదాం. ఈ నరమేధానికి వ్యతిరేకంగా అనేకమంది యూదు విద్యార్థులే గొంతెత్తి నిరసనలలో భాగస్వాములౌతున్నారన్న వాస్తవాన్నీ పక్కన పెడదాం. నెతాన్యహు ప్రభుత్వం గాజాలో సాగిస్తున్న దుర్మార్గాన్ని ఇజ్రాయిల్ లోని మెజారిటీ ప్రజానీకం సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నదీ పక్కన పెడదాం. "యూదు వ్యతిరేకత" వేరు. "యూదు జాత్యహంకార విస్తరణవాదం" వేరు అన్న దాన్నీ పక్కన పెడదాం. ఇక్కడ విషయం ఏమంటే అమెరికన్ ప్రభుత్వం ఎవరినైనా, ఏదో ఒక సాకుతో వెనక్కి పంపేసే హక్కు తనకు ఉన్నట్టు వ్యవహరిస్తోంది. యూదు వ్యతిరేకత అన్నది ఒక సాకు మాత్రమే. అమెరికన్ ప్రభుత్వ విధానాలతో, చర్యలతో విభేదించే ఏ అంతర్జాతీయ విద్యార్థినైనా వాళ్లు తమ దాడులకు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇప్పుడు విదేశీ విద్యార్థుల మీద, విదేశీ ప్రొఫెసర్ల మీద–వాళ్ళు గ్రీన్ కార్డు హోల్డర్లు అయినప్పటికీ– దాడులు సాగిస్తున్న అమెరికన్ ప్రభుత్వం రేపు తన స్వంత పౌరుల మీద కూడా ఇదే మాదిరిగా దాడులు చేయదన్న గ్యారంటీ ఏమైనా ఉందా? అమెరికన్ రాజ్యాంగం లోని మొదటి అమెండ్‌మెంట్ వాక్ స్వేచ్ఛను గ్యారంటీ చేస్తుంది. గ్రీన్ కార్డు కలిగివున్న వాళ్ళకి ఇది వర్తిస్తుందా అన్న సందేహం ఉండొచ్చు. కాని ఈ రోజు గ్రీన్ కార్డు కలిగినవారి స్వేచ్ఛను నిరాకరించగలిగిన ప్రభుత్వం రేపు అమెరికన్ పౌరులకు కూడా నిరాకరించదన్న గ్యారంటీ ఏముంది? వాళ్ళు కూడా "అమెరికా వ్యతిరేకులతో" చేతులు కలుపుతున్నారన్న సాకుతో శిక్షార్హులుగా పరిగణించబడతారు కదా? 1960–70 దశకాల్లో అమెరికన్ యూనివర్సిటీల్లో వాతావరణం ఏవిధంగా ఉండేదో, దానితో పోల్చి ప్రస్తుత వాతావరణాన్ని పరిశీలిద్దాం. అమెరికాలోను, ఇతర దేశాల్లోను యూనివర్సిటీల్లో వియత్నాం మీద అమెరికా సాగిస్తూండిన యుద్ధానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు తలెత్తాయి. ఎక్కడ చదువుకుంటున్న విదేశాల విద్యార్థులు అక్కడ యూనివర్సిటీల్లో జరిగిన నిరసన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆ విదేశీ విద్యార్థులను ప్రత్యేకించి లక్ష్యం చేసుకుని బెదిరించినదీ లేదు, నిర్బంధించినదీ లేదు. మరి అప్పటికి, ఇప్పటికి వచ్చిన తేడా ఏమిటి? ఎందుకు ఇప్పుడు ఈ విధంగా విదేశీ విద్యార్థులను భయోత్పాతానికి గురిచేస్తున్నారు? సామ్రాజ్యవాదం స్వభావంలో మార్పు వచ్చినదేమీ లేదు. అప్పుడెంత నిర్దాక్షిణ్యంగా సామ్రాజ్యవాదం ఉండేదో, ఇప్పుడూ అంతే నిర్దాక్షిణ్యంగా ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో బలహీన పడిన సామ్రాజ్యవాదం ఆ తర్వాత కాలంలో కోలుకుని మళ్ళీ పుంజుకుంది. వియత్నాం యుద్ధంలో అమెరికా ఓడిపోయినా, సామ్రాజ్యవాదం మొత్తంగా చూసినప్పుడు తన బలాన్ని కూడగట్టుకోగలిగింది. ఒక పక్క సోవియట్ యూనియన్ నుండి సామ్రాజ్యవాదానికి తీవ్రమైన సవాలు ఎదురౌతూనే వుండేది. అయినా, ఆ సవాలును తాను తట్టుకోగలను అన్న ధీమా సంపాదించుకుంది సామ్రాజ్యవాదం. అప్పటి వైరుధ్యాలను తాను ఎదుర్కొని తనకు అనుగుణంగా మలుచుకోగలదన్న ధీమా అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఉండేదని పాల్ బేరన్, పాల్ ఎం స్వీజీ, హెర్బర్ట్ మార్కస్ వంటి మార్క్సిస్టు మేధావులు భావించారు. అప్పటి పరిస్థితికి ఇప్పటి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అమెరికన్ సామ్రాజ్యవాదం, దానితోబాటు మొత్తం సామ్రాజ్యవాద శిబిరం ఒక సంక్షోభంలో పూర్తిగా దిగబడిపోయివుంది. ఈ పరిస్థితుల్లో తనకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా, వారందరినీ ఎలాగైనా వదిలించుకోవాలనే యావ ఈ సంక్షోభ కారణంగానే సామ్రాజ్యవాదానికి పట్టుకుంది. ఆ వ్యతిరేకత యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఉండే మేధావుల నుంచే భావాల రూపంలో వచ్చినా, దానిని సైతం సహించే పరిస్థితి సామ్రాజ్యవాదానికి లేదు. అమెరికన్ విద్యా సంస్థల క్యాంపస్‌లన్నీ ఉదారవాదులతో, వామపక్ష మూకలతో నిండిపోయి వున్నాయని, వారందరినీ వదిలించుకోవాలని ట్రంప్ ప్రభుత్వం బహిరంగంగానే ప్రకటించింది. దానికి అనుగుణంగానే అధికారులు ఎక్కడికక్కడ క్యాంపస్ నిరసనకారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఈ నిర్ధారణను చాలా మంది వ్యతిరేకించవచ్చు. ఇప్పుడు జరుగుతున్నదానికి కారణం ట్రంప్ అనే వ్యక్తికి ఫాసిస్టు మైండ్‌సెట్ ఉండడమే అని వారు అంటారు.

# పురుమళ్లపై తక్షణమే వేటు వేయండి

**- వెలిచాల రాజేందర్ రావునేతృత్వంలో పురుమళ్ల శ్రీనివాస్‌పై పీసీసీ అధ్యక్షుడికి ఫిర్యాదు- నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకుంటాం.. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నేతలతో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 2: గత నెల 28వ తేదీన కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్?చార్జి పురుమళ్ల శ్రీనివాస్? పరోక్షంగా దూషణలకు దిగిన అంశంపై ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్?, పార్టీ పరిశీలకులు, ముఖ్యనేతల నుంచి నివేదిక తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్? కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు హామీ ఇచ్చారు. పార్టీ పరువు తీసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. పార్టీ పరువు బజారుకు ఈడ్చే వారిపై, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికార ఒప్పందం చేసుకొని మంత్రి పొన్నం ప్రభాకర్‌పై దూషణలకు దిగుతూ, పార్టీ పరువు తీస్తున్న పురుమళ్లను శ్రీనివాస్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్? పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇం?చార్జి వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో కరీంనగర్? జిల్లాకు 200 మంది కాంగ్రెస్ ముఖ్యనేతలు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్? ముఖ్య నేతలు 200 మంది స్వచ్ఛందంగా మూకుమ్మడిగా సంతకాలు సేకరించి హైదరాబాద్ లోని గాంధీభవన్‌కు తరలివెళ్లారు. వెలిచాల రాజేందర్? రావు అధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు గాంధీభవన్?లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిశారు. మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పురుమళ్ల శ్రీనివాస్?ను వెంటనే బహిష్కరించాలని, తద్వారా పార్టీని బలోపేతం చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా పురుమళ్ల వ్యవహారంపై పీసీసీ అధ్యక్షుడితో సుదీర్ఘంగా చర్చించారు. గత నెల 28వ తేదీన



జరిగిన సమావేశంలో పురుమళ్ల మంత్రి పొన్నంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, దూషణలు, మంత్రిపై అక్కసు వెళ్లగక్కుతున్న వైనం.. ఆయనతో పార్టీకి జరుగుతున్న నష్టం.. తదితర అంశాలను ముఖ్యనేతలు మహేశ్? కుమార్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. అన్ని విషయాలను పీసీసీ అధ్యక్షుడు ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్? నేతలతో పీసీసీ అధ్యక్షుడు మాట్లాడారు. పురుమళ్ల వ్యవహారాన్ని పార్టీ నేతల నుంచి తెలుసుకున్నానని, వెలిచాల రాజేందర్ రావు తన దృష్టికి తీసుకొచ్చారని, పూర్తి వివరాలతో నివేదిక తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. మీరు ఏలాంటి ఆందోళన చెందవద్దు.. పార్టీలో అధిష్టానమే సుప్రీం.. వారి ఆదేశాలను పాటించాలని సూచించారు. బహిరంగంగా విమర్శలు చేస్తూ పార్టీ పరువు తీసే వారిని ఉపేక్షించమని, సీనియర్? నేత, మంత్రి పొన్నం ప్రభాకర్‌పై శ్రీనివాస్ వ్యక్తిగతంగా దూషణలకు దిగడం పద్ధతి కాదని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి సానుకూలంగా చర్చించుకుంటే బాగుంటుందని తెలిపారు. ఇలా వ్యవహరించడం బాగా లేదని, శ్రీనివాస్? తీరు సరిగా లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, మరో వైపు కాంగ్రెస్? పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించారు.

పురుమళ్ల పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారుకాంగ్రెస్ ముఖ్యనేతలు పురుమళ్ల శ్రీనివాస్ వ్యవహారం రోజు రోజుకు శృతి మించుతున్నదని, బీజేపీ, బీఆర్ఎస్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొని పార్టీలోనే ప్రతిపక్ష నేతలాగా వ్యవహరిస్తున్న తీరు విస్మయం కలుగుతున్నదని పీసీసీ అధ్యక్షుడి దృష్టికి కాంగ్రెస్ నేతలు తీసుకొచ్చారు. కరీంనగర్?లో కాంగ్రెస్? పరిస్థితి దారుణంగా మారిందని, శ్రీనివాస్ వ్యవహరిస్తున్న తీరుతో పార్టీ పెద్దలే తలలు పట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గత నెల 28వ తేదీ సోమవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సన్నాహక సమావేశం జరిగిందనీ, దీనికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ పరిశీలకులు, ఇతర ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని వివరించారు. పురుమళ్ల శ్రీనివాస్? కుట్రపూరితంగా అల జడి సృష్టించేందుకు హాజరై మంత్రి పొన్నంపై పరోక్షంగా దుర్భాషలాడారని పేర్కొన్నారు. సమావేశానికి వచ్చిన ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకులు, పార్టీ పెద్దల ముందే పార్టీ లైన్ దాటి తమరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. దీంతో అక్కడ ఉన్న కాంగ్రెస్? నాయకులు, కార్యకర్తలే శ్రీనివాస్?పై తిరగబడ్డారని తెలిపారు. ఇప్పటికే పార్టీ పెద్దలు ఆయనకు రెండు సార్లు షోకాజ్? నోటీస్? అందించారని, అయినా ఆయనపై ఏలాంటి చర్య మాత్రం తీసుకోలేదనీ, పట్టపగ్గాల్లేకుండా నీచంగా పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారని విన్నవించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్?ఎస్? అభ్యర్థి గంగుల కమలాకర్‌కు శ్రీనివాస్? అమ్ముడుపోయారని ఫిర్యాదు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికార ఒప్పందం చేసుకొని పార్టీకి నష్టం చేకూరుస్తున్నారని, ఇలాంటి వ్యక్తిని వెంటనే పార్టీ నుంచి తక్షణం సస్పెండ్ చేయాలని కోరారు. లేకపోతే కరీంనగర్?లో పార్టీకి భవిష్యత్? ఉండదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్? పార్టీ కరీంనగర్? పార్లమెంట్? ఇన్?చార్జి వెలిచాల రాజేందర్? రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్, పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జనద్ రహమాత్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, తాజా మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రానికి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దు

**- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 02 (తెలంగాణ పత్రిక): ఈ నెల 4న జిల్లాలో నిర్వహించే యూజీ నీట్ 2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఇలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురాకూడదని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. యూజీ నీట్ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు హాల్ టికెట్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటో, 1 పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్ / పాన్ కార్డ్ తదితర ఏదేని ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకొని రావాలని అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించరని అన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం 883 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష



నిర్వహణకు పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులను సమకూర్చడం జరిగిందని ఆర్టీసీ బస్సులను కూడా విద్యార్థులను సమయానికి పరీక్ష కేంద్రాలకు చేర్చేలా ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష అధికారుల నియామకం, శిక్షణ పూర్తయిందని విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకొని ప్రశాంతంగా పరీక్ష రాయాలని తెలిపారు.

## కూల్ డ్రింక్స్ వద్దు సహజ- పానీయాలు ముద్దు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 02) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తేదీ:02 –05–2025 శుక్రవారం రోజున కలెక్టరేట్ ఆవరణంలో జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో " కూల్ డ్రింక్స్ మానేద్దాం – సహజపానీయాలు సేవిద్దాం"అనే నినాదంతో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. రజిత డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కూల్ డ్రింక్స్ యొక్క అనర్థాలను వివరించారు. వేసవి కాలంలో ప్రజలు రసాయనాలతో తయారుచేసిన కూల్ డ్రింక్స్ అధికంగా తాగుతారు. వీటివల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా క్యాన్సర్, బిపి, ఆడవాళ్ళలో ఇన్ ఫెర్టిలిటీ ప్రాబ్లమ్స్ , మధుమేహం లాంటి సమస్యలు వస్తాయని అన్నారు కావున కూల్ డ్రింక్స్ కు బదులు సహజపానీయాలైన పండ్లరసాలు, చెరుకు రసం, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, రాగి జావా తాగాలని పేర్కొన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపకులు సి. రామరాజు, మాట్లాడుతూ ...ప్రజలకు హాని కలిగించే కూల్డ్రింక్స్ ప్రమోషన్ ను సినిమా తారలు, సెలబ్రిటీలు చేసే అడ్వర్టైజ్మెంట్లు ఆపాలన్నారు. ప్రభుత్వం సైతం వారిపై చట్టపరమైనల చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు సంపతి రమేష్,జ్ఞాన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు బుర్కా గోపాల్, ద్యావనపల్లి శ్రీహరి, జిల్లా బాధ్యులు హనుమంత్ గౌడ్ జిల్లా వైద్య సిబ్బంది డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ మీడియా ఆఫీసర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద... 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు

**- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాం - పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 02 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈనెల 4న జరిగే నీట్ (యూ.జి) రెండు పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విదించనైనదని.., మధ్యాహ్నం 1:00 నుండి సాయంత్రం 7 గంటల వరకు అమల్లో వుంటుందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ చేయాలని.., పరిక్ష కేంద్రాల వద్ద పట్టిఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాల వివరాలు...

1. గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ (సిద్దిపేట)
2. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మెదక్ రోడ్ (సిద్దిపేట)

పాటించాల్సిన నియమాలు.– ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్ష జరిగేలా చూడాలని బయోమెట్రిక్ మరియు అభ్యర్థి యొక్క ఐడెంటిఫికేషన్ లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేయాలని తెలిపారు. – మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గం. వరకు పరీక్ష సమయంలో అభ్యర్థులను ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, ఈ నిర్ణీత సమయంలో



అభ్యర్థులు పరీక్ష కేంద్రంకి చేరుకోవాలని అన్నారు. – అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు,రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, ఒక పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. – అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూడదని తెలియజేశారు. – షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని సూచించారు. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.

## పది ఫలితాల్లో స్కూల్ స్టాపర్ గా కె విష్ణువర్ధన్ కాంత్ అభినందించిన ప్రిన్సిపాల్ తరంగిణి



వరంగల్ జిల్లా మే 02 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా మట్టేవాడలోని కిడ్డికూప్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన కె విష్ణువర్ధన్ కాంత్ ను. అభినందించి శాల్వాతో సత్కరించిన ప్రిన్సిపాల్ కర్ర తరంగిణి . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కిడ్డికూఫ్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో 31 మంది విద్యార్థులు 500 నుంచి 558 మార్కులు సాధించారని. కే విష్ణువర్ధన్ కాంత్ 569 మార్కులు సాధించి స్కూల్ స్టాపర్ గా నిలిచారని ఇలాగే పై చదువులలో కూడా ఉన్నతమైన స్థాయిలో నిలవాలని. ప్రధానోపాధ్యాయులు కర్ర తరంగిణి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి మల్లేశం ఉపాధ్యాయురాలు మాధవి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



కోనరావుపేట మే 2 (తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో శుక్రవారం ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా నీరటి సంజీవ్, ఉపాధ్యక్షులుగా సుంకరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా చిట్యాల బాబు, సలహాదారులుగా మంగళగిరి శ్రీనివాస్, కచ్చకాయల మహేష్, ఎర్రవెల్లి నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నీరటి సంజీవ్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు నూతన కార్యవర్గం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మే 6న జాబ్ మేళా నిర్వహణ.

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.**

పెద్దపల్లి ప్రతినిధి మే 02 (తెలంగాణ పత్రిక) జల్లాలోని నిరుద్యోగ యువకులకు కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ లో ఉద్యోగాలు కల్పించుటకు మే 6న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ సంస్థలో 50 వేర్ హౌసింగ్ అసోసియేట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18–35 లోపు, ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మే 6 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెం 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 6309518695, 7093172221, 7093172221, 709317222 8985336947,, నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

### అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టంతో ఇష్టపడి చదవాలి: మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) మే2తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్రంలో విద్య వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభసించాలని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐ టి డి పి ఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత రూపొందించి అక్షరాస్యతపెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు. ఎంత చదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యని అభ్యసించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్పు దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని, జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణరూపొందించుకునే ముందు పోతున్నామని తెలిపారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క డబుల్ పి హెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. ముందుగా జిల్లాలోని తాడ్వాయి, జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని ఇప్పించినందుకు



గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చరర్లు సన్మానించారు. అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు. ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట మండల్ పులిమామిడి గ్రామంలో కాళ ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు

మెదక్ జిల్లా చేగుంట మండలం మే 2 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు చేగుంట మండలంలోని పులిమామిడి గ్రామంలో తెలంగాణ సంస్కృతిక సారద కళాకారుల చేత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బండ్లు నడపాలని గంజాయి ట్రక్స్ కు యువత బానిస కావద్దు అని పరిసరాల పరిశు భ్రత పాటించి ఆరోగ్యం గా ఉండాలని ప్రభుత్వం సంక్షేమ పథకాలు వినియోగించు కోవాలని సంస్కృతి శారద కళాకారులు మాటా పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈరోజు కళా ప్రదర్శన లో పాల్గొన్న కళాకారులు టీమ్ కోఆర్డినేటర్ శివాల కృష్ణ ఆస రామారావు బిట్ల ఎల్లయ్య జినుక దేవదాస్ కుమ్మరి నర్సయ్య ఏల సిద్ధులు తుమ్మల ఎల్లయ్య సంబురం శేఖర్ టేక్మాల్ విజయలక్ష్మి కరంగుల మాధవి ఈ కళా ప్రదర్శనలో పాల్గొన్న గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తెలంగాణ పత్రిక మే 2 ఇల్లంతకుంట : ఇల్లంతకుంట మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ పంపిణీ చేశారు.

శుక్రవారం ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మండలానికి 13వ విడతలో 23 మందికి ఆరు లక్షల 20వేల రూపాయలు, 14వ విడతలో 44 మందికి 11 లక్షల రూపాయలు వెరసి మొత్తం 17 లక్షల 20 వేల రూపాయలు మంజూరు కాగా వీటిని ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల పరిషత్ అధికారి శశిధర్, తాసిల్దార్ ఎంఏ ఫరూక్, ఎంపీఓ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్, కేశవరెడ్డి, రజనీకాంత్, సురేందర్ రెడ్డి, రాజేశం, సత్యారెడ్డి, బి లింగం, శ్రీనివాస్, పి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మదర్ డైరీకి 50 కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలి

**- ఇన్సెంటివ్ తోపాటు 5 నెలల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలి- తెలంగాణ పాల రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు, కో-కన్వీనర్ పెసరకాయల జంగారెడ్డిలు డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 02 నష్టాల్లో కూరుకుపోయిన మదర్ డైరీ సంస్థకు ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ పాల రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ నరసింహులు, కో–కన్వీనర్ పెసరకాయల జంగారెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున హయత్ నగర్ లోని మదర్ డైరీ సంస్థలో చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్ డైరీ సంస్థ ఐదు బిల్లులు పెండింగ్ లో ఉంచి పాడి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు. నష్టాలకు కారణం రైతులు కాదని, పాలకవర్గాలు చేసిన తప్పిదాలే దీనికి కారణమని అన్నారు. పాడి రైతుల కష్టార్జితంతో కూడబెట్టిన ఆస్తులను అమ్మొద్దని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్ ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా లీటర్ పాలకు ఐదు రూపాయలు ఇన్సెంటివ్ రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. ప్రతి పది రోజులకు ఓసారి పాల బిల్లులు చెల్లించాలని, ప్రైవేటు పాల సేకరణను నియంత్రించి పాల రైతులకు నష్టం జరగకుండా పాల ధరలను పెంచి మదర్ డైరీ సంస్థను కాపాడుకోవాలని అన్నారు. పాడి పశువులకు దాన 50% సబ్సిడీపై ఇవ్వాలి, గడ్డి కోసే యంత్రాలను 80 శాతం సబ్సిడీపై ఇవ్వాలన్నారు. పాడి పశువులకు, పాడి రైతులకు భీమా సౌకర్యం కల్పించి ఆ బీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలని



అన్నారు. భూమిలేని వారికి,వ్యవసాయ కార్మికులకు 90 శాతం సబ్సిడీపై పాడి పశువులను పంపిణీ చేయాలని అన్నారు.పశువుల కొట్టం నిర్మాణానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ ఇవ్వాలని అన్నారు.పాల రైతులకు మూడు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి పాల రైతు నాయకులు బి మహేందర్ రెడ్డి, కే శివరామిరెడ్డి, బండి నాగయ్య,సందిల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కలతో పాటు కులగణన నిర్వహించాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం

### భారత ప్రధాన మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 02) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో, మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, నాయకత్వంలో భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగినది భారత దేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. బుదవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో, జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన తప్పుల తడకగా లెక్కలు చేసి మళ్ళీ లెక్కిస్తామని ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదు కానీ మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్ సి, ఎస్ టి లు మరియు ప్రతి కులస్తులు అందరూ స్వాగతిస్తున్నారు ఈ కులగణణ 'సమ్మిళిత వృద్ధి' వేగం గా పుంజుకుంటుందని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబరులో జన, కులగణనను ప్రారంభించి, రెండేళ్లలో ముగించనున్నట్లు



తెలిసింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, చిత్ర పటానికి భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల అధ్యక్షుడు పరశురామ్ ఎడపల్లి, ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహచారి, మాజి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, గంగిపెల్లి స్వామికుమార్, పసికంటి వెంకటేశం, చీలుముల రమేశ్, కొండం శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కల్యాణం అనిల్ కుమార్, మెరుపుల గంగాధర్ గౌడ్,సారంపల్లి రాజు, గంగాధర్ చారి, మోడీ నిఖిల్, నవీన్, రజినీకాంత్, సాయికుమార్, ప్రశాంత్, అనిల్,దూస శ్రీకాంత్,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన గిరిజనేత్ర భూములను దోచుకుంటున్న, అగ్రవర్ణాల నాయకులు

**- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు.- కబ్జాదారులకు హద్దు అదుపు లేకుండా పోయింది.- వారిని పట్టించుకునే నాధుడే లేడు అంటున్న గ్రామ ప్రజలు**



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. హేమచంద్రపురం గ్రామపంచాయతీలో. ఎక్కడ భూమి కనబడితే అక్కడ. కబ్జాదారులు వాలిపోతున్నారు. ఇదేమని ప్రశ్నించే నాధుడే లేడు. కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న. అధికారులు. మామూలు మత్తులో తూలిపోతున్న అధికారులు. ఏం చంద్రాపురం గ్రామపంచాయతీ అంటేనే. కబ్జాదారుల నిలయముగా మారింది. గత కొన్ని ఏళ్లుగా. ఈ ప్రాంతంలో కబ్జాదారులు ఎక్కువైపోయారు. ఎక్కడ ఖాళీ జాగా కనపడితే అక్కడ వాలిపోతున్నారు. ఇకనైనా రెవెన్యూ వ్యవస్థ. కబ్జాదారులపై నిఘా ఉంచి. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. లేకపోతే వారి ఆగడాలు. ఎక్కువైతున్నాయి. ఫోర్జరీ సంతకాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న. కబ్జాదారు. ఇలాంటి వారిపై చర్య తీసుకోకపోతే. వారి ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. ఆ ప్రాంతంలో నివసించే పెద్దమనుషుల ను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కబ్జాదారులకే వత్తాసు పలుకుతూ వారు పబ్బం గడుపుకుంటున్నారు. ఇకనైనా రెవెన్యూ వ్యవస్థ కనులు తెరిచి. మీరు ఏ సర్వే నెంబర్లు పట్టా భూమి నైతేనేమి గవర్నమెంట్ ల్యాండ్ అయితేనేమి విచారించి. పట్టాదారులకు,అప్ప చెప్పాలని . గవర్నమెంట్ భూమైతేనే గవర్నమెంట్ స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలో గవర్నమెంట్ అసైన్మెంట్ ల్యాండ్ ఎన్ని ఎకరాలు ఉన్నది. అని సర్వే చేపించి. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిందిగా. ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. గత ఎన్నో ఏళుగా. ప్రభుత్వ భూమి అయితే నేమి. ఏ భూమైనా సరే. మేము కబ్జా చేసిన. అధికార బలం మాకు ఉన్నది. మేము వాళ్ళ మనుషలము ఈ పార్టీ వాళ్ళను మేము. మా నాయకుడు చూసుకుంటాడు. అని ధీమాతో. వ్యవహరిస్తున్నారు. ఇలాంటి కబ్జాదారులను. ఈ గ్రామ పంచాయతీ నుంచి తరిమికొట్టాలని. ఆ ప్రాంత ప్రజల వాపోతున్నారు. ఇకనైనా వారిపై చర్యలు తీసుకోకపోతే. విచ్చలవిడిగా తయారవుతారు. గత కొన్ని సంవత్సరాలుగా. ఏ అధికారి కూడా పట్టించుకునే నాధుడు లేడు. కాబట్టి ఈ ప్రాంత ప్రజలు కోరుకునేది ఏమిటంటే. కబ్జాదారుల నుండి విముక్తి మాకు కలిగించండి మహా ప్రభువా అని వేడుకుంటున్నారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి :జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 2: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సీతారాంపూర్ లోని ఐ.వి.వై పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐ. వి. వై పాఠశాల సహకారంతో 40 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 30 రోజుల పాటు కంప్యూటర్ అప్లికేషన్స్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు వస్తే మరో బ్యాచిలో శిక్షణ ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో థియరీ, ప్రాక్టికల్స్ పై దృష్టిపెట్టి విజయవంతంగా కోచింగ్ పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పుడు నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతో ఉ



పయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.వి.వై స్కూల్ చైర్మన్ పసుల మహేష్, కో చైర్మన్ శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , మే 2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) వేసవి కాలంలో వడ దెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమయితే తప్ప బయటికి వెళ్లకూడదని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వేసవిలో చేయవలసినవి, చేయకూడనివి కరపత్రాల రూపంలో ప్రచారం సాగించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ద్వారా గ్రామాల్లో పాటల రూపంలో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు చల్లని ప్రదేశాల్లో ఉండటానికి ప్రయత్నించాలని, బయటికి వెళ్ళడం అత్యవసరం అయితే గొడుగు లేదా టోపీ, తలపాగా కట్టుకోవాలని తెలిపారు. ఎండలో తేలికపాటి శారీరక శ్రమకు మాత్రమే హాజరు కావాలన్నారు. ఉప్పుతో గల మజ్జిగ లేదా గ్లూకోజ్ నీటిని ఎక్కువగా తీసుకోవాలని, ద్రవ పదార్థాలు, పండ్లరసాలు తీసుకోవడం జరగాలని తెలిపారు. వడ దెబ్బకు గురైన వ్యక్తులను చల్లని ప్రదేశాలకు తరలించాలని, వేడితో బాధపడుతున్న వారికి వదులు దుస్తులు ధరించాలని అన్నారు. వడ దెబ్బ సోకిన వారు తీవ్రంగా ఉంటే వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని అన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రత్యక్ష సూర్యకాంతికి గురికాకుండా ఉండాలని, నలుపు, సింథటిక్, మంద పాటి దుస్తులను వినియోగించకూడదని తెలిపారు. వేసవిలో ఉప్పు కలిపిన ద్రావణం ను ఎక్కువగా తీసుకోవాలని, నివసించే గదుల్లోకి వేడి గాలి సోకకుండా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం టీబీ క్షయవ్యాధులను నిర్మూలిద్దాం...

### మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్...



కోనరావుపేట మే 2 (తెలంగాణ పత్రిక): ఆరోగ్యవంతమైన సమాజం కోసం టీబీ, క్షయ వ్యాధులను నిర్మూలించడం కోసం ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి, క్షయ వ్యాధులతో బాధపడుతూ మందులు వాడుతున్న బాధితులకు, వారితో దగ్గర సంబంధం కలిగి ఉన్న కుటుంబ సభ్యులకు అందరికీ రోగనిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రషీద్, ల్యాబ్ టెక్నీషియన్ జనార్ధన్, జేత్య, నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారం చేస్తున్న గట్టు ప్రశాంత్, కిమ్ ఫహద్ పై వన్ టౌన్ లో పిర్యాదు



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 2: కరీంనగర్ జిల్లా ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్ వసూల్ దందా చేశారని ఫేక్ న్యూస్ పై దిన పత్రికల్లో వచ్చిన కథనాలను ప్రచురించి సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్న యూత్ కాంగ్రెస్ కరీంనగర్ రూరల్ ప్రెసిడెంట్ గట్టు ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్ పై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల కృపాసాగర్ ఆధ్వర్యంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు చేసిన వారిలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా గజన్ నాయక్ , యువజన కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు కొక్కు సందీప్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ కరీంనగర్ టౌన్ ఉపాధ్యక్షులు కసీఫ్ మీర్జా ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ సూఫియాన్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో పుడమి హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




యాచారం మే 02 (తెలంగాణ పత్రిక):-తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పుడమి హై స్కూల్ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సంజీవ్,చైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులను ప్రిన్సిపల్ ఉస్మాన్,వైస్ ప్రిన్సిపల్ శోభారాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 600 మార్కులగాను ప్రణవి 565 మార్కులు,చందన 558,యశిక 548,బృందావని 534 ఇతర ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ,ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే అద్భుత విజయం సాధించగలిగామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించాలి డీఆర్డీఏ పీడీ కి ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

మే 2 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మాకు గతనాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జగిత్యాల పిడి రఘు వరణ్ కు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. పీడీ స్పందిస్తూ సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి తొందరలోనే జీతాలు వచ్చేలా చూస్తానని తెలియజేశారని రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు జాబ్ కార్డు కలిగిన కూలీలను ఉపాధి పనులకు తీసుకెళ్లి పనులు చేస్తూ, రికార్డులు రాస్తూ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేయడానికి ఎండకు, వానకు, చలిని భరిస్తూ గుట్టల్లో, చెరువుల్లో, కుంటల్లో బాధ్యతగా పనిచేయిస్తున్న మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకుని వెంటనే వేతనాలు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోన్నం రాజా గౌడ్, గోనపల్లి మహేష్ , లక్మన్, తిరుపతి , రేవతి , జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ కార్యవర్గం పాల్గొనడం జరిగింది.



## బాల్యవివాహాలు అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత - సోషల్ మోబిలైజర్ యాదగిరి

నార్సింగి మే 02 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బాల్య వివాహాలు లేని భారత దేశం కోసం "సత్యార్థి" ఆధ్వర్యంలో జామియా మస్జిద్ లో సంస్థ కమ్యూనిటీ సోషల్ మోబిలైజర్ యాదగిరి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి అవగాహన కల్పిస్తూ 18 సం నిండిన అమ్మాయిలకు, 21 సం పూర్తి అయిన అబ్బాయిలకు పెళ్ళిళ్ళు చేయాలని అన్నారు. చిన్న వయస్సు లో పెళ్ళిళ్ళు చేస్తే అనర్థాలు జరుగుతాయని, పెళ్లి, సంసారం, కుటుంబం వంటి వాటికి మానసికంగా సంసిద్ధం కావడానికి, గర్భధారణ కు సరైన వయస్సు 18 సం పైనే అని అన్నారు. చిన్న వయస్సు లో గర్భధారణ జరిగితే తల్లి, బిడ్డ ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటుందని, చిన్న వయస్సు లో జీవన విధానాల పై సరైన అవగాహన, మానసిక పరిపక్వత లేక సంసార జీవితంలో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, అందుకు గాను అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్లి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షార్హులు అని, వీరికి రెండు సం జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా అని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, చూసినా వెంటనే సంబంధిత అధికారులు అయిన "చైల్డ్ లైన్" 1098, పోలీస్ శాఖ 100, విజన్ సంస్థ వారికి, గ్రామ కార్యదర్శి,




తహసిల్దారు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్టు అధికారి (సిడిపిఒ), బిబిఎ హెల్ప్ లైన్ నెంబరు 18001027222, అంగన్వాడి వర్కర్ల కు, పాఠశాల టీచర్ల కు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందివ్వాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో బాల్య వివాహాల కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి, మస్జిద్ ఇమామ్ అహ్మద్ రజా, మోఅజ్జిన్ ఏజాస్, గుల్ఫేజ్, ముజీబ్, రహీమ్ ఖురేషి, ఇర్ఫాన్ పాషా, ఖదీర్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## బెయిల్ కోసం అప్పు -అప్పు ఎగ్గొట్టేందుకు రుణదాత హత్య నరసనపల్లి మర్డర్ కేసు ఛేదించిన పోలీసులు-పాత నిరసుడి అరెస్టు

కామారెడ్డి, మే 02,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలోని నరసనపల్లి గ్రామంలో గత నెల 30న జరిగిన మహిళా హత్య కేసును పోలీసులు 42 గంటల్లోనే ఛేదించారు. శుక్రవారం కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. గత నెల 30న పోలీస్ స్టేషన్ పరిధిలోని నరసన్నపల్లి గ్రామ శివారులో వ్యవసాయ క్షేత్రం వద్ద చిదురు కవిత (44) అనే మహిళను గుర్తుతెలియని వ్యక్తులు గొంతుకు చీరతో ఉరివేసి హత్య చేశాడు. ఈనెల 01న ఆమె భర్త గంగారెడ్డి దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కామారెడ్డి అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి రూరల్ సీఐ రామన్ ,దేవనపల్లి ఎస్సై గూడెం రాజు ఆధ్వర్యంలో విచారణ లో భాగంగా సీసీ కెమెరాలు పరిశీలించారు. సాంకేతిక సహాయంతో దోమకొండ మండలం చింతమన్ పల్లి లో పల్లికి చెందిన జంగంపల్లి మహేష్ అనే పాత నేరస్తుడిని అదుపులోకి తీసుకొని విచారించడంతో కవిత మర్డర్ కేసు కొలిక్కి వచ్చింది. జంగంపల్లి మహేష్ పై ఇదివరకు భిక్కనూర్ పోలీస్ స్టేషన్లో ఒక మర్డర్ కేసు ఉంది ఆ కేసులో బెయిల్ కొరకు చిదురు కవిత వద్ద మహేష్, రూ.లక్ష అప్పు తీసుకున్నాడు. ఇటీవల కాలంలో అప్పు తిరిగి చెల్లించాలని పథకం పన్నాడు. ఈనెల




30న కవిత వ్యవసాయ భూమి వద్దకు వస్తే డబ్బులు చెల్లిస్తానని నమ్మబలికాడు అక్కడికి వచ్చిన కవిత ముక్కుపై బలంగా చేతితో గుద్దడంతో ఆమె కింద పడిపోగానే చీర కొంగుతోనే ఉరిబిగించి ఊపిరాడకుండా హత్య చేశాడు. ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలు, సెల్ ఫోన్ ను తీసుకొని పరారయ్యాడు. జంగంపల్లి మహేష్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని కేసును చాకచక్యంగా పరిష్కరించిన పోలీస్ అధికారులు క్రైమ్ టీం సిబ్బందిని ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

## యశోధలో అరవై ఐదు సంవత్సరాల వృద్ధురాలికి బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్ సక్సెస్

### యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ వైద్య అధికారి డాక్టర్ కె. ఎస్ కిరణ్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 02గతంలో బ్రెయిన్ ట్యూమర్ వచ్చిన వాళ్ళు మా జీవితం ఇక్కడికి అయిపోయింది అని చాలా బాధ పడేవారని అలాంటి వారికి అవగాహన కల్పించాలని యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కే. ఎస్. కిరణ్ న్యూరో సర్జన్ అన్నారు. యదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సంకల్ప కాన్ఫరెన్స్ హాల్లో డాక్టర్ కె.ఎస్ కిరణ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ. భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామానికి చెందిన శెట్టి ఐలమ్మ వయసు అరవై ఐదు సంవత్సరాల మహిళకు తలలో పెద్ద గడ్డతో తీవ్రమైన నొప్పితో బాధపడుతూ. మార్చి తొమ్మిదవ తారీఖున ఉదయం తొమ్మిది గంటల నుండి దాదాపు మూడు గంటల పాటు ఆమెకు నాలుగు చేతులు,కాళ్ళు అచేతనంగా స్పందించ కుండా అయిపోయి మూత్ర నాల సమస్యలు, తీవ్ర ఇబ్బందులతో యశోద హాస్పటల్ సికింద్రాబాద్ కు వచ్చిందని తెలిపారు. ఇట్టి పరిస్థితుల్లో ఉన్న మహిళకు వెంటనే మేము ఆమెను ఎమ్మారై బ్రెయిన్ చేయగా ఎడమ ఫ్రంటల్ ప్రాంతంలో అనూహ్యంగా 6%శ4,6ఇ%6 సెంటీమీటర్ పరిమాణంలో ఒక పెద్ద యాక్సియల్ మాస్" ఉందని (ఎస్.ఎన్.డి, ఈ.ఎస్.బి ఎం.ఆర్) వైద్య పరీక్షలు నిర్వహించి స్పెక్ట్రోస్కోపీలో ఫలితాలు మెని జియోయాను సూచించామని అన్నారు. డాక్టర్ కిరణ్ ఎం ఎస్,ఎం హెచ్,ట్యూమర్ స్పెషలిస్ట్, యశోద హాస్పిటల్ వైద్య సిబ్బంది. మేము వెంటనే అది ఎడమ చేసి ఫ్రంటల్ మెనిందోయాగా గుర్తించి ఎస్ ఓ సీ మొత్తం తొలగించాలి అని నిర్ణయించామని దీనితో పాటు ఎడమ ఫ్రంటూ టెంపోరల్ క్రానియాట మీ చేసి పేషంటును మూడు రోజుల్లో సాధారణ స్థితికి తీసుకొచ్చామని తెలిపారు. ఆమెకు 11వ తారీఖు హాస్పిటల్ నుండి డిచార్జి ముందు సిటీ స్కాన్ చేయగా ఆమెకు సర్జరీ చేసిన భాగము పూర్తిగా సాధారణంగా ఉంది అని నిర్ధారణ చేశమని అన్నారు అనంతరం పేషెంట్ శెట్టి ఐలమ్మ మాట్లాడుతూ..నాకు తీవ్రమైన నొప్పితో కాళ్లు చేతులు పని చేయని పరిస్థితిలో వెంటనే యశోద హాస్పిటల్, సికింద్రాబాద్ కు మా కుటుంబ సభ్యులు తీసుకెళ్లినారని. అక్కడ వెళ్లిన వెంటనే హాస్పిటల్ డాక్టర్లు నాకు వైద్య పరీక్షలు నిర్వహించినా తలలో స్పెక్ట్రోస్కోపీలో క్యాన్సర్ గడ్డను గుర్తించి వెంటనే యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ డాక్టర్లు వారి సిబ్బంది కలిసి రెండు మూడు రోజుల్లో ఆపరేషన్ చేసి తిరిగి క్షేమంగా ఇంటికి పంపించారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటాద్రి, జనరల్ మేనేజర్ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు,

## గిరిజనుల అభివృద్ధి కోసం ఐటిడిఏ అధికారులు కృషి చేయాలి:మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) మే2 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: అధికారులు ఎంత పని చేసిన వారి చేసిన పనిలో తృప్తి ఉంటే చాలని, కోట్లాది రూపాయలు సంపాదించిన తృప్తికి మించిన ఆస్తి ఏమీ లేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఐటీడీఏలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు గిరిజన గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలిపాలని మంత్రి సీతక్క సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా అధ్యక్షతన ఐటీడీఏలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొనగా సమావేశంలో సీతక్క మాట్లాడుతూ లోని ఐటీడీఏ లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గిరిజన అభివృద్ధి తోడ్పడాలని, గిరిజనుల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను నిరంతరం సమీక్ష చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఇంజనీరింగ్ శాఖ అధికారులు నిరంతరం గ్రామాలలో పర్యటించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తూ గిరిజన జీవనశైలిలో మార్పు తీసుకురావాలని కోరారు. తెలిసి తెలియని విషయాలు ఎన్నో ఉంటాయని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినప్పుడే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. అధికారులు ఎక్కడ పని చేసిన తమ ఇంటి వద్దనే పనిచేస్తున్నామని ఆలోచనతో ముందుకు సాగాలని, మంచి పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని అన్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ ఉన్నప్పుడే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, ఏజెన్సీ గ్రామాల ప్రజలు అన్ని తట్టుకునే శక్తి ఉన్న కారణంగానే కరోనా లాంటి భయంకరమైన వ్యాధి గిరిజన గ్రామాల ప్రజలకు శోక లేదని తెలిపారు. కోట్ల రూపాయలు సంపాదించిన ఏమి ఉండదని, తృప్తికి మించిన ఆస్తి లేదని అన్నారు. ప్రజల మనల్ని పొందిన అధికారులకు ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు. రానున్న రోజులలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పాలక మండలి సమావేశం నిర్వహించడంజరుగుతుందని, ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు. ఇప్పటి నుండే ఐటీడీఏ పరిధిలోని ఆరు జిల్లాలో చేపట్టిన పనుల వివరాలను సేకరించి పొందుపరచాలని సీతక్క తెలిపారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ముందు కార్మికుల ధర్నా



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్మికులకు రక్షణ కల్పించాలని ఉన్నత అధికారులకు డిమాండ్ చేశారు. పొద్దున్నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికులకు వేతనాలే సరిగా ఇవ్వకుండా ఉంటే ఆపై దాడి చేయించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కడం గవర్నమెంట్ కు ఒక ప్రశ్నల మారిందని ఆయన మండిపడ్డారు. కార్మికులు పనిచేసుకుంటే వారిపై దాడి చేయడం ఏమిటని వారిని తగిన చర్య తీసుకుని వెంటనే విధుల్లో నుంచి బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి హాస్పిటల్లో సమస్యలు ఉంటాయి గాని సంగారెడ్డి కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ఎన్నో సమస్యలతో కూరుకుపోయిందని వాటిని వేయాలని యాదగిరి డిమాండ్ చేశారు.

## లారీ డికొని గ్రామపంచాయతి కార్మికుడు మృతి



పెద్దపల్లి, ప్రతినిధి మే 02 ( తెలంగాణ పత్రిక ) స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లిమంథని ప్రధాన రహదారి సబ్బితం గ్రామం వద్ద లారీ కిందపడి గ్రామపంచాయతీ కార్మికుడు దుర్మరణం పాలయ్యాడు. సబితం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్మికుడిగా పనిచేస్తున్న నర్సయ్య ఎప్పటిలాగే శుక్రవారం తన విధుల్లో భాగంగా సైకిల్ పై వెళుతుండగా అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. లారీ టైర్లు నర్సయ్య మీదికి ఎక్కడంతో నర్సయ్య అక్కడికక్కడే చనిపోయాడు. బసంత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గత కొంతకాలంగా మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారి మార్గంలో లారీల రాకపోకలు తీవ్రం కావడం, అతివేగంగా వెళ్తుండడంతో తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



తెలంగాణ పత్రిక మే 2 ఇల్లంతకుంట:ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కరించాలని ఇల్లంతకుంట మండలానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన ఇల్లంతకుంట మండల ఫీల్డ్ అసిస్టెంట్లు. ఈ సందర్భంగా ఎన్ టి యు సి. ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని. సకాలంలో వేతనాలు చెల్లించాలని. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన ప్రకారంగా మాకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రకారంగా మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి. ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు , మమత, సత్యనారాయణ , విజయ, చంద్రశేఖర్ , కనుకయ్య ,మమత ,వేణు తిరుపతి , రమ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆర్ బి వి ఆర్ ఆర్ వర్ధంతి వేడుకలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 2.: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్ లో శుక్రవారం రాజా బహదూర్ వెంకట రామ రెడ్డి( ఆర్ బి వి ఆర్ ఆర్ )వర్ధంతి వేడుకలను రెడ్డి సంఘం జిల్లా కార్యవర్గం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ బి వి ఆర్ ఆర్ కళాశాల ప్రాంగణంలో విగ్రహానికి పూలమాలలు వేసి, రెడ్డి సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు ఘనంగా నివాళలర్పించారు. అనంతరం రెడ్డి సంఘ బలోపేతానికి ఆర్ బి వి ఆర్ ఆర్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి ,జగ్గారెడ్డి, ఆర్ బి వి ఆర్ ఆర్ సెక్రెటరీ బండ గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు గన్ను మహేష్ రెడ్డి, ధ్యవా భాస్కర్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి,దరం జగన్ రెడ్డి, మూల పుల్లరెడ్డి, పత్తి సమ్మి రెడ్డి తదితులున్నారు.



## వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు



**- మెట్ పల్లి ఆర్డీవో ఎన.శ్రీనివాస్ హెచ్చరిక**

మెట్ పల్లి, మే 02 : ( తెలంగాణ పత్రిక ): మెట్ పల్లి పట్టణంలోని వయోవృద్ధులైన కన్నవారిని విస్మరించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ హెచ్చరించారు. మెట్ పల్లి పట్టణంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన గోడపోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, వృద్ధుల సంరక్షణకు 2007లో రూపొందించిన సీనియర్ సిటిజన్స్ యాక్ట్, 2011 రూల్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమం అభినందనీయమన్నారు. జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో నిరాదరణకు గురవుతున్న వృద్ధులకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. డివిజన్‌లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో పోస్టర్లు అంటించి, కరపత్రాలు పంపిణీ చేయడం ద్వారా చట్టం పై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల వివరాలను ఆర్డీవోకు వివరించినట్టు తెలిపారు. మెట్ పల్లి డివిజన్‌లో వృద్ధుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తున్న ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్యంపేటలో ఘనంగా పెద్దమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం




మల్లాపూర్ మే 02 2025 తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ నీలగిరి పెద్దమ్మ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి అమ్మవారిని అద్దకం కు పంపి తిరిగి ఉత్సవాలను మృదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. ఇక్కడికి దాదాపు నాలుగు జిల్లాలకు సంబంధించిన భక్తులు ఈ జాతరలో ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. పోలీస్ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. కోరిన కోరికలు తెచ్చే అమ్మవారిగా పూజలు అందుకుంటున్న నీలగిరి పెద్దమ్మతల్లిని చూడడానికి భక్తులు తండోపతండాలుగా వస్తారు. అన్ని గ్రామ ప్రజలు తెలిపారు

## మానవత్వమా పేగు బంధానికి ఆసరా ఇవ్వవా



**- వింత వ్యాధితో బాధపడుతున్న 2 ఏళ్ల పాప...**
**- తలలో నీరు చేరి ఉబ్బిన వైనం...**

పినపాక, మే 2(తెలంగాణ పత్రిక)రెండేళ్ల ఈ పాపని చూసిన ప్రతి ఒక్కరికి గుండె తరుక్కుపోయే హృదయ విధారగాధ పసితనంలోనే పాపకి ఆ దేవుడు వింత వ్యాధిని ఇచ్చాడనే చెప్పాలి. మణుగూరు మండలం కూనవరం పంచాయతీ పరిధిలోని ఏనిక శాన్వికి జన్మించిన మూడు నెలల తర్వాత తలలో నీరు చేరి ఉబ్బడం మొదలైంది. ఫోటోలు చూస్తే ఎంతలా ఉందో అర్థం అవుతుంది. ఆ తల్లిదండ్రులకు మహాలక్ష్మి పుట్టిందన్న ఆనందం ఎన్నాళ్లో లేదు. కొండంత బాధతో నిండిన ఆ హృదయాలు మానవత్వం చాటుకోవాలని కోటి దండాలు పెడుతున్నాయి. దయార్థ హృదయాల కోసం వేచి చూస్తున్నాయి. పేగు బంధాన్ని కాపాడుకోవాలని వారి గుండె రోదిస్తుంది. కూలీ పనికి వెళ్తేనే ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్ళే బ్రతుకులు వారివి. పాపని ఆసుపత్రిలో చూపించగా డాక్టర్లు ఆపరేషన్ చేయాలన్నారు. ఆపరేషన్ చేయించే సోమత లేక ఎవరిని అడగాలో అర్థం కాక వేడుకుంటున్నారుప్రభుత్వమో, స్వచ్ఛంద సంస్థ వారో ఎవరైనా ముందుకు వస్తారని ఆశతో... వేచి చూస్తున్నారు. మానవత్వం చాటుకుందాం మన వంతు తోచిన సహాయం చేద్దాం ఫోన్ పే నంబర్:7730069986 కారం హర్ష వర్ధన్

# నీట్ (యూ.జి) పరీక్ష కోసం పటిష్టమైన పోలీస్ బందోబస్తు

**- పరీక్ష కేంద్రం వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు,**
**- పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతంలో ర్యాలీలు, సభలు మైకులు నిషేధం**
**- అడ్మిట్ కార్డు నిబంధనలను పాటించాలి**
**- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక):కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ పట్టణం లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల-కళాశాల లో ఈ నెల 4 న జరుగనున్న నీట్ పరీక్ష సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తే ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని తెలియజేశారు. నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా పోలీస్ బందోబస్తే ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియజేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్ష జరిగేలా చూడాలని బయోమెట్రిక్ మరియు అభ్యర్థి యొక్క ఐడెంటిఫికేషన్ లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేయాలని తెలిపారు.



మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గం. వరకు పరీక్ష సమయం కావున, అభ్యర్థులను ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, ఈ నిర్ణీత సమయంలో అభ్యర్థులు పరీక్ష కేంద్రం కి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు,రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, ఒక పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూడదని తెలియజేశారు. షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని సూచించారు. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందని అన్నారు. పరీక్షా కేంద్రం వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుంది. మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని, పరీక్ష కేంద్రం వద్ద 200 మీటర్ల దూరంలో ఐదుగురికి మించి వ్యక్తులు గుమికూడి ఉండవద్దని తెలిపారు. సభలు, ర్యాలీలు, మైకులతో ఊరేగింపులకు అనుమతి ఉండదని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతంలో గల జిరాక్స్ సెంటర్స్, ఇంటర్నెట్ సెంటర్స్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. స్టాంగ్ రూమ్, పరీక్ష కేంద్రం, ప్రశ్నాపత్రాలకు పూర్తిస్థాయిలో పోలీస్ బందోబస్తు నియమించడం జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపినారు. నీట్ పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులో పొందుపరిచిన నియమ, నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని, పరీక్ష కేంద్రానికి చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు సంప్రదించాలని ఎస్పీ తెలియజేశారు.

# రాహుల్ గాంధీ సంకల్ప ఫలితమే...బిజెపి కుల గణన నిర్ణయం

**- పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ స్పష్టీకరణ**

సిరిసిల్ల టౌన్ మే 2(తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే, అతని సంకల్పమే దేశంలో జన గణన తో పాటు కుల గణన చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిన నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ వెల్లడించారు. సిరిసిల్లలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో సంగీతం శ్రీనివాస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, ఎండి హమీద్, చుక్క శేఖర్, వెంగళ అశోక్, అడ్డగట్ల శంకర్, పైసా ఆంజనేయులు, నేరెళ్ల శ్రీకాంత్ తదితరులతో కలిసి మాట్లాడారు. భారత్ జూడో సందర్భంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు గ్రామాల్లో వివిధ కులాల గురించి కూలంకషంగా పరిశీలన జరిపారని అన్నారు. ఈ అంశాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని భారతదేశంలో కుల గణన అత్యంత ఆవశ్యకమని గుర్తించి తన సంకల్పాన్ని ప్రకటించారన్నారు. జన గణనతోపాటు కుల గణన జరుగుతే ఎవరి వాటా ఎంత ఉందో స్పష్టమవుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన తో తెలంగాణలో కుల గణన చేపట్టి విజయవంతమయ్యారని వివరించారు. అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసి పార్లమెంట్లో సైతం దీనిని ఆమోదించాలని కేంద్రానికి పంపినట్టు తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను, బీసీ సంఘాలను కూడగట్టి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిని గమనించిన బిజెపి ప్రభుత్వం కుల గణన విషయాన్ని పక్కన పెడితే ప్రజలు ఊరుకోరనీ, తమ పరిస్థితి ఘోరంగా ఉంటుందని భావించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు జన గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చేసినందుకు బిజెపి ప్రభుత్వానికి




కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. జన గణనలో కుల గణన చేస్తామని చెప్పామని దాన్ని చేసి చూపించామని అన్నారు. దీనికి ప్రధాన కారకులైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు...

**- జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ అమలు**
**- రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి మే 02 ( తెలంగాణ పత్రిక) జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డి.సి.పి కరుణాకర్ తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలన్నారు. పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం



కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ రహదారి పై అవసరమైన చోట పోలీస్, ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రహదారి పై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహనదారులకు



హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియా లో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్ ,కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**
**- విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు సిబ్బందికి ప్రశంస ప్రోత్సాహకాలు.**

మే 2 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అధ్యక్షతన నేరాల సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో డీఎస్పీలు, సి.ఐ లు వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ యొక్క సమావేశం లో ప్రధానంగా ఎస్సి ఎస్టి కేస్ లపై పురోగతి, జిల్లా వ్యాప్తంగా నమోదైన తాజా నేరాల విశ్లేషణ, నేర నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సీసీటీవీ వ్యవస్థల ప్రాముఖ్యత మరియు వాటి నిర్వహణ,రాత్రి గస్తీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, మహిళల భద్రతపై,రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్ మరియు అసాంఘిక కార్యకలాపాల పై తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పి అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతను కాపాడేందుకు పోలీసులు నిరంతరం నిబద్ధతతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు చట్టాలకు లోబడి బాధితులకు సత్వరమే న్యాయం అందించాలని, అదే విధంగా నమోదైన కేసులలో పారదర్శకంగా విచారణ జరిపి నిందితులకు శిక్షపడేలా చూసి బాధితులకు పోలీస్ పై నమ్మకం, భరోసా కలిగించే విధంగా విధులు నిర్వహించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాటుపడుతూ ప్రజా జీవనానికి భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని



సూచించారు. రాత్రి సమయాల్లో ప్రజలు మనపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేసి చోరీలను నియంత్రించాలని



సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఆ యొక్క నేర స్థలంలో తీసుకోవాల్సిన చర్యలు మరియు ఆనేరానికి సంబంధించిన క్లూస్ ను ఏ విధంగా సేకరించాలి అనే అంశాలపై డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గడిచిన ఏప్రిల్ నెలలో మూడు కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు మరొక కేసులో 10 సంవత్సరాలు జైలుశిక్ష విధించడంలో కృషిచేసిన పి.పి మల్లికార్జున్, అడిషనల్ పీ.పీ మల్లేశంను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# టెన్త్ మండల టాపర్స్ పాలెం విద్యార్థినులే



మఠంపల్లి, మే 2(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రఘునాథపాలెం 10వ తరగతి విద్యార్థులు 35 మందికి 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు అంతేకాకుండా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలను రఘునాథపాలెం విద్యార్థినులు సాధించారు. ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించిన విద్యార్థినిలు షేక్ మైసూర్ బి (541), కొమ్ము జ్యోతిర్మయి (540) లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చయ్య ఏ ఏ పి సి చైర్మన్ నాగేంద్రమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినుల యొక్క తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఊరి గ్రామస్తులు కూడా ప్రభుత్వ పాఠశాలలో ఈ విధంగా ఉత్తీర్ణత సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# మద్దిశెట్టి సామేలుని కలిసిన కల్లూరు వాసులు



సత్తుపల్లి, మే 02 (తెలంగాణ పత్రిక) అమిత్ షా యూత్ బి గ్రేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ గా నియమితులైన మద్దిశెట్టి సామేలు ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనాపురం గ్రామంలో శుక్రవారం కల్లూరు వాసులు జక్కుల పూలమ్మ, జక్కుల కృష్ణ, ధారావత్ బాలాజీ, పలగాని శ్రీనివాసరావు గౌడ్, పొనక రాందాస్, రాజులపాటి ఐలయ్య తదితరులు వారి ఇంటి దగ్గర కలిశారు.

# దాతల సహకారంతో మహేష్ బాబుకు 34 వేల రూపాయలు అందజేసిన : గ్రామ యువత



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 2 నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన యడవల్లి మహేష్ బాబు తల్లిదండ్రులు యడవల్లి సైదులు ప్రమీల గత కొంతకాలం క్రితం చనిపోయారు. అనాథ అయిన మహేష్ బాబుకి గ్రామంలోని యువత జీడిమెట్ల రవి , భార్గవ్ సైదులు ఇద్దరూ వాట్సాప్ ద్వారా మహేష్ బాబు స్థితిగతులను తెలియపరచి వారి ఫోన్ పే గూగుల్ పే ద్వారా 34 వేల రూపాయలను దాతల సహకారం ద్వారా సమకూర్చారు. అట్టి మొత్తం డబ్బును గ్రామ పెద్దల సమక్షంలో శుక్రవారం అతనికి అందజేయడం జరిగింది. మహేష్ బాబు టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల హాస్టల్ మిర్యాలగూడలో ఇంటర్మీడియట్ ఎం.పీ.సీ ఫస్ట్ ఇయర్ లో 447/470 మార్కులతో పాసయ్యాడు. అతనికి ప్రస్తుత విద్యా పరమైన అవసరాల మేరకు ఈ డబ్బుని అందించడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు జీడిమెట్ల రవి లు మాట్లాడుతూ... మహేష్ బాబుకు ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నందమూరి బాబురావు , వల్లంచట్ల మట్టపల్లి రావు , ఇంజమూరి వెంకటయ్య , సిద్ధపంగ సైదులు , పెండెం హరిబాబు , అల్వాల శ్రీధర్ , సిద్ధపంగా సైదులు , కోడి పవన్ , వెంకట నర్సు , ఏసు , రాహుల్ , పొలం చెట్ల భుజంగరావు , నందమూరి నరసింహారావు , తదితరులు పాల్గొన్నారు..

# సీసీ రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపనలు చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



పెనుబల్లి, మే 02 (తెలంగాణ పత్రిక)

పెనుబల్లి మండలం, ముత్తగూడెం గ్రామంలో ఎంపీ నిధులు 9 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శుక్రవారం ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, శంకుస్థాపన చేశారు. అనంతరం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సత్తుపల్లి మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండల, ముత్తగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మార్కులు సాధించిన విద్యార్థులు అభినందించిన కలెక్టర్



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. పదవ తరగతి టాప్ టెన్ లో మంచి మార్కులు సాధించిన నలుగురు సంగారెడ్డి కంది మండలం చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. టాప్ లో చేరిన విద్యార్థులు, గాయత్రి 588, దృశ్య 586, యాసీన్ 582. మల్లేశం 580 మార్కులు సాధించారు. ముగ్గురు విద్యార్థులను శాలువతో సన్మానించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గవర్నమెంట్ పాఠశాలలో మంచి బోధన జరుగుతుంది కాబట్టి టాప్ టెన్ లో విద్యార్థులు రావడం గర్వంగా ఉందని ఆమె తెలిపారు. అలాగే జిల్లాలో సంగారెడ్డి జిల్లా రెండవ స్థానంలో నిలవడం అభినందనీయమని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు సహకరించి విద్యార్థులకు మంచిగా చదువుకునేలా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఈ పోటీ ప్రపంచంలో పోటీపడి చదివిన విద్యార్థులే ముందుకు వస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజనర్సయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



**- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.**
**- సిద్దిపేట జిల్లా డిఆర్డిఓ జయదేవ్ ఆర్య.**

దుబ్బాక ప్రతినిధి, మే02(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా డిఆర్డిఓ జయదేవ్ ఆర్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో నేటివరకు రైతుల నుండి దాదాపుగా 2600 క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా దాదాపుగా 1300 క్వింటాళ్ల ధాన్యానికి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యాన్ని విక్రయించి రైతులు ఎవరు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్



కల్లూరు మే 2 (తెలంగాణ పత్రిక) కల్లూరు మండల నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గురువారం కల్లూరు పట్టణంలో ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశం లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కల్లూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఇందోజు రమేష్, సెక్రటరీ కిన్నెర ఆనందరావు, ట్రెజరర్ దారా శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రాయల మురళీధర్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీనీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ సేవా దృక్పథంతో అనేక కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గంగుల నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల. అచ్యుతరావు, గులివెందుల. అప్పలనాయుడు, గుర్రం చిన్న శీను ,అనుమోలు. వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, పసుమర్తి రాంబాబు, అనుమోలు మురళి, అనుమోలు శ్రీనివాసరావు,మాజీ అధ్యక్షులు కొప్పరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పేకాడుతున్న 12 మంది అరెస్ట్.. భారీగా నగదు స్వాధీనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 02:నందిపేట్ మండలంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి దాడి.భారీగా నగదు స్వాధీనం. మండలంలోని బాద్గుణ గ్రామంలో పలువురు పేకాడుతున్నట్లు సమాచారం రావడంతో నందిపేట ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం రాత్రి పోలీసులు దాడులు చేశారు. ఈ సమయంలో పేకాడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే వారి వద్ద నుంచి రూ. 2,12,520 నగదు,10 సెల్ ఫోన్లు,రెండు కార్లు,రెండు బైకులను సీజ్‌చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై(%ూ×%) తెలిపారు.ా

# తెలంగాణ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గామ్ మృతులకు కొవ్వొత్తులతో ఘన నివాళి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 02సేద తీరేందుకు వివిధ దేశాల నుండి,వివిధ రాష్ట్రాల నుండివస్తున్న పర్యాటకులకు రక్షణ కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ ఫాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెవ రెండ్ వి. జకారియా ఆనంద్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని మదర్ తెరిసా విగ్రహం వద్ద కొవ్వత్తుల తో నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మొన్న కాశ్మీర్లో ని పహల్గాంలో జరిగిన ఉగ్ర మూకల మారణ హోమం యావత్తుప్రపంచాన్ని కలచి వేసిందని, ఉగ్రవాదుల ఈ దుశ్చర్యను ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయని, భారతదేశ పౌరులందరూ ఐక్యమత్యంగా కుల మతాలకు అతీతంగా కలిసి ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందనిఅన్నారు.అదేవిదంగా పర్యాటకులపై జరిగిన ఈ దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా గుర్తించి తీవ్రంగాఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ పై యుద్ధం తప్పదని తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పాస్టర్ అసోసియేషన్,క్రైస్తవులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఈ దాడిలో మృతి చెందిన 28 మంది కుటుంబాల సభ్యులకు మనోధైర్యాన్ని ఆ ప్రభువు ప్రసాదించాలని వేడుకున్నారు.రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవ రెండ్ బి.జోనెస్,పాస్టర్ ఎం. అహరోన్, రెవ రెండ్ డి. అబ్రహం,రెవ రెండ్ ఎలీషా,రెవ రెండ్ సువార్త రాజు,రెవ రెండ్ టి అబ్రహము,ఎస్కే హుస్సేన్,జయప్రసాద్,సన్నీ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి 4వ తేదీన 144 సెక్షన్ జిల్లా ఎస్పీ



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ పర్నిది... నీట్ పరీక్ష సందర్భంగా సంగారెడ్డి జిల్లాలోని పరీక్ష కేంద్రం వద్ద ఈనెల 4వ తేదీన 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీటి పరీక్ష కంది మండలంలోని ఐఐటి, ఓడియంలోని కేంద్రీయ విద్యాలయం, సంగారెడ్డి లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ పరిధిలోని జేఎన్టీయూలో, మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. పరీక్ష సమయం మూసే వరకు ఆరోజు 144 సెక్షన్ ఉంటుందని ఎవరు ఈ యొక్క సెక్షన్ ను అతిక్రమించిన వారికి తగిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఫసల్వాదిలో ఘనంగా శ్రీ విద్యార్చన వేడుకలు



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ఫర్ నిధి... సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలో శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వహణలో శ్రీ విద్యార్జన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సులోచన పూర్ణచందర్ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. విద్యాపీఠం పీఠాధిపతి బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి వేదిక పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులు శివ పంచాక్షరి నామాన్ని జరిపించారు. ఇక్కడ నూతనంగా ఏర్పడి శివలింగానికి ప్రతివారు పూజలు చేయిస్తుండడం మహేశ్వర సిద్ధాంతి వేదిక పర్యవేక్షణలో ఈ యొక్క కార్యక్రమాలు జరగడం ఆనవాయితీగా మారిందని ఆయన తెలిపారు.

# బీజేఎంసీ రాష్ట్ర పదవికి రాజీనామా చేసిన మద్దిశెట్టి



సత్తుపల్లి, మే 02 (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా మజ్దూర్ సెల్ (ఆర్గనైజేషన్) రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకొని, ఇంత కాలం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ, ముందుకు సాగుతున్న మద్దిశెట్టి సామేలు, అమిత్ షా యూత్ బి గ్రేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిగా 30.04.2025 తారీకున కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు జాతీయ అధ్యక్షులు డా. ఎస్.కె. శుక్లా మీదుగా బాధ్యతలు తీసుకొని, ముందుకు సాగుతున్న మద్దిశెట్టి సామేలు ఒకేసారి రెండు పదవులు కొనసాగించకూడని నిబంధన వలన జాతీయ అధ్యక్షులు ఆదేశాల మేరకు బీజేఎంసీ రాష్ట్ర పదవికి శుక్రవారం రాజీనామా చేసినట్లు కార్యకర్తల సమక్షంలో మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, పొనకా రాందాస్, మాలోత్ కోటేష్, పలగాని శ్రీనివాసరావు, సురే సీతారాములు, మాలోత్ రమేష్, గాదె సత్యనారాయణ, పరస సతీష్ బాబు, ఈసం నాగలక్ష్మి, సున్న ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ను దర్శించుకున్న దేవాదాయ శాఖ అధికారులు



వేములవాడ,మే,2, తెలంగాణ పత్రిక.ఈ రోజు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్లు డి.కృష్ణప్రసాద్ ,టంకశాల వెంకటేష్ మరియు అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేఖర్ లు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు అధికారులకు వేదోక్త ఆశీర్వచనం చేసినారు.ఆలయ ఏ ఈ ఓ శ్రవణ్ కుమార్ అధికారులకు శాలువా తో సత్కరించి లడ్డు ప్రసాదం అందజేశారు.వారి వెంట నునుగొండ రాజేందర్, ఎడ్ల శివ, పురాణం వంశీ మోహన్, గొట్టం గిరిబాబు, తదితరులు ఉన్నారు.

# నేడు వాసవి ఆలయ పాలకవర్గ సమావేశం



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం యొక్క పాలకవర్గ సమావేశం శనివారం రాత్రి 7 గంటలకు ఆర్యవైశ్య భవన్లు జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తూపాజి అనంత కిషన్ శుక్రవారం తెలిపారు. ఏడవ తేదీన జరిగే అమ్మవారి జన్మ దినోత్సవ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగుతుందని తెలిపారు. పాలకవర్గ సభ్యులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. అమ్మవారికి ఇలా చేయాలి ఏం చేయాలని సమావేశంపై చర్చ జరుగుతుంది కాబట్టి అందరూ ఏ ఆలోచన ఉందో అందరూ కలిసి తెలపాలని ఆయన అందరికీ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ మారుతి జన్మదిన వేడుకలు





**- నిర్వహించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.**

వేములవాడ,మే, 2, తెలంగాణ పత్రిక.వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ మిల్కూరి మారుతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో పేదల, అన్నార్తుల అన్నదాన కార్యక్రమానికి ముందు ట్రస్టు సభ్యులు మారుతి దంపతులను శాలువతో సన్మానించి కేక కట్ చేయించి అన్నార్థులకు పేదలకు అన్నదానంతో పాటు కేక్ పంపిణీ చేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేశారు.సన్మాన గ్రహీత మిల్కూరి మారుతి మాట్లాడుతూ నేను కూడా ఈ ట్రస్టులో భాగస్వామ్యు డినని, గత కరోనా కష్ట కాలం నుండి నేటి వరకు 4 సంవత్సరాలకుపైగా, 1470 రోజులుగా అన్నదాన, సేవా కార్యక్రమాలు క్రమం తప్పక నిర్వహిస్తున్న సభ్యులకు, ట్రస్టు ద్వారా చేసే కార్యక్రమాలకు వెన్నంటి ఉండి సహకారం అందిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్ ,వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ మధు కవిత పాల్గొన్నారు.

# కొలనపాక గ్రామానికి చెందిన వంగ వీరరఘు అరుద్దైయా సన్మానం

**- ఆరూరులో 2009 -2010 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 02యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2009 2010 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు నెర్పించిన గురువులకు ఘనంగా సత్కారించారు.ఈ సందర్బంగా శరత్ చంద్ర మాట్లాడుతూ 15 సంవత్సారాలు క్రిందట విడి పొయి నం అందరు చదువు నేర్పిన గురువులతో కలుసుకొవాలని ఈ ఆత్మీయ సమ్మేళనం అని ఆయన అన్నారు. మనమందరం ఇలాగే కలిసిమెలిసి ఉండాలని వివాది శు భకార్యాలకు అందరు కలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తోటి మిత్రుల తో తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు అనంతరం తోటి మిత్రులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో చదువు నేర్పిన గురువులు,పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భగాయత్‌లో పారిశుద్ధ్యానికి పెద్దపీట...





**- కార్మికుల నియామకానికి రంగం సిద్ధం**
**- వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక ఫోకస**
**- కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 2 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ పై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్టుగా ఉప్పల్ వార్డు ఆఫీస్ లో జిహెచ్ ఎం సి అధికారులు ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ రెసిడెన్షల్ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యుల సామావేశం లో కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సిబ్బంది నియామకం, డస్ట్ బిన్‌ల ఏర్పాటు వంటి అంశాలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో అధికారులు, సిబ్బంది కూడా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉప్పల్ సర్కిల్‌లోన పారిశుద్ధ్య విభాగం, వీధి దీపాల నిర్వహణకు విద్యుత్ శాఖ అధికారులతో కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య సిబ్బంది నియామక ప్రక్రియ తుది దశలో ఉందని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మొదటి విడతలోనే భగాయత్‌లో పారిశుద్ధ్యం కోసం 25 మంది సిబ్బందిని నియమించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. అతి త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. రెండో విడతలో ఇంకా కావాల్సిన పారిశుద్ధ్య కార్మికుల నియామకం జరుగుతుందన్నారు. భగాయత్‌లోని వీధుల్లో చెత్త వేయకుండా కూడా ముందస్తు జాగ్రత్తలు చేపట్టనున్నట్టుగా రజిత పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు. భగాయత్‌లోని అన్ని వీధుల్లో చెత్త డబ్బాలను ఏర్పాటు చేయనున్నట్టుగా తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను కూడా సిద్ధం చేశామన్నారు. వీధి దీపాల నిర్వహణపై కూడా ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఇప్పటికే భగాయత్ లో వీధి దీపాల ను సైతం ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారుఈ కార్యక్రమం లో ఏఎంహెచ్ ఓ రంజిత్ ,జి హెచ్ ఎం సీ ఎలక్ట్రికల్ డిఈ రవీందర్ ఏ ఈ టి ఆర్ ప్రసాద్ ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రావు సుధాకర్ రెడ్డి వంశీ దర్ రెడ్డి ,ఈగ సంతోష్, లింగంపల్లి రామకృష్ణ,చిరంజీవి రెడ్డి మహేష్,నరేంద్ర చౌదరి మనోహర్ రెడ్డి, అంజి రెడ్డి ,శివ ప్రసాద్ శుభన్ రెడ్డి సామ్ జంగయ్య పాల్గొన్నారు

# మే డే శ్రమికుల త్యాగాలను స్మరించుకొనే రోజు

**- శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గౌటే గణేశ్**



తెలంగాణ పత్రిక మే 1కార్మికుల బలాన్ని వారి చాగాలను స్మరించుకుని పవిత్రమైన రోజు మే డే అని శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గౌటే గణేష్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి మార్గదర్శక శక్తిగా కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు ముందుండి నడిపించే వర్గాలు వారిని గౌరవించడం - ప్రతి సగటు మనిషి బాధ్యత. న్యాయం చేయడం - పాలకుల పరమ కర్తవ్యం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కార్మికుల హక్కులకు గళం విప్పారు 8 గంటలకు మించి పనిచేస్తే అదనపు జీతం పొందడం వారి హక్కు అని రాజ్యాంగంలో పొందు పరుచడం మానవ హక్కులపై ఉన్న దూరదృష్టి వెలకట్టలేనిది కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల సుఖ, భద్రతల కోసం, భవిష్యత్ శ్రేయస్సు కోసం శ్రమకు తగ్గ ఫలితాన్ని అందించడం పాలకుల బాధ్యత లేని పక్షంలో పోరాటమే సరైన మార్గమని దానికి అందరం సమిష్టి కృషి చేద్దామని అందరికీ శివసేన తరఫున అంతర్జాతీయ మేడే శుభాకాంక్షలు తెలిపారు

# కేటీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 2 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ఇటీవల జిమ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు నడుముకు గాయం కావడంతో విశ్రాంతి తీసుకుంటున్న కేటీఆర్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటూ శుక్రవారం రోజున మండల కేంద్రంలోని కోరిన వారికి కోరికలు తీర్చే రావి చెట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, సీనియర్ నాయకులు కరువారి శంకర్, పాపగారి శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పిట్ల బాబు. మండల యూత్ ప్రధాన కార్యదర్శి చిట్టెంపల్లి బిక్షపతి పటేల్ తదితరులు ఉన్నారు

# ప్రారంభమైన ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం



గొల్లపల్లి మే 02తెలంగాణ పత్రిక గొల్లపెల్లి మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆద్వర్యంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వాలీబాల్ శిక్షణ కేంద్రం శుక్రవారం ఉదయం ప్రారంబిచారు. కోచ్ తాంద్ర పవన్ మాట్లాడుతూ ఇట్టి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాని పట్టణ మరియు మండలం లోని 7 నుండి 14 సంవత్సరాల బాల బాలికలు ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగించుకోని కోరారు. ఆటలతో శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసంతో ఇతర వ్యసనాలకు దారి తీయకుండా క్రమశిక్షణలో మెరుగులు దిద్దుకోవడానికి తోడ్పడుతుందని కోచ్ తాంద్ర పవన్ అన్నారు

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 0తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8 న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు,తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు.ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని, కలెక్టర్ జితేష్ వీ పాటిల్





**- పాల్గొన్న రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు,టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు .**

కొత్తగూడెం అర్చి మే 2 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం () జిల్లా క్రీడశాఖ ఆధ్వర్యంలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ లు ప్రారంభమయ్యాయి. కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎమ్మెల్యే కూనంనేని.సాంబశివరావు,కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ప్రారంభించగా, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెంలో క్రీడాకారుల కోసం కలెక్టర్ చేస్తున్న కృషి మర్చిపోలేమని, ఈ సమ్మర్ క్యాంప్ లను ఉపయోగించుకొని క్రీడాకారులు మరింత మెరుగవ్వాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తున్న క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని జిల్లాకు పేరు తేవాలని అన్నారు. గతంలో 14 క్యాంపులు ఉండగా ఈసారి 35 క్యాంప్ లు ఏర్పాటు చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డీవైఎస్ఓఎం పరంధామరెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, పలువురు కోచ్ లు, అధికారులు, అనధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రావాలంటూ కలెక్టర్ కు ఆహ్వానం



యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 02 రాజపేట మండలం రేణిగుంట గ్రామంలో ఈనెల 6వ, తేదీన నిర్వహించే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలంటూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. మొదటగా చేనేత శాలువాతో సత్కరించి కార్యక్రమానికి రావాలని కోరిన వారిలో కరాటే బాలు (నీరటి బాల నరసయ్య),నక్క మల్లయ్య, గొర్రె మల్లేష్,ఇంజ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ తో భరోసా



**- మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాసరెడ్డి**

గంగాధర మే 2 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద రూ.21 లక్షల 16 వేల 500 ల ఆర్థిక సహాయం మంజూరు అయ్యాయి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శుక్రవారం గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో లబ్ధిదారులకు ఏఎంసీ చైర్మన్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ అనారోగ్యంతో, ప్రమాదాలతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే పేద, మధ్యతరగతి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, గరికంటి కరుణాకర్ ,సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కోల ప్రభాకర్, దోమకొండ మహేష్, ముద్దం నగేష్, కర్ర బాపురెడ్డి, మంత్రి మహేందర్, వేముల అంజి తదితరులు పాల్గొన్నారు.

## రాపల్లి శ్రీనివాస్ కి మే డే శ్రమశక్తి పురస్కారం...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 02:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కార్మిక సంక్షేమం కోసం విశేషంగా కృషి చేసినందుకు కార్మిక శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు మే డే శ్రమ శక్తి పురస్కారం ను రాపెల్లి శ్రీనివాస్ కి అందజేయడం జరిగింది.బీడీ కార్మికుల సంక్షేమ ఆర్థిక అభివృద్ధి కోసం గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీడీ కార్మికుల సంక్షేమ%శీ%,పెన్షన్ కోసం జీవన భృతి కోసం అహర్నిశలు కృషిచేసి పోరాటాలు చేసిన రాపల్లి శ్రీనివాస్ కి శ్రమశక్తి పురస్కారం 2025. ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్మిక ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ఎం.దాన కిషోర్ మరియు ఉన్నత కార్మిక శాఖ అధికారులు హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో మే డే గురువారం రోజున అందజేశారు.ఎన్నికల ప్రక్రియ ద్వారా బీడీ కార్మికులకు జీవన భృతిని ప్రకటన ను సాధించడంతోపాటు 4 లక్షల బీడీ కార్మికులకు జీవన భృతి అందడం కోసం లేబర్ రైట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులుగా శ్రీనివాస్ చేసిన కృషి వినతులు,పోరాటాల ఫలితంగానే బీడీ కార్మికులు జీవనభృతి పొందుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



గొల్లపల్లి మే 02 తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండల రాఘవ పట్నం గ్రామానికి చెందిన ఏలేటి చుక్కా రెడ్డి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందినటువంటి కార్యకర్త. రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులు అయిన వెంటనే స్పందించి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయనకు సంబంధించిన ఎఫ్ ఐఆర్ కాపీలు పోస్టుమార్టం రిపోర్టులను బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపడం జరిగింది..బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరైన ఇన్సూరెన్స్ ₹2,00,000/- (రెండు లక్షల) రూపాయల చెక్కును సతీమణి నవ్యకు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ అధిష్టానం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలియజేశారు. ఉద్యమంలోంచి పుట్టుకొచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అని, పేద బడుగు బలహీన వర్గాల, రైతుల పక్షపాతి బిరాస పార్టీయేనని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**

**- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి**

**- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు**

**- అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి**






సిరిసిల్ల, మే02,(తెలంగాణ పత్రిక)భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌ జింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, డి ఆర్ డి ఓ శేషాద్రి, హౌసింగ్ పీడీ శంకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలి

**-జిల్లా జడ్జి,పోలీస్ కమిషనర్**







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 02:తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని నిజామాబాద్ జిల్లా జడ్జి జి.వి.ఎన్. భరతలక్ష్మీ తెలియజేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ ఆద్వర్యంలో ఏప్రిల్ 25 నుండి మే 2 వరకు ఫ్రీ పోలీస్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం ఫ్రీ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా జడ్జి జి.వి. ఎన్. భరతలక్ష్మీ మరియు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ప్రొబేషనర్ ఐ.పి.యస్.సాయి కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ.. తల్లి, దండ్రులు, చెప్పిన మాటలను విని వాటిని మనము అలవాటు చేసుకున్నప్పుడు మనం ఇతరులతో ఎలామాట్లాడాలో మంచి మెలకులు నేర్చుకోగలిగిన వారము అవుతామన్నారు. విద్యార్థినీలు చదువుకునే సమయంలో ఎక్కువగా ఈవ్ టీజింగ్ ఇబ్బందులు ఉంటాయి. అందుకోసం మనం ఏం చేయాలి,ఆ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలను ఈ సమ్మర్ క్యాంప్ లో నేర్చుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు.భవిష్యత్తులో కెరీర్ బిల్డప్ చేసుకోవాలని, క్యారెక్టర్ బిల్డప్ చేసుకోవాలని తెలిపారు.అయితే ఇందులో కెరీర్ బిల్డప్క కన్న ,క్యారెక్టర్ బిల్డప్ జీవిత కాలం ఉపయోగపడుతుందన్నారు. కొన్ని ప్రోగ్రామ్ ల ద్వారా ఇలాంటి సమ్మర్ క్యాంప్ ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉంటాయని అందులో మనం మంచి నేర్చుకొని ముందుకు సాగాలన్నారు.ఈ రోజులలో సెల్ఫోను ప్రతి ఒక్కరూ బానిస అవుతున్నారని సెల్ఫోన్ వదిలివేయాలని,సెల్ఫోన్లను ఎంత దూరం పెడితే మనకు అంత మంచిదని తెలిపారు. సెల్ఫోన్ ఉపయోగం వల్ల మంచి,చెడు రెండు ఉంటాయన్నారు.మంచికన్న చెడు ఎక్కువగా ప్రభావితం అవుతున్నందున ఎంతతక్కువ ఉ పయోగిస్తే అంత మంచిదన్నారు. పర్సనల్,ప్రైవసీ రెండు ఉ ంటాయని పర్సనల్ ఎంత ముఖ్యమో ప్రైవసీ కూడా అంతే ముఖ్యమన్నారు. రోజువారీగా మనం నేర్చుకున్నది ఇతరులకు తెలపడం ద్వారా మంచి భవిష్యత్తు లో స్థిరపడతారని తెలిపారు.ఇలాంటి సమ్మర్ క్యాంప్ లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయ డం ఎంతో అభినందనీయమని అభినందించారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..బాలికలు సమాజంలో ఎలా ఉండాలనే విషయాలను ఈ క్యాంప్ లో నేర్చుకున్నారని విద్యార్థినీలకు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునేందుకు సెల్ఫ్ మోటివేషన్ తరగతుల ద్వారా ఎన్నో నేర్చుకున్నారని, తైక్వాండో ,సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తో వారిని వారు రక్షించుకోవడానికి పలు మెలకువలు నేర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని అపాయం జరిగితే స్పందించాలని చూసిన వాటిని చెప్పేందుకు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు.ప్రతీ ఒక్కరు అన్నింటిలో మంచి స్కిల్స్ పెంపొందించుకోవాలని మంచిగా ఆలోచించి విద్యార్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు.ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా ఆలోచన దృక్పదం విద్యార్థినీలలో పెరిగి కొంతమేర మార్పు దిశగా అడుగులు వేస్తున్నారు.ఈ సమ్మర్ క్యాంప్ మీ అందరికీ ఒక గొప్ప అనుభవం కల్పిస్తుందని నమ్ముతున్నానన్నారు.ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం,ఈ శిబిరం ద్వారా కొత్త నైపుణ్యాలను నేర్చుకున్నారని,ఈ శిబిరం ద్వారా మీ పై నమ్మకం పెంచుకుంటారు.మీ లక్ష్యాలను సాధించడానికి మరింత ప్రోత్సహించబడుతారు అని తెలిపారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 25 నుండి మే 2 వరకు జరిగిన కార్యక్రమాల గురించి నిజామాబాద్ సౌత్ సర్కిల్ సి.ఐ సురేష్ కుమార్,రిటైర్డు ఇన్స్ పెక్టర్ కిషన్, రోజువారి కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా వివరించారుఈ ఫ్రీ సమ్మర్ క్యాంప్ ఏం నేర్చుకున్నారో ఎలా జరిగిందో, విద్యార్థినీలు సైతం స్వయంగా వారు నేర్చుకున్నది సమావేశంలో తెలియజేశారు.తైక్వాండో ట్రెయినర్ మనోజ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలు నేర్చుకున్న మెలకువలను ప్రదర్శించారు.ఈ ఫ్రీ సమ్మర్ క్యాంప్ లో శిక్షణ పొందిన వారికి ప్రశంసా పత్రములు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొబేషనర్ ఐ.పి.యస్.సాయికిరణ్ నిజామాబాద్ సౌత్ రూరల్ సి.ఐ శ్రీ సురేష్ కుమార్, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కిషన్,తైక్వాండో ట్రెయినర్ మనోజ్, జె.సి.ఐ సభ్యులు విజయానంద్, ఆర్.బి.వి.ఆర్.ఆర్ సొసైటి సభ్యులు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ పోలీసుల కార్డన్ సెర్చ్..భారీగా పట్టుబడ్డ వాహనాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి బోధన్ ( తెలంగాణ పత్రిక ) మే 02: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ స్థాయిలో ఎసిపి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని పట్టణ సీఐ.వెంకట నారాయణ కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా బస్వతారక నగర్ లో పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.బీటి నగర్ కాలనీలో వేకువజాము నుండి ఇంటింటికి తిరిగి ముమ్మర తనిఖీలు నిర్వహించి వివరాలు సేకరించినట్లు సిఐ వెంకట్ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకై, అక్రమ కార్యక్రమాలకు కళ్లెం వేసేందుకు ఈ కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్డన్ సెర్చ్ లో సుమారు 110 బైకులు, 10 ఆటోలు,ఒక కారుతో పాటు 45 లిక్కర్ బాటిల్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని,వాహనాల సరైన ధ్రువపత్రాలను పరిశీలించి వాటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణ సీఐ.వెంకటనారాయణ మాట్లాడుతూ.. పట్టణంలో వాహన తనిఖీల్లో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని,మైనర్లకు బైకులు ఇస్తే వాహన యజమానులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తెలిపారు.మద్యం తాగి వాహనాలను నడిపితే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఈ ఆపరేషన్ లో సిఐలు విజయబాబు,కృష్ణ, ట్రాఫిక్ సిఐ.చందర్ రాథోడ్, ఎస్సైలు హబీబ్, కళ్యాణి, వంశీ కృష్ణ, ఏఎస్ఐ చిరంజీవి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్ర నుంచి గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 02:వరంగల్,ఖమ్మం జిల్లా ల నార్కోటిక్ ఠాణాలో నిజామాబాద్ కు చెందిన మునావర్ ఆలీ పై కేసు నమోదైంది. మత్తు పదార్థాల అక్రమ రవాణాను నిరోధించేందుకు గత ఎడాది ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాకు సంబంధించిన నార్కోటిక్ పోలిస్ స్టేషన్ ను ఏర్పాటు చేయగా అందులో గురువారం తొలి కేసు నమోదైంది.డీఎస్పీ సైదులు తెలిపిన కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ల సదయ్య అలియాస్ సతీష్, హనుమకొండ జిలిలా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన సామల శేషులు రెండు కార్లు 147.3 కిలోల గంజాయి తరలిస్తుండగా వరంగల్ నార్కోటిక్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు.ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా సుకుమామిడి గ్రామంలో సోమరాజు వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి నిజామాబాద్ నగరానికి చెందిన మునావర్ విక్రయించుటకు వరంగల్ మీదుగా వెళ్తుండగా రెడ్ హ్యాండేడ్ గా పట్టేశారు. గంజాయి విక్రయించిన ఆంధ్రకు చెందిన సోమరాజు, నిజామాబాద్ కు చెందిన మునావర్ ఆలీ పరారీలో ఉండగా,రెడ్ హ్యాండేడ్ గా పట్టేశారు.గంజాయి విక్రయించిన ఆంధ్రకు చెందిన సోమరాజు,నిజామాబాద్ కు చెందిన మునావర్ ఆలీ పరారీలో ఉండగా,రెడ్ హ్యాండెడ్ గా దొరికిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు వరంగల్ నార్కోటిక్ డీఎస్పీ కే.సైదులు తెలిపారు. గత ఎడాది సైతం మునావర్ ఆలీపై గంజాయి రవాణా కేసు నమోదు చేశారు పోలీసులు.గతంలో పనిచేసిన కమీషనర్ కార్తికేయ హయంలో మునావర్ అలీ పై పిడి యాక్టు కేసు నమోదైంది. మజ్లిస్ పార్టీ లో ఉన్న మునావర్ ఆలీపై నార్కోటిక్ ఠాణాలో తొలి కేసు నమోదు కావడం నిజామాబాద్ చర్చనీయాంశంగా మారింది

# శ్రీ రామానుజ చార్యుల 1008 జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు.



కోదాడ : మే 02 (తెలంగాణ పత్రిక)శ్రీ రామానుజాచార్యుల 1008 వ జయంతి సందర్భంగా పంచామృత అభిషేకం పూజా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో వేంచేసియున్న స్వయంభు శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ రామానుజ చార్యుల వారి 1008 వ జయంతి సందర్భంగా స్వామి వారికి ఘనంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించిన పూజా కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ శ్రీ రామానుజాచార్యుల స్వామి వారి 1008 వ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని. రామానుజాచార్యుల వారు విశిష్టాద్వైతమును ప్రసాదించిన గొప్ప తత్వవేత్త ఆస్తిక బ్రహ్మ యోగి అని త్రి మతాచార్యులలో ద్వితీయుడు కర్తవ్య దీక్షలో ప్రదర్శించవలసిన ధైర్యానికి దేవునిపై చూపవలసిన అనన్య సామాన్యమైన నమ్మకానికి సాటిలేని భక్తికి రామానుజాచార్యుల వారి జీవితం ఆదర్శమనీ ప్రస్తుతం సాంప్రదాయకంగా కొనసాగుతున్న ఆచార వ్యవహారాలు చాందసంగా మారి సామాజిక పురోగతికి అడ్డరాక మునుపే వాటిని గుర్తించి సమాజ శ్రేయస్సుకై వాటిని మానటమో మార్చటమో చేయటం బ్రాహ్మణుని లేదా ఆచార్యుని ప్రదమ కర్తవ్యం అని అన్నారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే:-2 జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను, పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఈవీఎం ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉంటూ, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

# పార్టీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు

**-ప్రతీ ఒక్కరూ పే బ్యాక్ టు ది సొసైటీ చేసి,పేద కుటుంబాలకు అండగా ఉండాలి**

**-మన కుటుంబాలకు మనమే బరోసా ఇవ్వాలి**

**- బిఎస్పి నాయకులు గ్యార మల్లేష్**



ఇబ్రహీంపట్నం మే 02 (తెలంగాణ పత్రిక):- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాగన్ పల్లి (నైనంపల్లి) గ్రామానికి చెందిన బి ఎస్ పి నాయకులు చెరుకూరి యాదగిరి తండ్రీ చెరుకూరి గండయ్య మరణించిన విషయం గడుసు ప్రవీణ్ కుమార్ ద్వారా తెలుసుకున్న బీఎస్పీ నాయకులు ఆ కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చారు.మనువాద రాజకీయ పార్టీల తాయిలాలకు ఆశపడకుండా,మహానియులు చూపిన మార్గాన్ని ఎంచుకుని,నీలి జెండా కప్పుకుని తనవంతు సమాజానికి అంబేద్కర్ ఆశయాలను పరిచయం చెయ్యాలనే వ్యక్తికి బీఎస్పీ పార్టీ నాయకులు అండగా ఉన్న గ్యార మల్లేష్,యంజాల ప్రహ్లాద్,మెతరీ కుమార్,శీలం అంగద్,చిత్రం కృష్ణ,వద్దిగల్ల బాబు,భూతం రమణ,యడవల్లి శ్యామ్,జోగు స్వామి,ఏర్పుల రవి,అల్వాల జానీ,పచ్చల జంగయ్య, కొండ్రు కరుణాకర్, పంతంగి జగన్, గట్టు నర్సింహా,సంధన శ్రీహరి, ఎం డి రసూల్ ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# వివి రావు పేటలో ప్రారంభమైన వి పి ఎల్ -3 సీజన్ క్రికెట్ క్రీడలు



మల్లాపూర్ మే 2 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం వి, వి రావుపేట్ గ్రామంలో వి పి ఎల్ ప్రీమియర్ లీగ్ సీజన్ -3 నీ ప్రారంభించారు ఈ సందర్భంగా 2025 ఇటీవల పహ్లాగం ఉగ్రవాదులు దాడులలో మరణించిన దేశ పౌరులకు నివాళులు అర్పించి వి పిఎల్ -3 ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు ప్రలోభం కాకుండా క్రీడలు ఎంతో మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయని దానికోసమే ఈ సీజన్లో క్రీడలు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇరు గ్రామాల క్రీడాకారులు,ఆర్గనైజర్స్,ఇరు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 20 లక్షల విలువగల 102 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత

**- మొబైల్ ఫోన్ చోరికి గురైనా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.**

**- సిఇఐఆర్.గవ్.ఇన్ సిఇఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి.**



మే 2 (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం సెల్ ఫోన్ పోయిన చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 102 మొబైల్ ఫోన్లను (సుమారు 20 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఇఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.సిఇఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 986 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సిఇఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సిఇఐఆర్ టీం ఆర్ఎస్ఐ కృష్ణ ,హెడ్ కానిస్టేబుల్ మహుమ్మద్ , కానిస్టేబుల్ లు అజర్ యాకూబ్,మల్లేశం లను జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు.సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ గారికి చాలా ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల కు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**- ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి**

**- 25 డాక్టర్లతో మెగా వైద్య శిబిరం.**

**- 400 సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహణ.**


**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 02 : ఆదిలాబాద్ జిల్లా పోలీసులకు మెడి లైఫ్, శ్రీ విష్ణు, రిమ్స్ వారి సహకారంతో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు.పోలీసు సిబ్బంది ఆరోగ్యాల విషయం ఆలోచించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపిన సిబ్బంది.కార్డియాలజీ, గైనకాలజీ, పల్మనాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీలలో వైద్య పరీక్షలు. రక్త పరీక్షలు, టుడి ఈకో, ఈసీజీ, పలమనాలజీ, షుగర్ బిపి లలో వైద్య పరీక్షల నిర్వహణ.పోలీసు సిబ్బంది 24 గంటలు విధులను నిర్వర్తిస్తూ ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తారని ఆరోగ్యం పట్ల ఎటువంటి అశ్రద్ధ వహించకుండా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల ముందస్తుగా ఆలోచించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉచితంగా మేడిలైఫ్ మంచిర్యాల మరియు రిమ్స్, శ్రీ విష్ణు న్యూరో ఆదిలాబాద్ వారి సహకారంతో కార్డియాలజీ, గైనకాలజీ, పల్మనాలజీ, జనరల్ ఫిజీషియన్, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ ఇలాంటి విభాగాలలో సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటగా జిల్లా ఎస్పీ మరియు వైద్య బృందం కలిసి రిబ్బన్ కట్ చేసి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది, తదుపరి వైద్య శిబిరం ను పరిశీలించి వైద్య సిబ్బందితో అన్ని రకాల టెస్టులను సిబ్బందికి నిర్వహించాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని ముందస్తుగా ఆలోచించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన పోలీసు అసోసియేషన్. ఈ కార్యక్రమంలో డిఎస్పి లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు టి మురళి, నవీన్ కుమార్, కార్తీక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలీసెట్ ఉచిత కోచింగ్..

**- అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్**



నంగునూరు, మే 02(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ఈనెల 5 వ తేదీ నుంచి 12వ తేదీ వరకు డిప్లమా కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే పాలిసెట్ - 2025 రాసే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. శుక్రవారం రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ లోని రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ బోర్డు కార్యదర్శి ఎ. పుల్లయ్య ఆదేశాల మేరకు, ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిపుణులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహిస్తామన్నారు. ఉచిత కోచింగ్ తీసుకునే అభ్యర్థులకు తరగతులు నిర్వహించడంతో పాటు, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తామన్నారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు ఉచిత కోచింగ్ విషయాన్ని తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సెస్సీ ఉత్తీర్ణులై పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులు చేయాలనే అభ్యర్థులు ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో పాలీసెట్ కోచింగ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.కవితను గాని, పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడిని గాని సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 9000363725 లేదా 9010222189 నెంబర్లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని వివరించారు.

# పిల్లల చదువుకు అండగా ఉంటా- బలరాం జాదవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 02 :- సోనాల మండలంలోని సూర్యనగర్(సాకేరా) గ్రామానికి చెందిన కుందూరు రాకేష్ అనారోగ్యం తో చనిపోయాడు అతనికి ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. ఈ విషయమై వారి కుటుంబానికి కొంత సహాయం అందివ్వాలని గ్రామస్తుల కోరిక మేరకు రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి కొంత ఆర్థిక సహాయం అందించి, పిల్లల చదువు కొరకు కచ్చితంగా అండగా ఉంటానని ఆ కుటుంబానికి భరోసానిచ్చి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. అలాగే అదే గ్రామానికి చెందిన ఏడవ తరగతి చదుకుంటున్న గుడిసె ధనుష్ ప్రమాదవాసత్తు బావి లో పడి మృతి చెందాడని తెలుసుకొని వారి తల్లిదండ్రులను కూడా ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం బలరాం తో పాటు మిత్రులు



బొరె రవీందర్, రవికాంత్, శేఖర్, పవన్ మరియు గ్రామపెద్దలు, యూత్ సభ్యులు ఉన్నారు.

# హైవే రోడ్డు పై గల గ్రామ ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**- ఎస్సై ప్రవీణ్ కుమార్**

మునగాల - ప్రతినిధి, మే 2, (తెలంగాణ పత్రిక)విజయవాడ హైదరాబాద్ నేషనల్ హైవే పై గల గ్రామ ప్రజలు జాగ్రత్తలు పాటించి పశువులను రోడ్డు పైకి రాకుండా జాగ్రత్త వహించాలనీ మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో రైతులు పశువులను విడిచిపెట్టడం వల్ల రోడ్లపైకి వచ్చి రాత్రి వేళలో రోడ్డుపైనే పశువు లు పడుకోవడం రోడ్డు క్రాస్ చేయడం జరుగుతుందని వివిధ గ్రామాల నుండి దూర ప్రాంతాల నుంచి చిన్న పెద్ద వాహనాలపై వెళ్లి వాహనదారులు జాగ్రత్తగా నెమ్మదిగా చూసుకుంటూ పోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా మితిమీరిన వేగం రోడ్డు పక్కన భారీ వాహనాలు నిలపటం నిద్రమత్తులో వాహనాలు నడపటం వల్ల ప్రమాదం ఎక్కువగా జరిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. యువకులు లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్ నలుగురు ఇద్దరు చొప్పున మద్యం సేవించి రోడ్ల పైన విచ్చలవిడిగా వాహనాలు నడుపుతున్నారన్నారు.



తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పిల్లల పట్ల జాగ్రత్తగా వహించాలని సూచించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి ఇబ్బంది పడవద్దు కోరారు. దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచార ఇవ్వాలని తెలిపారు.

# కొత్తపల్లి గ్రామపంచాయితీ భవన్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి

**- పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ**
**- బహుజన్ సామాజిక్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కౌశిక్**

చర్ల మే 2 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో గల కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని, ప్రభుత్వాన్ని రెవిన్యూ అధికారులను బీ ఎస్ పీ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ డిమాండ్ చేశారు. ఆ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులుగా పరిపాలన వెలగబెట్టినప్పటికీ పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూర్తిగా విఫలమైందన్నారు. కనీసం పంచాయతీ కార్యాలయానికి ప్రభుత్వ భూమిని కేటాయించలేని అసమర్థులుగా ప్రజల ముందు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి ఉన్నదని, తక్షణమే ప్రజల అవసరాల రిత్యా పరిపాలన అవసరాల రిత్యా ఆ ప్రభుత్వ భూమిని గుర్తించి, పంచాయతీ కార్యాలయానికి కేటాయించాలని



డిమాండ్ చేశారు. లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొత్తపల్లి పంచాయతీ ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని బహుజన సమాజ్ పార్టీకి ఆ పంచాయతీలో అధికారం ఇస్తే ఖచ్చితంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీ ఎస్ పీ పని చేస్తుందన్నారు. పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి బీ ఎస్ పీ కృషి చేస్తుందన్నారు. బహుజన జాతులైన ఎస్ సీ, ఎస్ సీ, బీసీలు ఐక్యం కావాలని తద్వారా బహుజన రాజ్యాధికారం తెలుసుకోవాలని అందుకోసమే బీ ఎస్ పీని ప్రజలు ఆదరించాలని పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.నా

# ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక రాంపుల్లో నియమ నిబంధనలు పాటించాలి

**- ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు.**

వెంకటాపురం( తెలంగాణ పత్రిక ) మే 2 ములుగు (జిల్లా) వెంకటాపురం (మం) ఉప్పెడు వీరాపురం గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షనలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఇసుక ర్యాంపులలో నియమ నిబంధనలు అతిక్రమించి రాత్రి పగలు తేడా లేకుండా ఇష్ట రాజ్యాంగ టిప్పర్లు జెసిబిలతో డంపింగ్ యార్డ కు తరలిస్తున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ నిబంధనలు అతిక్రమించిన ఇసుక దోపిడీదారులకు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు,ఆశీస్సులు ఉండటంతో అక్రమ ఇసుక వ్యాపారం మూడు పూలు ఆరుకాయలుగా వర్ధిల్లుతుందన్నారు.ఇసుక ర్యాంపులను కైవసం చేసుకున్న గుత్తెందారుల దోపిడీ తీరు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు అభివృద్ధి,ఉపాధి అవకాశాల కోసం నియమ నిబంధనలతో గిరిజన ఇసుక సొసైటీలకు ఇస్తే



రైజింగ్ కాంట్రాక్టర్స్ నియమ నిబంధనలు తుంగలో తొక్కి ఇసుక దళారీలుగా మారి ఆదివాసీల చట్టాలను ఇసుకలో పాతేస్తున్నారని మండిపడ్డారు. బినామీ ఇసుక మాఫియా విధానాన్ని నిర్మూలించడానికి ఐ.టీ.డీ.ఏ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల నాయకులు కంతి రవీంద్ర,తుర్స శంకర్,బొగ్గుల ప్రశాంత్,పూనెం రవీంద్ర,నరసింహారావు,నవదీప్, శ్రీను,కంతి రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

# 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్

కామారెడ్డి ,మే 2 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో రూ.2.11 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేశారు. గతంలో తాడ్వాయి మండలంలోని 11 నుండి 14 గ్రామాల రైతులు గ్రామస్తుల కోరిక మేరకు సంబంధిత అధికారులతో %ఉ% మంత్రి గారితో మాట్లాడి ఈ విద్యుత్ ఉపకేంద్రం మంజూరుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతరం కృషి చేశారు.ఈ సందర్భంగా చిట్యాల గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గారికి అఖండ స్వాగతం పలికారు. గ్రామంలో ర్యాలీలు, పూలవర్షాలు, జయజయకారాలతో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ, "తాడ్వాయి మండల పరిధిలోని 11 నుండి 14 గ్రామాలకు చెందిన రైతులు మరియు గ్రామస్తులు విద్యుత్ సమస్యలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కొత్త విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణంతో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.అధికారులు మరియు కాంట్రాక్టర్లతో చర్చించి నిర్మా



పనులు త్వరితగతిన పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి మరిన్ని పథకాలు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, మండల మరియు గ్రామ యూత్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామంలో చర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం

చర్ల మే 2 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో మలేరియా ప్రభావిత ప్రాంతం అయిన కందిపాడు గ్రామంలో వ్యాధి లక్షణాలు లేకపోయినా మలేరియా వ్యాధి ఉండే వ్యక్తులను గుర్తించడానికి శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో 72 మంది నుండి రక్త పూతలు సేకరించి పరీక్షించగా ఎవరికి మలేరియా వ్యాధి లేదని తేల్చారు. అనంతరం గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ ప్రజలు ఎండదెబ్బ తగలకుండా చూసుకోవాలని, తరచు ద్రవ పదార్థాలు తీసుకోవాలని, బయటకు వెళ్లినప్పుడు టోపీగాని గొడుగుగాని ఉపయోగించాలని, ఆహారం మీద మూతలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యం పీ హెచ్ మెడికల్ ఆఫీసర్



సచిన్, హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు, అనుసూర్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 5న యూపిఎస్సీ-సిఎస్ఎటి పరీక్ష శిక్షణ కొరకు ప్రవేశ పరీక్ష

**- మే 24 లోపు సివిల్స్ ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకోవాలి**

పెద్దపల్లి,ప్రతినిధి మే 02 ( తెలంగాణ పత్రిక) జూన్ 05న యూపిఎస్సీ-సిఎస్ఎటి పరీక్ష శిక్షణ కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహణ ఉంటుందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జే.రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు యూపిఎస్సి %-% సిఎస్ఎటి 2026 పరీక్ష కోసం 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ను నిర్వహిస్తోందని, ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు అందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల రూపాయలకు మించకూడదని తెలిపారు.యుపిఎస్సి (సిఎస్ఎటి -2026) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ/ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల దరఖాస్తులు ఆన్లైన్ %హ్ట్టప్://ఎ.ఎస్ఎస్.ఎ.ఇన్/వేబీవటం% వెబ్ సైట్ ద్వారా మే 24 లోపు స్వీకరిస్తామన్నారు. యుపిఎస్సి (సిఎస్ఎటి -2026) శిక్షణ కోసం స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష జూన్ 5న ఉదయం 10.30 నుండి 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వహించబడుతుందని, ఇతర వివరాలకు ఆన్లైన్ ఇతర వివరాలకు %ఓ.ఎ.ఎ.ఎస్.ఎ.ఇన్/వేబీవటం% వెబ్సైట్ లో, ఈ మెయిల్%ఎటీవ్వశీఎం@ఎఎ.ఎమ్మెఎ% ఫోన్ నెం. 040-23236112 లో పని దినాలలో సంప్రదించాలని జే.రంగా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# రాహుల్ గాంధీ ఆలోచన కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం సంతోషం

**- జిల్లా కాంగ్రెస్ నాయకుడు బిసినేత సాయిలి ప్రభాకర్**
**- కేంద్రం వచ్చే జనాభా లెక్కల తో పాటు కులగణన చేస్తామని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు కృతజ్ఞతలు తెలిపిన ప్రభాకర్**



పరకాల మే 02 (తెలంగాణపత్రిక)రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సందర్భంగా దేశవ్యాప్తంగా తిరిగి ప్రజల స్థితిగతులను తెలుసుకున్నారు ఎవరికి ఎంతో వారికంత రిజర్వేషన్లు దక్కాలని అప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పార్లమెంటులో తనగలమెత్తారు కులగనన చేయాలని దేశం నలుమూలల అన్ని రాష్ట్రాలలో వాణి వినిపించారురాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశంలో మొట్టమొదటిసారిగా కులగనన చేపట్టిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సామాజిక ఆర్థిక కుల సర్వే నిర్వహించగా జనాభాలో బీసీలు 56 శాతానికి పైగా బీసీలు ఉన్నారని తేలింది వీరికి రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ రాహుల్ గాంధీ ఆలోచన కేంద్ర ప్రభుత్వం విధానంగా మారడం మాకు గర్వకారణమని ప్రభాకర్ అన్నారు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేసి కేంద్రానికి పంపించి ఏకంగా ఢిల్లీలో కులగనన చేయాలని ఢిల్లీలో ధర్నాలో కూర్చున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేంద్ర ప్రభుత్వానికి పీఎం మోడీ కి రాహుల్ గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ తెలిపారు

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన జవ్వాజి హరీష్

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 2: రామడుగు మండల కేంద్రం కు సంబంధించిన సీఎంఆర్ చెక్కులు శుక్రవారం రోజున వివిధ అనారోగ్యం కారణాలతో 72 మంది సీఎంఆర్ కోసం దరఖాస్తు చేసుకోగా రూపాయలు 17 లక్షల 72,000 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబలకు రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ (మాజీ ఎంపీపీ) అందజేశారు. వారు మాట్లాడుతూ. సి ఎం ఆర్ ఎఫ్ పేదలకు వరమని పేదల, ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం యూత్



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు

# వీరాపురం రామ్ లక్ష్మన్ ను పరామర్శించిన కాంగ్రెస్ సోషల్ మీడియా టీం

కొత్తగూడెం ఆర్ సి మే 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల వాస్తవ్యులైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జి వీరాపురం రామ్ లక్ష్మణ్ తండ్రి శ్రీ "శే" వీరాపురం వెంకటేశ్వర్లు,అనారోగ్యంతో మరణించగా, ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి రామ్ లక్ష్మణ్ గారిని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శులు బండి మాధవరావు , భైరబోయిన రమేష్ , మహేష్ బాబు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ , సుజాతనగర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ వీరభద్రం , చందు తదితరులు. పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి కులగనన చేపట్టి

# దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు

### - ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి ,మే 2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కుల గణన నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచారని ప్రభుత్వ ఎస్సీ బీసీ మైనార్టీ ఎస్టీ సంక్షేమ శాఖ ల సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు శుక్రవారం పిసిసి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతా రావు మోహన్ రావు, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి. ఆగ్రో పరిశ్రమల రాష్ట్ర చైర్మన్ కాసుల బాలరాజ్. జిల్లా ఇన్చార్జ్ లు. సత్యనారాయణ గౌడ్. వేణుగోపాల్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఈరోజు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచింది ప్రజలు మనల్ని నాయకులుగా ఉన్నందుకు ప్రజల సమస్యలు తీర్చడానికే ఎక్కువ సమయం ఇవ్వాలని, అప్పుడే ప్రజా నాయకులం అవుతాం తప్ప పదవుల కోసం పాకులాడితే కుదరదని అన్నారు. ఈరోజు బిఆర్ఎస్ బీజేపీ జిల్లాకు చేసిందేమీ లేదు. ఇవన్నీ మనం ప్రజలకు చెప్పాలి. నేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు త్రాగు సాగు నీరు అందాలని



ప్యాకేజ్ 21,22,23 ప్రాజెక్టు తీసుకువస్తే దానిని వారి స్వార్థాల కొరకు ఆపినారు. 300 కోట్లతో అయిపోయే పనిని 3000 కోట్లు పెట్టి కాంట్రాక్టులకు ఇచ్చారు. చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టి రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్ళాలి. ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలి. యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులు గా తీర్చిదిద్దుతాం. జిల్లాలో క్రమపద్ధతిలో నీళ్లు నిల్వ చేస్తూ పంటలు పండిస్తున్నాము. అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలి. ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలి. కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం. భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుంది. ఒక్కొక నియోజకవర్గానికి 10000 ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అన్నారు.మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి. జై బాపు జై భీంజై సంవిధాన్ అభియాన్ కార్యక్రమము గ్రామ గ్రామాన తీసుకు వెళ్తున్నారు ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలి. పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచేది ఎవరు. పాత కొత్త అనేతేడా ఉ ఒడకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపే తానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాం. క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి లు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో దుమారం..!?

## కవిత వేరు కుంపటి పెట్టనున్నారా..?



హైదరాబాద్. మే 2.తెలంగాణ పత్రిక ప్రత్యేక ప్రతినిధి:
ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇటీవల భారతీయ రాష్ట్ర సమితి లో జరుగుతున్న రాజకీయ పరిణామాలు విస్తూ గొలుపుతున్నాయి. వరంగల్ వేదికగా నిర్వహించిన బిఆర్ఎస్ స్వర్ణోత్సవ సభలు కేసీఆర్ చేసిన ఉపన్యాసం గురించి కాదు.

ఆ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై రాజకీయ పరిశీలకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

గత కొంతకాలంగా బిఆర్ఎస్ తీరుపై సాక్షాత్తు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె తెలంగాణ జాగృతి నాయకురాలు కల్వకుంట్ల కవిత వ్యవహరిస్తున్న తీరు పట్ల అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు హాజరైన కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధించుకున్నామని సామాజిక తెలంగాణ సాధించవలసిన అవసరం ఉందంటూ బాంబు పేల్చారు. మరోవైపు వేదికపై ఏర్పాటు చేసిన బ్యానర్ లో కేసీఆర్ ఫోటో లేకపోవడం మరింత చర్చనీయాంశంగా మారింది. కేవలం ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోతో మాత్రమే ఉండడం గమనించవచ్చు.

ఇప్పుడు ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపుతుంది. కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ నుంచి వేరుపడి తనకు తానుగా సొంతంగా పార్టీ ఏదైనా పెడతారా అన్న సందేహం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీఅంశంగా మారింది.. జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఈ వైపుకు దారితీస్తాయో చూడవలసి ఉంది.

# స్టార్ హీరో ప్రేమలో పడ్డ నిధిఅగర్వాల్



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలాగే కొంతమంది లవ్ ఎఫైర్స్ తో వార్తల్లో నిలుస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ప్రేమలో తేలిపోతున్నారు. కొంతమంది బిజినెస్ మ్యాన్స్ తో ప్రేమాయణం సాగిస్తుంటే మరికొంతమంది మాత్రంతోటి నటులతో ప్రేమలో తేలిపోతున్నారు. అలాగే ఇప్పుడు ఓ క్రేజీ బ్యూటీ స్టార్ హీరోతో ప్రేమలో పడ్డట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఈ బ్యూటీ.. అప్పుడే హీరోతో ప్రేమలో పడటంతో అది కూడా ఓ సీనియర్ హీరోతో ప్రేమాయణం సాగించడంతో అభిమానులు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అమ్మడి కెరీర్ ఖతమ్ అవుతుందని కొందరు నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ యంగ్ బ్యూటీ ఎవరు.? ఆమె ప్రేమించిన సీనియర్ హీరో ఎవరు.? అనేది చూద్దాం. తెలుగులో ఎంతో మంది హాట్ బ్యూటీలు ఉన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్ వారిలో నిధి అగర్వాల్ ఒకరు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది ఈ వయ్యారి భామ. ఈముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది.

# జగిత్యాల బస్టాండ్ అవుట్ గెట్ ముందు బస్సు బైక్ ఢీ







**తెలంగాణ దినపత్రిక మే 2 జగిత్యాల జిల్లా ప్రతినిధి: జగిత్యాల జిల్లా టి ఆర్ నగర్ కు చెందిన కొడిత్యాల కృష్ణమూర్తి బైక్ పై వెళ్తుండగా బస్టాండ్ యూటర్న్ తీసుకునే టైం లో వెనక నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు వరంగల్ కు చెందిన వన్ డిపో నెంబర్ టీ జి 03 జెడ్ 0030 ఢీకొనడంతో వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కాసేపటికి మృతి చెందిన కుటుంబాన్ని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పరామర్శించారు వారి వెంట మాజీ కౌన్సిలర్ చాంద్ పాషా తదితరులు ఉన్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది:?**

# 'ఎస్ఎస్ఎంబి 29' మొదటి షెడ్యూల్ పూర్తి

రాజమౌళి, నటుడు మహేష్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా (ఎస్ఎస్ఎంబి29) మొదటి షెడ్యూల్ షూటింగ్ పూర్తయ్యింది. మహేష్‌బాబు, కథానాయిక ప్రియాంకా చోప్రాపై గత 15 రోజుల రెగ్యులర్ షూటింగ్ ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలోని సిమిలిగుడ సమీపంలోని మాలి, పుట్‌సీల్, బాల్డ ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. నటీనటులను చూసేందుకు పెద్దఎత్తున అభిమానులు, తరలివచ్చారు. పొట్టంగి ఎమ్మెల్యే రామ్‌చంద్ర కదం నేతృత్వంలో పలువురు ప్రజాప్రతినిధులు చిత్రబృందాన్ని కలిసి అభినందించారు. అధికార యంత్రాంగం బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించింది.

# ప్రవేయిట్ హాస్పిటల్ కన్నా ప్రభుత్వ హాస్పటల్స్ మిన్న...

### ఆదర్శంగా నిలుస్తున్న పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన
### అత్యుత్తమ ప్రమాణాలతో ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు
### మరొక మహిళకు అరుదైన లాప్రోస్కోప్ సర్జరీ
### ప్రజలకు వైద్యం సేవలకు అందుబాటులో సూపరిండెంట్ డాక్టర్ కే.శ్రీధర్



**పెద్దపల్లి ప్రతినిది మే 02 (తెలంగాణ పత్రిక)** స్థానిక వివరాలకీ వెలితే పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖనికి చెందిన నస్పూరి మౌనిక (31) కడుపునొప్పితో బాధ పడుతుండా గా స్థానిక పెద్దపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సూపరిండెంట్ డాక్టర్. కే శ్రీధర్ ని బుధవారంకలు వగావారి వైద్య బృందంతో పరీక్షలు నిర్వహించి లాప్రోస్కోప్ సర్జరీచేయాలనీ నిర్ధారించారు. గతం లో ఆ మహిళకు నాలుగు సర్జరీ లు కాగా క్రిటికల్ అని తెలిసి కూడా స్థానిక సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో వారి వైద్య బృందం డాక్టర్.సాయి ప్రసాద్, లాప్రోస్కోప్ వైద్య నిపుణుడు డాక్టర్.అ మరసింహరెడ్డి గైనకాలజిస్టు డాక్టర్ అనసూర్య కలిసి మహిళకు శుక్రవారం లాప్రోస్కోప్ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.ప్రభుత్వ హాస్పిటల్ అత్యుత్తమ సేవలతో కార్పొరేట్ హాస్పిటల్స్?కు ధీటుగా నిలుస్తోంది. ఆసుపత్రి సూపరిండెంట్ చొరవతో సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటేనే కలవరపడే ప్రజలు ఇప్పుడు అత్యుత్తమ సేవలకు సర్కార్ ఆసుపత్రి కేంద్రమని చెబు తున్నారు. అరుదైన అపరేషన్లు నిర్వహించడంతో పాటు కష్టతరమైన సేవలు అందిస్తూ ఆసుపత్రి పలువురి ప్రశంసలు అందుకుంది.అధిక వ్యయానికి అయ్యే వైద్య సేవలను పేదలకు సైతం ఉచితంగా అందిం చాలన్న ఉద్దేశంతో సూపర్ స్పెషాలిటీని అందుబాటులోకి తెచ్చారు. మౌలిక వసతుల కల్పనలో ఆర్ఎంవో, రవీందర్ సూపరిండెంట్ శ్రీధర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వారి సూచనలతో రోగులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన సేవలు అందేలా చర్యలు సూచనలు పాటిస్తున్నారు.ఇప్పటికే పలు విభాగాల్లో సేవలు ప్రారంభించగా మరిన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

**లాపరోస్కోపీ అంటే ఏమిటి..?**

సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ,లాపరోస్కోపీ అనేది బొడ్డు ఉదరంలోని అవయవాలను పరిశీలించడానికి ఉపయోగించే ఒక శస్త్రచికిత్సా విధానం. ఇది స్త్రీ కటి అవయవాలను కూడా పరిశీలించగలదు.లాపరోస్కోపీలో వీడియో కెమెరా ఉన్న సన్నని, కాంతివంతమైన గొట్టం ఉంటుంది. ఈ గొట్టాన్ని లాపరోస్కోప్ అంటారు. దీనిని మీ బొడ్డులోని చిన్న కోత లో ఉంచుతారు. వీడియో




కెమెరా చిత్రాలను కంప్యూటర్ తెరపై చూడవచ్చు.లాపరోస్కోపీ వల్ల కలిగే ఒక ప్రయోజనం ఏమిటంటే ఇది చాలా తక్కువగా ఇన్వాసివ్‌గా ఉంటుంది. అంటే ఇది బొడ్డులో చాలా చిన్న కోత ను ఉపయోగిస్తుంది. లాపరోస్కోపీకి తరచుగా తక్కువ సమయం పడుతుంది మరియు ఓపెన్ సాంప్రదాయ సర్జరీ కంటే వేగంగా కోలుకుంటుంది.

లాపరోస్కోపీని పరీక్ష కోసం ఒక చిన్న కణజాల నమూనాను తీసుకోవడానికి ఉపయోగించవచ్చు బయాప్సీ అపెండిక్స్ అపెండెక్టమీలేదా పిత్తాశయం కోలిసిస్టెక్టమీవంటి

అవయవాలను తొలగించడానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు.

ప్రజలకు మెరుగైన సేవాలాందించడం మా లక్ష్యం చాలా మంది ఏదో ఒక అనారోగ్య కారణాలతో హాస్పటల్ కి వస్తూనే ఉంటారు వారి సమస్యలు స్వయంగా తెలుసుకొని మెరుగైన వైద్యం అందిస్తేనే వారికీ ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మక్కం

ఏర్పడుతుందిచాలా వరకుప్రజలు ప్రవేయిట్‌హాస్పటల్ కివెళ్తుంటారు ప్రవేయిట్ కి దిటుగా సర్జరీలు నార్మల్ డెలివరీలు చేయడానికి ప్రభుత్వ హాస్పటల్ లు ముందున్నాయిని ప్రజల గ్రహించి వారి సౌకర్యర్థం ప్రభుత్వ హాస్పటల్ లు ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## సంగారెడ్డి నేడు దివ్యాంగుల ప్రజావాణి




సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమాన్ని శనివారం 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దివ్యాంగుల నుంచి అధికారులు వినతి పత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఎన్నో రోజుల నుండి వారు ధర్నాలు నిరాహార దీక్షలు చేసినారు కాబట్టి వారికి నేటి నుండి వారి యొక్క అవసరాలకు తగినట్లుగా ఏర్పడి ప్రజావాణి ఏర్పాటు చేయడం జరిగినది కాబట్టి, వారందరూ వచ్చి వారికి తగిన వినతి పత్రాలు స్వీకరించాలని ఎవరైనా సమస్యలు ఉన్న వినతి పత్రాలు సమర్పించాలని ఆమె తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క దివ్యములు ఈ సమస్య ఉన్న నేటితో వాళ్ల సమస్యలు పరిష్కారం చేస్తామని ఆమె తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి: బైరి నరేష్:బిఆర్ఎస్ మండల యువ నాయకులు



మఠంపల్లి: మే 2 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు తమకు పనులు కల్పించాలంటూ శుక్రవారం ఆందోళన నిర్వహించారు.గత ప్రభుత్వంలో వందరోజుల పని కల్పించి పేదలకు అండగా నిలిచేది ,కానీ ఈ ప్రభుత్వంలో ఒక వారం పని కల్పించి తర్వాత పని లేదని చెప్పడంతో ఉపాధి హామీ కూలీలు ఆందోళన చెందుతున్నారని బి ఆర్ ఎస్ మండల యువ నాయకుడు బైరి నరేష్ ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని కోరారు . వేసవి కావడం వలన పనులు లేక కూలీలు సతమతం అవుతున్నారని,గతంలో ఉపాధి హామీ డబ్బులతో ఇల్లు నెట్టుకు రావడం జరిగేదని ఆవేదన వ్యక్తం చేశారు . రెక్కడితేగాని డొక్కడని పరిస్థితిలో ఉన్న తమకు ఇప్పుడు కూడా వందరోజుల పని కావాలని బైరి నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి: జిల్లా అధ్యక్షులు దేవునూరి శ్రీనివాస్



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,మే 2. సగరుల కుల గురువైన భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర కోరారు. ఈ మేరకు జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా జిల్లాలోని సగరులు ఉన్న అన్ని గ్రామాల్లో భగీరథుడి వేడుకలను ఉత్సవంలా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఘనంగానిర్వహించుకునేందుకు రూ.6లక్షలు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## చల్లూరు లో చలివేంద్రం ప్రారంభం... ఏఎం ఎలక్ట్రికల్ ఓనర్ నసిరుద్దీన్..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 2. వీణవంక మండలంహో చల్లూరు గ్రామంలో ఏ ఏమ్ ఎలక్ట్రికల్స్‌హోవారి ఆద్వర్యంలో శుక్రవారం చలి వేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ ఎమ్ ఎలక్ట్రికల్స్ యజమాని నసీరుద్దీన్‌హోహోమాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రయాణించే ప్రయాణికులకు , చుట్టుపక్కల నుండి చల్లూరు గ్రామానికి అనేక మంది ప్రజలు ఇక్కడికి వస్తారని, ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని, ఈ వేసవికాలంలో రిఫ్రిజిరేటర్ తో చల్లని నీరు అందించాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగరాజు , మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, మధు,అఖిల్, ఆజాంహోపాషా, ఎలకపల్లి లక్ష్మణ్, జామా మసీద్ కుబా మసీద్ , సధర్లు , ఇమాములు, సోహెల్ , షరీఫ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేయిట్ హాస్పిటల్ కన్నా ప్రభుత్వ హాస్పటల్స్ మిన్న

### - ఆదర్శంగా నిలుస్తున్న పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన - అత్యుత్తమ ప్రమాణాలతో ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు - మరొక మహిళకు అరుదైన లాప్రోస్కోప్ సర్జరీ - ప్రజలకు వైద్యం సేవలకు అందుబాటులో సూపరిండెంట్ డాక్టర్ కే.శ్రీధర్





పెద్దపల్లి ప్రతినిది మే 02 ( తెలంగాణ పత్రిక ) స్థానిక వివరాలకీ వెలితే పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖని కి చెందిన నస్పూరి మౌనిక (31 ) కడుపునొప్పి తో బాధ పడుతుండా గా స్థానిక పెద్దపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సూపరిండెంట్ డాక్టర్. కే శ్రీధర్ ని బుధవారంకలువగావారి వైద్య బృందంతో పరీక్షలు నిర్వహించి లాప్రోస్కోప్ సర్జరీచేయాలనీ నిర్ధారించారు. గతంలో ఆ మహిళకు నాలుగు సర్జరీ లు కాగా క్రిటికల్ అని తెలిసి కూడా స్థానిక సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో వారి వైద్య బృందం డాక్టర్.సాయి ప్రసాద్, లాప్రోస్కోప్ వైద్య నిపుణుడు డాక్టర్.అమరసింహరెడ్డి గైనకాలజిస్టు డాక్టర్ అనసూర్య కలిసి మహిళకు శుక్రవారం లాప్రోస్కోప్ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.ప్రభుత్వ హాస్పిటల్ అత్యుత్తమ సేవలతో కార్పొరేట్ హాస్పిటల్స్?కు ధీటుగా నిలుస్తోంది. ఆసుపత్రి సూపరిండెంట్ చొరవతో సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటేనే కలవరపడే ప్రజలు ఇప్పుడు అత్యుత్తమ సేవలకు సర్కార్ ఆసుపత్రి కేంద్రమని చెబుతున్నారు. అరుదైన అపరేషన్లు నిర్వహించడంతో పాటు కష్టతరమైన సేవలు అందిస్తూ ఆసుపత్రి పలువురి ప్రశంసలు అందుకుంది.అధిక వ్యయానికి అయ్యే వైద్య సేవలను పేదలకు సైతం ఉచితంగా అందించాలన్న ఉద్దేశంతో సూపర్ స్పెషాలిటీని అందుబాటులోకి తెచ్చారు. మౌలిక వసతుల కల్పనలో ఆర్ఎంవో, రవీందర్ సూపరిండెంట్ శ్రీధర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వారి సూచనలతో రోగులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన సేవలు అందేలా చర్యలు సూచనలు పాటిస్తున్నారు.ఇప్పటికే పలు విభాగాల్లో సేవలు ప్రారంభించగా మరిన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ లాపరోస్కోపీ అనేది బొడ్డు ఉదరంలోని అవయవాలను పరిశీలించడానికి ఉపయోగించే ఒక శస్త్రచికిత్సా విధానం. ఇది స్త్రీ కటి అవయవాలను కూడా పరిశీలించగలదు.లాపరోస్కోపీలో వీడియో కెమెరా ఉన్న సన్నని, కాంతివంతమైన గొట్టం ఉంటుంది. ఈ గొట్టాన్ని లాపరోస్కోప్ అంటారు. దీనిని మీ బొడ్డులోని చిన్న కోత లో ఉంచుతారు. వీడియో కెమెరా చిత్రాలను కంప్యూటర్ తెరపై చూడవచ్చు.లాపరోస్కోపీ వల్ల కలిగే ఒక ప్రయోజనం ఏమిటంటే ఇది చాలా తక్కువగా ఇన్వాసివ్‌గా ఉంటుంది. అంటే ఇది బొడ్డులో చాలా చిన్న కోత ను ఉపయోగిస్తుంది. లాపరోస్కోపీకి తరచుగా తక్కువ సమయం పడుతుంది మరియు ఓపెన్ సాంప్రదాయ సర్జరీ కంటే వేగంగా కోలుకుంటుంది. లాపరోస్కోపీని పరీక్ష కోసం ఒక చిన్న కణజాల నమూనాను తీసుకోవడానికి ఉపయోగించవచ్చు బయాప్సీ అపెండిక్స్ అపెండెక్టమీలేదా పిత్తాశయం కోలిసిస్టెక్టమీవంటి అవయవాలను తొలగించడానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు.ప్రజలకు మెరుగైన సేవాలాందించడం మా లక్ష్యం చాలా మంది ఏదో ఒక అనారోగ్య కారణాలతో హాస్పటల్ కి వస్తూనే ఉంటారు వారి సమస్యలు స్వయంగా తెలుసుకొని మెరుగైన వైద్యం అందిస్తే నే వారికీ ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మక్కం ఏర్పడుతుంది చాలా వరకు ప్రజలు ప్రైవేయిట్ హాస్పటల్ కి వెళ్తుంటారు ప్రైవేయిట్ కి దిటుగా సర్జరీలు నార్మల్ డెలివరీలు చేయడానికి ప్రభుత్వ హాస్పటల్ లు ముందున్నాయిని ప్రజల గ్రహించి వారి సౌకర్యర్థం ప్రభుత్వ హాస్పటల్ లు ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## ఆధర్మంపై ధర్మాన్ని గెలిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్'ను సన్మానించిన జిల్లా ఎస్పీ

### - మహిళలు, మైనర్ అమ్మాయిలపై అత్యాచారాలు ఆగాలి అంటే నిందులకు శిక్ష పడాల్సిందే- ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.శ్రీనివాసచారి

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 02 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నేరస్తునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష 25 వేలు జరిమానా విధించడంలోనే కాక జిల్లాలోని వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్ష పడడంలో కృషిచేసిన ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.శ్రీనివాసచారిని, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యంను శుక్రవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనాదిగా అధర్మం పైన ధర్మమే గెలుస్తుంది కాబట్టి నిజాన్ని గెలిపించే బాధ్యత ప్రభుత్వ న్యాయవాదులపై ఉంటుందని ఎస్పీ గుర్తు చేశారు. పోలీసు న్యాయవ్యవస్థలో బాగా పనిచేసిన అధికారులను తప్పక గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వ పరంగా బాధితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్'లు అండగా ఉండి వారి తరుపున వాదనలు వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే ఉత్సాహంతో జిల్లాలో బాగా కష్టపడి పనిచేసి నేరస్తులకు శిక్ష పడేవిధంగా చూడాలని తెలిపారు. వీరిని



ఆదర్శంగా తీసుకుని మిగతా జిల్లాలోని పోలీసులు ఇంకా బాగా పనిచేసి జిల్లా న్యాయస్థానానికి, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్, గోపాల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల నైపుణ్యాలను పెంచేందుకు ఫైరింగ్ రేంజ్ - జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నార్సింగి మే 02 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ ఫైరింగ్ రేంజ్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైరింగ్ రేంజ్ సభా స్థలానికి చేరుకున్న ఐజి కి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కి జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పుష్ప గుచ్ఛమిచ్చి పోలీస్ పరేడ్ గౌరవ వందన్నతో ఘనంగా స్వాగతం పలకగా ఐజి కలెక్టర్ లు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి,ప్రాక్టీస్ గ్రౌండ్ లో బుల్లెట్లు ఫైర్ చేసి ఫైరింగ్ రేంజ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పోలీస్ సిబ్బంది ఫైరింగ్ చేయుటకు సిద్దిపేట జిల్లా రాజగోపాల్ పేట్, సంగారెడ్డి జిల్లా ఫైరింగ్ రేంజ్ కు వెళ్లాల్సి వచ్చేదని,మెదక్ పోలీసులకు ఉపయుక్తంగా ఉండేందుకు నార్సింగి ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధతో భూమి కేటాయించినందుకు కలెక్టర్ రాహుల్ రాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నార్సింగి ఫైరింగ్ రేంజ్ స్థలం రాళ్ళు రప్పల తో ఉన్న దానిని శ్రమించి ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దినందుకు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,ఏ.ఆర్ డీఎస్పీ రంగ నాయక్, తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ లకు అభినందించారు. పోలీస్ వ్యవస్థ ఉన్నంత వరకు ఈ ఫైరింగ్ రేంజ్ ఉపయోగంలో ఉంటుందని,ఉద్యోగ



విరమణ సమయం దగ్గర పడుతున్నా ఎనలేని పట్టుదల తో తన ఉద్యోగ కాలంలో పోలీస్ వ్యవస్థ కు చిరకాలం ఉపయుక్తంగా ఉండే ఫైరింగ్ రేంజ్ కోసం శ్రమించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ఫైరింగ్ రేంజ్ లో రేంజ్ డిసిప్లిన్ పాటించాలని ప్రజా సేవకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు తమ ఆయుధ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవలని సూచించారు. స్థానిక తహశీల్దార్ షేక్ కరీం మల్టీ జోన్ చంద్రశేఖర్ రెడ్డి కి పుష్పగుచ్ఛము అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్,8 సర్కిళ్ల సీఐలు,21 ఎస్ఐ,స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్వేయర్ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో లే అవుట్ కమిటీ సమావేశం

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 02 తెలంగాణ పత్రిక: కొత్తగా ఏర్పాటు చేసే లే అవుట్ లలో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని నిబంధనలు పాటిస్తేనే కమిటీ ద్వారా ఆమోదం పొందుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన లే అవుట్ లను దస్తావేజులు, గూగుల్ ఎర్త్ మ్యాపింగ్ ద్వారా పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న లే అవుట్ లను ఆమోదించారు. ఇరిగేషన్ కెనాల్, ముంపు, నాలా సమస్యలు లేకుండా నిబంధనల ప్రకారం రోడ్లు, ఖాళీ స్థలం, పార్కింగ్ ఉన్న లే అవుట్ లను మాత్రమే కమిటీ ద్వారా ఆమోదించడం జరుగుతుందన్నారు. రోడ్లు,10 శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున రిజిస్టర్ చేయాల్సి ఉంటుందని, అదేవిధంగా రోడ్లు, డ్రైన్, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఒక్కో లే అవుట్ ను గూగుల్ మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి ఇరిగేషన్, మున్సిపల్ అధికారి, రోడ్లు భవనాల ఇంజనీరు, టౌన్ ప్లానింగ్ అధికారుల అభిప్రాయం అభ్యంతరాలు తెలుసుకొని కమిటి ఆమోదించడం లేదా తిరస్కరించడం జరిగింది. కమిటీ ముందు మొత్తం ( 6) లే అవుట్'లు పరిశీలనకు రాగా ఇందులో నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉన్న (4) లే అవుట్ లు ఆమోదించడం జరిగింది. మిగిలిన (2) పెండింగ్'లో పెట్టినట్టు కలెక్టర్ తెలిపారు. నిబంధనలు పూర్తి చేయగానే పెండింగ్ లో ఉన్న వాటిని సైతం కమిటీ ద్వారా ఆమోదించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఇరిగేషన్ ఇంజనీర్లు, డి. ఈ ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్లు, టి. పి. ఒ లు, లే అవుట్ యజమానులు, ప్లానర్ లు తదితరులు పాల్గొన్నారు.



## బీభత్సం సృష్టించిన గాలి... ధ్వంసమైన షెడ్డు నిర్మాణం





కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( మార్చి 02 ) భీకరంగా వీచిన గాలికి కమలాపూర్ మండలం అల్లకల్లోలమైంది.పూర్తి వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి వచ్చిన భీకరమైన గాలులకు కమలాపూర్ మండల వ్యాప్తంగా ఇండ్లు, పంట పొలాలు, పండ్ల తోటలు దారుణంగా ధ్వంసమవడం తో తీవ్ర స్థాయి లో నష్టం జరిగింది. కమలాపూర్ మండల పరిధిలోని మాదన్నపేట గ్రామానికి చెందిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ గుండపు చరణ్ పటేల్ పీఎంఈ జీపి పథకం లో భాగంగా సుమారు 15 లక్షల రూపాయలతో షెడ్డు నిర్మించారు. అయితే నిన్న వీచిన తీవ్రమైన గాలికి ఆ షెడ్డు పూర్తిగా ధ్వంసం కావడం వల్ల భారీగా నష్టం జరిగింది. దీని వల్ల చరణ్ పటేల్ కి ఆర్థికంగా నష్టం జరగడం తో బాధితుడు తనకి ప్రభుత్వం సహాయం అందించాలని ప్రభుత్వ అధికారులు తన షెడ్డు ని పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి తనకి తగిన ఆర్థిక న్యాయం జరిగేలా చూడాలని చరణ్ పటేల్ ఈ సందర్భంగా అధికారులను కోరుతున్నాడు.

## రోడ్లపై పశువులను వదిలే యజమానులపై కేసులు నమోదు.

### ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 02:ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ వద్ద జరిగిన బస్సు లారీ ఆటో ప్రమాదంలో నిర్లక్ష్యంగా రోడ్డుపై పశువులను వదిలిన యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యజమానుల పట్ల తీవ్రంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ జంతువులు వాహన ప్రమాదాలకు కారణమవుతాయి, ఆస్తికి నష్టం కలిగిస్తాయి మరియు ట్రాఫిక్ను అడ్డుకుంటాయి, ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి అని తెలిపారు. కోకస్ మన్నూర్ వద్ద జరిగిన ప్రమాదంలో పశువుల యజమాని రావు సబ్ షిండే ముక్రా కె గ్రామానికి చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 13 మందికి గాయాలైనయని ఒక మహిళ చనిపోవడం జరిగిందని తెలిపారు. పశువుల యజమానులు తమ జంతువులను సరిగ్గా భద్రపరచాలని అలాగే రోడ్ల దగ్గర నిర్లక్ష్యంగా వదిలివేయవద్దని తెలిపారు. పాటించకపోతే జరిమానాలు, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిల ప్రతిభ

మఠంపల్లి: మే 2 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి ఉత్తీర్ణత లో సిహెచ్ స్వాతి 509 /600 , పి. సింధు 491/600 మార్కులు సాధించారు. వీరు 6 వ తరగతి నుండి పదవ తరగతి వరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యనభ్యసించారు. విద్యార్థినీలను సిహెచ్. స్వాతి, పి సింధులను పాఠశాల ప్రిన్సిపాల్ ఓగ్గు విజయ కుమారి అభినందించారు. వారితోపాటు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ ప్రవేశ పరీక్షల నిర్వహణపై

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి, సి.ఎస్




ఏటూరునాగారం(ములుగు) మే2 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ యు.జి. ప్రవేశ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, భవిష్యత్తులో జరిగే రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ సదస్సులలో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ క్రింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి తెలిపారు. పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొనుటకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన లబ్ధిదారుల జాబితాను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చెక్ లిస్ట్ రూపొందించుకొని అర్హులైన తుది జాబితాను తయారు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక లబ్ధిదారులకు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న ఇళ్లకు ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాలని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతి రోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద వార్తాపత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజై%శీ%డర్ లు జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి దరఖాస్తుదారుల సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్. తెలిపారు. నీట్ యూ.జి. ప్రవేశ పరీక్షలపై సి.ఎస్. మాట్లాడుతూ, గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, ఏర్పాట్లలో ఎక్కడా లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే సకాలంలో చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 9 రెవెన్యూ గ్రామాల నుంచి 4555 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1593 సాదా బైనమా దరఖాస్తులు వచ్చాయని, కొత్త పాస్ బుక్కుల కు 1701 దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. పొజిషన్ లో ఉండి లింక్ డాక్యుమెంట్ ఉంటే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 273 దరఖాస్తులలో సర్వే నెంబర్, విస్తీర్ణం తప్పు దరఖాస్తులు అధికంగా ఉన్నాయని, వీటిలో ఇప్పటి వరకు 203 దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని అన్నారు. అసైన్డ్ భూములు సమస్యలు 441 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. వెంకటాపూర్ మండలంలో 03 బృందాలతో 18 మంది ఎంక్వైరీ ఆఫీసర్స్ తో భూ సర్వే కు ప్రణాళిక సిద్ధం చేశామని, 20 రోజుల వ్యవధిలో సర్వే చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల నుంచి సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, హౌసింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు , తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటాని

# క్షేరభిషేకం చేసిన బీజేపీ నాయకులు

గంగాధర మే 2 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది అని బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో, జనాభా లెక్కలతో పాటు కులగణనను చేపట్టాలని తీర్మానం చేసారు అని అన్నారు. 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ చేయలేని కులగణనను దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోదీ నేతృత్వంలో సాధ్యమవుతోంది అని తెలిపారు. తెలంగాణ, కర్ణాటకల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన తప్పుల తడకగా మారిందని, మళ్లీ లెక్కిస్తామని చెప్పినప్పటికీ, వారు దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించారని విమర్శలు వచ్చాయి. అధికారం కోల్పోయిన తర్వాత విమర్శలకే పరిమితమైపోయారు. ఇదే సమయంలో మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు అన్ని కులాల ప్రజలు స్వాగతిస్తున్నారు. ఈ కులగణన 'సమ్మిళిత వృద్ధి'కి బలం చేకూరుస్తుందని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబర్‌లో జనాభా, కులగణనను ప్రారంభించి, రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా



పెట్టుకుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తుం. నారాయణ, సర్వ్ శ్రీను, శ్రీపతి రాజేంద్ర ప్రసాద్, బొమ్మకంటి రాజిరెడ్డి, గుండెల్లి మల్లేశం, వొడ్నాల రాజు, బైరి ప్రభాకర్ రెడ్డి, తాళ్ల రాజశేఖర్, దయ్యాల ప్రణయ్, ఆకుల మనోహర్, గాలి పెల్లి శ్రీనివాస్, చిందం ఆంజనేయులు, పెరుక శంకర్, కట్ల శ్రీనివాస్, గరిగంటి సుమన్, శంకర్, పొన్నం శ్రవణ్, బూత్ అధ్యక్షులు కడపల తిరుపతి, ముదాం అనిల్, వోజ్జ సందీప్, వెంకటస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

### - జిల్లాలో (1) పరీక్షా కేంద్రంలో పరీక్ష రాయనున్న 240 అభ్యర్థులు .-పరీక్ష సమయం మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు- పరీక్ష కేంద్రాలలోనికి అనుమతి ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:30 వరకు- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్, జిల్లా మే 02 (తెలంగాణ పత్రిక) ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. పోలీస్, విద్య, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, పోస్టల్, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ, చేయనున్న ఏర్పాట్లు, భద్రత, తదితర అంశాలను గురించి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన జరిగే నీట్ పరీక్ష జిల్లాలో (1) పరీక్షా కేంద్రంను కేటాయించడం జరిగిందని, పరీక్షను 240 మంది అభ్యర్థులు రాయనున్నారని అన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 అనుమతిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కోరారు. 1:30 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని, ఆ తరువాత పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరని పేర్కొన్నారు. ఈ పరీక్ష 4వ తేదీన (ఆదివారం)మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00గంటల వరకూ జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ హాజరు, పరీక్షా కేంద్రాల



వద్ద పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకొంటున్నట్లు. పరీక్ష రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తమ వెంట తీసుకురావద్దన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో లేటెస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని, అదనంగా మరొక ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా అభ్యర్థులు లేటెస్ట్ ఫోటో ఉన్న ఐడి ప్రూఫ్ లను తెచ్చుకోవాలని కలెక్టర్ కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షం లో ఉన్న ఎల్లప్పుడూ బాధితుల పక్షంలో ఉంటుంది - ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నార్సింగి మే 02 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పైతర అంజయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. మరణించిన కార్యకర్తకు పార్టీ సభ్యత్వం బీమా చెక్కును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి భార్య శాంతమ్మకు రెండు లక్షల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అంజయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. అంజయ్య మరణించినా పార్టీ ఆయన కుటుంబానికి అండగా నిలిచిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు,ప్రజలకు ఎల్లప్పుడూ తొడుంటుందని అన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షం లో ఉన్న ఎల్లప్పుడూ బాధితుల పక్షంలో నిలిచే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే, మంజూరుకు కృషి చేసిన మండల నాయకులకు శాంతమ్మ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఆత్మకూరు వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక మే 2 వారంతా అమరచింత జిల్లా పరిషత్ హై స్కూల్లో 2004-05 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు ఈ సమ్మేళనానికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించారు ఆత్మీయ సమ్మేళనంలో ఆనాటి మధుర జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఆత్మీయ సమ్మేళన కోసం పాఠశాలకు చేరుకున్నారు పూర్వ విద్యార్థులు వ్యక్తిగతంగా తమను పరిచయం చేసుకొని ఏ ఏ హెూదాలో ఉన్నారో తోటి విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు మాత్రమే ఇటువంటి అవకాశం లభిస్తుందని అన్నారు తమతో విద్యార్థులు నేర్చుకొని ఇంతటి స్థాయిలో ఉన్న విద్యార్థులను చూసి తమ గర్విస్తున్నామని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరు కలిసి గ్రూప్ ఫోటో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు విశ్రాంత ఉపాధ్యాయులు ఎంఈఓ భాస్కర్ సింగ్ హెచ్ఎం లింగన్న సుదర్శన్ పీఈటి చంద్రశేఖర్ చెన్నారెడ్డి రియాజుద్దీన్ రాజేంద్రప్రసాద్ మహేశ్వర సుదర్శన్ రెడ్డి కవిత మేడం పూర్వ విద్యార్థులు సురేష్ రఘురామిరెడ్డి విజయ ఇంతియాజ్ ,బాబు రెడ్డి, సునీల్, సురేష్, కృష్ణ నాయక్, తో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ పిలుపుమేరకు జై బాపు జై భీమ్, జై సమ్మిదాన్, ర్యాలీ నిర్వహణ

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో ఎమ్మెల్యే ఆదేశానుసారం మండల కమిటీ సభ్యుల సమక్షంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా పిలుపుమేరకు కాంగ్రెస్ చేపట్టిన జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా ర్యాలీ నిర్వహించి మాత్మ గాంధీ ,అంబేద్కర్ విగ్రహాలకు,పూలమాలవేసి అరూరు గ్రామంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,,మార్కెట్ చైర్మన్ భీమ్ నాయక్ మాజీ వలిగొండ ఎంపీపీ చిట్టిడి జనార్దన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాసు, వలిగొండ మండలఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనుక చారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త




లు, రవి. కుమార,మాజీ సర్పంచ్ జినుకల దానయ్య,, మాజీ సర్పంచచెమ్మయ్య, ఆరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాలశంకర్, మరియు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్,మరియు పిట్టల సుధాకర్,, రేఖ మచ్చ గిరి, ఎర్ర సాయి గౌడ్, ఆవుల అంజయ్య,ఆవుల సత్యనారాయణ, పోలేపాక రమేష్, మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్ర ఫలితమే,బిజెపి పార్టీ కుల గణన నిర్ణయం రాహుల్ గాంధీ సంకల్ప ఫలితమే... బిజెపి కుల గణన నిర్ణయం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఈ తాప రాములు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో. మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే, అతని సంకల్పమే దేశంలో జన గణన తో పాటు కుల గణన చేయాలని,భారత్ జూడో యాత్రలో సందర్భంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు గ్రామాల్లో వివిధ కులాల గురించి కూలంకషంగా పరిశీలన జరిపారని అన్నారు, ఈ అంశాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని భారతదేశంలో కుల గణన అత్యంత ఆవశ్యకమని గుర్తించి తన సంకల్పాన్ని ప్రకటించారన్నారు. జన గణనతోపాటు కుల గణన జరుగుతే ఎవరి వాటా ఎంత ఉందో స్పష్టమవుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన తో తెలంగాణలో కుల గణన చేపట్టి విజయవంతమయ్యారని వివరించారు. అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసి పార్లమెంట్లో సైతం దీనిని ఆమోదించాలని కేంద్రానికి పంపినట్టు తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను, బీసీ సంఘాలను కూడగట్టి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిని గమనించిన బిజెపి ప్రభుత్వం కుల గణన విషయాన్ని పక్కన పెడితే ప్రజలు ఊరుకోరనీ,



తమ పరిస్థితి ఘోరంగా ఉంటుందని భావించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు జన గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చేసినందుకు బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. జన గణనలో కుల గణన చేస్తామని చెప్పామని దాన్ని చేసి చూపించామని అన్నారు. దీనికి ప్రధాన కారకులైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 02 ఆలేరు మండలం శారాజిపేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం భాగంగా వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడలను ముఖ్య అతిథులుగా జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ్,ఆలేరు ఎస్సై రజనీకర్ ప్రారంభించి మాట్లాడుతూ క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్ తో ఉజ్వల భవిష్యత్తు ఉందని క్రీడాకారులు శ్రద్ధతో జ్యోతిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కిష్టయ్య,మాజీ ఎంపిటిసి రచ్చ రాంనరసయ్య,కంటి నాగరాజు ప్రొఫెషనల్ ఎస్సై ఉపేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్,సంజీవరెడ్డి, రాజేశ్వరరావు,దయాకర్ శేఖర్ ఏఎన్ఎం అనూజ తదితరులు పాల్గొన్నారు.



# కిక్కు కోసం కల్లులో అల్ప్రాజోలం.. కొకైన్ కంటే ప్రమాదం అంటున్న నిపుణులు

- జిల్లా అధికారి నేరుగా గ్రామాలలో అవగాహన సదస్సులు పెట్టిన ఫలితం శూన్యమే
- మామూళ్ళ మత్తులో పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- వ్యాపారులకు ముందస్తు సమాచారమిస్తూ ఉత్తుత్తి తనిఖీలు
- కల్లు అంత కల్తీయే

కామారెడ్డి, మే 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు మాఫియా విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా కల్తీకల్లు విక్రయాలు జోరుగా కొనసాగిస్తున్నాయి. అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో పేద ప్రజలు కల్తీ కల్లు సేవించి ప్రాణాలు కోల్పోతున్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గ ము పరిధిలోని ప్రతి పల్లెలోప్రతిరోజు కల్తీ కల్లు విక్రయాలను జోరుగా సాగిస్తున్నారు.దీంతో పాటు ఎల్లారెడ్డి ఎక్సైజ్ సిఐ పరిధిలోని మండలాల్లో కూడా వారాంతపు సంతలు జరుగుతున్నాయి. మండల కేంద్రంలో ఎక్సైజ్ అధికారుల అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా కల్లు దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నా అధికారులు వారిచ్చే మామూళ్ళ మత్తులో జోగుతూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మామూలు రోజుల్లో నాలుగైదు దుకాణాల్లోనే కల్లును విక్రయిస్తున్నారని అదే ఆదివారం అయితే అనుమతులు లేకుండానే ఇష్టమున్న స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. నూతనంగా ఓ కల్లు దుకాణం ఏర్పాటయింది. అలా ఒక్క ఎల్లారెడ్డి మండల కేంద్రంలోనే కాకుండాఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ పరిధిలో ఉన్న ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట మండలాల్లోనూ వారాం తపు సంతలు జరుగుతాయని, ఆ ప్రాంతాల్లో కూడా సంతలలో విచ్చలవిడిగా కల్లు దుకాణాలు వెలుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.వారాంతపు సంతలు వచ్చాయంటే కల్లు విక్రయదారులకు వ్యాపారాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరజిల్లుతున్నాయని ప్రజలు అరోపించారు. సంత ఈరోజు ఉందనగా రాత్రివేళల్లో కల్లును తయారు చేస్తూ ఉదయం లేవగానే ఆటోలలో సంతల ప్రాంతానికి తరలిస్తున్నారు. సమయానికి మంచినీళ్ళు దొరకక పోవచ్చుకాని కల్లు మాత్రం అడుగు అడుగునా దొరుకుతుందని దారినపోయే వారు పేర్కొనడం గమనార్హం. దుకాణాల ముందు నుండే అధికారులు రాకపోకలు సాగి స్తున్నా అవి మాత్రం కనిపించడం లేదు. వ్యాపారాన్ని బట్టి మామూళ్ళు ఇస్తుంటామని, వారికి మేమెందుకు భయపడాలని కొందరు కల్లు విక్రయ దారులు బహిరంగంగా పేర్కొనడం గమనార్హం. ఎక్సైజ్ పరిధిలో ఉన్న ప్రతి మండలంలోని కొన్నిగ్రామాలకు చెందిన కొందురు వ్యాపారులు అధికారుల కనుసైగల్లో ఉంటున్నట్లు తెలిసింది. ఒకవేళ ఏ ప్రాంతానికైనా తనిఖీల కోసం వెళ్లినా కొందరు సిబ్బంది ముందుగానే ఎక్కడికి వస్తున్నామనే విషయాలను కొందరు వాప్యారస్తులకు సమాచారం ఇస్తున్నారని, వారు ముందు జాగ్రత చర్యగా ఉంటున్నట్లు తెలిసింది. వచ్చామా.. వెళ్లామా అనే ధోరిణిలో అధికారులు వ్యవహరిస్తుండటం విడ్డూరంగా ఉందని కొందరు విమర్శిస్తుండటం చూస్తుంటే వారి ఉద్యోగ నిర్వహణ ఎలా ఉందనేది ఇట్టే అర్థమవుతువుంది. కామారెడ్డి జిల్లాలో ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం పరిధిలో (05) మండలాలు దోమకొండ, భిక్కనూర్, రాజంపేట, తాడువాయి, బిబిపేట మండలాలు ఉన్నాయి. ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం ఉన్న మండల కేంద్రంలోని మూడు లైన్స్ దుకాణాలు ఉండగా ఎనిమిది కల్లు షాపుల ద్వారా కల్తీ కల్లు విక్రయాలు కొనసాగుతున్నాయి. (06) అనుమతి లేని లైసెన్స్ దుకాణాల ద్వారా కల్లు విక్రయాలు కొనసాగుతుంటే, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం సిబ్బంది ఏం చేస్తున్నట్లు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం ఉన్న గ్రామంలోని ఈ పరిస్థితి ఉంటే ఎక్సైజ్ కార్యాలయం లేని



మిగతా గ్రామాల్లో పరిస్థితి ఇంకా ఏ విధంగా ఉంటుందోనని వారు ప్రశ్నిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు అన్ని రకాలుగా విఫలమైనట్లేనని ప్రజలు, యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిపోల వద్ద ప్యూర్ కల్లు పేరా మత్తు మందు కలిపిన కల్లును అధిక ధరలకు విక్రయిస్తూ నిరుపేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ ప్యూర్ కల్లు దుకాణాలను ఎక్సైజ్ అధికారులు పూర్తిగా తనిఖీ చేసి శాంపిల్ సేకరించాలని వారి డిమాండ్ చేస్తున్నారు. ఒక మండల కేంద్రంలోని విచ్చలవిడిగా అనుమతులు లేని కల్తీ కల్లు షాపులు అమ్మకాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం పట్టిస్తాత్మకంగా చేపట్టిన కల్తీ కళ్ళు నివారణ చర్యలకు అధికారులు పూర్తి పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువత జీవితాలు మత్తు తో నాశనం కాకూడదని ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఎక్సైజ్ అధికారులు నిరుకార్చే విధంగా అడుగులు వేస్తున్నారు. యువత అవగాహన కొరకు వేసిన పోస్టర్లు ఎక్కడ కనిపించకపోవడం ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరుకు నిదర్శనం.కల్తీ కల్లు విక్రయాలు మత్తు పదార్థాల విక్రయాలు అరికట్టాలని ప్రభుత్వము టోల్ ఫ్రీ నెంబర్ 1908 ప్రవేశపెట్టినప్పటికి ఎక్కడ పబ్లిక్ లో కనిపించక పోవడం ,ఎవరికి తెలియక పోవడం అతికించిన పోస్టర్ లను చించి వేయడం ఇదంతాఎక్సైజ్ అధికారుల తెలిసినప్పటికిని కల్తీ కల్లు అవగాహన పోస్టర్ చించేసినా వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడం ఎక్సైజ్ అధికారుల పనితీరుకు నిదర్శనం.

## బెల్టు దుకాణాల ఊసెత్తని అధికారులు...

కల్లు విక్రయాలది ఇలా ఉంటే బెల్టుషాపుల విక్రయదారులది మరోరకంగా ఉంది. ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట గాంధారి ఎక్సైజ్ సిఐ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో సుమారుగా 60 కు మించి బెల్టు దుకాణాలున్నట్లు తెలిసింది. వీరి నుండి అధికారులు ప్రతినెలా మామూళ్లు వసూలు చేస్తూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజలనుండి వినిపిస్తున్నాయి. ఇప్పడికైనా అధికారులు స్పందించి అనుమతులు లేకుండా వెలుస్తున్న కల్లు దుకాణాలు, బెల్టు దుకాణాలను నియంత్రించి తమ కుటుంబ యజమానుల ప్రాణాలను కాపాడాలని జిల్లాలోని ప్రజలు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఇలాంటి ఆగడాలా ఆశలు కూడా గాల్లో కలిసి పోతాయేమో తెలియదు గాని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్తీ కల్లు తొలగించాలని చాలా సందర్భాల్లో తెలియజేశారు. కానీ రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో కల్తీకల్లు విక్రయాల్లో ఉన్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కల్లు డిపోలు అక్రమ కల్లు దుకాణాలు కామారెడ్డి జిల్లా లోనే ఉండడం గమనార్హం

## బడా బాబులు రాజకీయ నాయకుల అండదండలే కారణం....

ఆయా మండలాల్లో కొందరు బడాబాబులు సిండికేట్ గా ఏర్పడి ప్రాంతంగా ప్రాంతాన్ని బట్టి మధ్యతరగతి కుటుంబం జేబులు కాజేస్తున్నారు. గత ప్రభుత్వం లో అధికారుల నిర్లక్ష్యంతో పాటు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో సాఫీగా సాగిన అక్రమ కల్లు మాఫియా వ్యవస్థ ప్రస్తుతం లో కూడా కొత్త రూపు



దాల్చింది. ఇంకేముంది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఆయా మండలాల్లో యదేచ్ఛగా కల్తీ కల్లు విక్రయాల షాపుల సంఖ్య మరింతగా పెరిగింది. తప్ప మార్పు ఏమి కనిపించడం లేదు. ఈ సిండికేట్ ముఠా టార్గెట్ చేసుకొని చిన్న పిల్లలు సైతం ,ఆడవారికి సైతం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నారు 21 సంవత్సరాలు లోపు వ్యక్తులకు కల్లు విక్రయించబడదంటూనే అక్రమ కల్తీకల్లు షాపుల ద్వారా అక్రమ అమ్మకాలు జరుగుతుండడం విశేషం.

## విరివిగా కల్తీ కల్లు అమ్మకాలు...

కామారెడ్డి జిల్లా లోని మండల కేంద్రాల తో పాటు గ్రామాలలో కూడా కనీసం కూరగాయల దుకాణం మొదలుకొని బట్టల షాపుల వరకు నిత్యవసర సరుకులు అమ్మినట్లు ఆయా గ్రామాలు, మండలాల్లో ఈ కల్తీకల్లుని అమ్ముతుంటారు. విరివిగా లభించే ఈ అక్రమ కల్తీ కల్లు షాపుల ద్వారా ఈ కల్తీ కల్లు ద్వారానే ముఖం కడుక్కోవడం, పని పాటలు మాని అనేక కుటుంబాలు ఆర్థిక భారంతో రోడ్డున పడుతున్న సంఘటనలు ఆయా మండలాల్లో మనకు కనిపిస్తూనే ఉంటాయి. కల్తీ కల్లుకు బానిసై విద్య మానేసి, తమ ఆరోగ్యాలను చక్కటి భవిష్యత్తును తెలిసి తెలియక చిద్రం చేసుకుంటున్నారు.

## అధికారుల పట్టింపేది...

నేటి బాలలే రేపటి పౌరులు అనే కంటే నేటి బాలలే రేపటి కల్తీ కల్లు ప్రియులు అన్న విధంగా మన తెలంగాణ రాష్ట్రం మారక ముందే చోద్యం చూస్తున్న అధికారులకు తమ విధులు బాధ్యతను విధిగా గుర్తుచేసే చేస్తే సరి అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు బలహీనపడి పైన సందర్భాల్లో గత ప్రభుత్వ కాలంలో చూశాం కానీ ఇప్పటి ప్రభుత్వ కాలంలో ఇలాంటి విధానాలకు తావియ్యకుండా అధికారులను మేల్కొల్పడమే తమ బాధ్యతలను గుర్తు చేయడమే చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పట్టింపు లేని అధికారుల కారణంగా కల్తీకల్లు ప్రియుల జేబులు ఖాళీ కావడమే గాక వారి కుటుంబాలు రోడ్డున పడవడమే కాక చిన్నపిల్లలు ఆడవాళ్లు అని తేడా లేకుండా ఆయా మండలాల్లోనే ప్రజలు వారు బ్రతుకులు చిద్రమవుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ అక్రమ కల్తీకల్లు షాపుల ద్వారా విరివిగా లభించే ఈ కల్తీ కల్లు మాఫియా దాహానికి చాటుమాటున ఆడవాళ్లు కూడా కల్తీకల్లుకు బానిసలు ఐ సంసారాలు వీడి బాధ్యతలు మరుస్తున్న సందర్భాలు మనకు కళ్ళముందు ఎన్నో ఎదురవుతూనే ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ ,బిచ్కుంద ,ఎల్లారెడ్డి కామారెడ్డి, నియోజకవర్గాలలోనీ పలు మండలాల్లో ప్రజలు ఈ విధమైన కల్తీ కల్లు మాఫియా దాహానికి ఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. బాన్సువాడ డివిజన్ లో కల్తీ కళ్ళు సేవించి 90 మంది పైగా ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ ప్రాణాపాయం నుంచి బయటపడ్డ విషయం అందరికీ తెలిసిందే, కామారెడ్డి జిల్లాలో వంద మందికి పైగా కల్తీకల్లుతో అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చేరిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిస్తుంది. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి సైతం కామారెడ్డి జిల్లా కల్తీకల్లు పై సమీక్ష నిర్వహించడం విధితమే. సీఎం కల్తీకల్లు విషయంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినప్పటికీ కల్తీ కళ్ళు మాఫియా లో మాత్రం ఎలాంటి మార్పు చేర్పులు కనబడడం లేదు గ్రామాల్లో సూర్యాస్తయం అనంతరం అనుమతులు లేని అక్రమ కల్తీకల్లు విక్రయ దుకాణాల ద్వారా కల్తీ కల్లు ఏరులై పారుతోంది. కల్తీ కళ్ళు అనుమతులు లేని షాపుల ద్వారా ఉదయం అమ్మకుండా సాయంత్రం అధికారుల అండదండతో అమ్మకాలు కొనసాగిస్తున్నారు, అనుమతులు లేని షాపులు గుర్తించినప్పటికిని కల్తీకల్లు విక్రయాలు ఆపలేకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం. అనుమతులు ఉన్న షాపులలో ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మకాలు కొనసాగిస్తున్నారు, అనుమతులు లేని దుకాణాల ద్వారా కల్తీకలను సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత యదేచ్ఛగా విచ్చలవిడిగా కొనసాగుతున్నారు. అనుమతులు లేకుండా కల్లు విక్రయ దుకాణాలు ద్వారా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నష్టం చేకూరడంలో అధికారుల పాత్ర కీలకం అని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.

## కిక్కు కోసం కల్లులో అల్ప్రాజోలం.. కొకైన్ కంటే ప్రమాదం అంటున్న నిపుణులు...

కల్తీ కల్లు తయారీ కోసం డేంజరస్ డ్రగ్ అయిన అల్ప్రాజోలం వాడుతున్నట్లు యాంటీ నార్కోటిక్ బ్యూరో(ఎన్ఏబీ) గుర్తించింది. అల్ప్రాజోలం కలిపిన కల్లు వల్ల వేలాది మంది క్రమంగా మృత్యువాత పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్ఏబీ దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. అల్ప్రాజోలం రాష్ట్రానికి ఎక్కడి నుంచి వస్తుంది? ఎవరు సరఫరా చేస్తున్నారు? అనే విషయాలపై ఫోకస్ పెట్టేందుకు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, ఎక్సయిజ్ శాఖలతో సమన్వయాన్ని ఏర్పరచుకుంటున్నారు.

## గంజాయి తర్వాత ఇదే...

రాష్ట్రంలో గంజాయి తర్వాత అల్ప్రాజోలం వాడకమే అధికమని అధికారులు చెబుతున్నారు. గడచిన రెండేళ్లలో 293 కిలోల అల్ప్రాజోలంను అధికారులు స్వాధీనం చేసుకున్నారంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వేర్వేరు మార్గాల్లో రాష్ట్రానికి చేరుతున్న ఆల్ఫ్రాజోలెంను ప్రధానంగా కల్తీ కల్లు తయారీలో ఉపయోగిస్తున్నారు. సాధారణంగా దీనిని నిద్రలేమి, యాంగ్జయిటీ సమస్యలతో బాధపడుతున్న వారికి మెడిసిన్‌గా ఉపయోగిస్తారు. ఒక రోగికి ఒకసారి 0.25 గ్రాముల డోసును మాత్రమే ఇస్తారు. దీనికి కారణం అల్ప్రాజోలం అత్యంత ప్రమాదకరమైన డ్రగ్‌కావటమే. ఎక్కువ మత్తు కోసం....కల్లు ఎక్కువ కిక్ ఎక్కేందుకు విక్రయదారులు అల్ప్రాజోలంను వినియోగిస్తున్నారని తెలంగాణ ఎన్ఏబీ చీఫ్ సందీప్ శాండిల్య చెప్పారు. పదేళ్ల క్రితం వరకు కల్తీ కల్లు కోసం డైజోఫాం, క్లోరల్ హైడ్రేట్‌లను వాడేవారన్నారు. ప్రస్తుతం వీటితో పోలిస్తే వెయ్యి రెట్లు మత్తు కలిగించే అల్ప్రాజోలం వాడుతున్నారు. దీని ధర 10 గ్రాములకు రూ.10 లక్షల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ పరిమాణంతో కనీసం 30 వేల సీసాల కల్లును తయారు చేస్తున్నారు. ఒక్కో సీసా రూ.50 ఉండగా.. సుమారు రూ.13.50 లక్షలు వ్యాపారులు సంపాదిస్తున్నారు. ఇటీవల ఎన్ఏబీ అధికారులు హైదరాబాద్‌లో దాడులు జరపగా 66 కాంపౌండ్‌లో కల్తీ కల్లు విక్రయిస్తున్నట్టుగా నిర్ధారణ కావడం ఈ దందా ఏ స్థాయిలో జరుగుతోందో స్పష్టం చేస్తోందిముంబయి నుంచి ఎక్కువగా...రాష్ట్రానికి ముంబయి నుంచి ఈ డ్రగ్ వస్తోందని ఎన్ఏబీకి చెందిన ఓ అధికారి తెలిపారు. నగర శివార్లలోనూ తయారవుతోందనే అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ డ్రగ్‌కు ఒకసారి అలవాటు పడితే బానిసలు అవుతారని తెలిపారు. లాక్‌డౌన్ సమయంలో ఈ డ్రగ్ కలిపిన కల్లు దొరక్క చాలా మంది విచిత్రంగా ప్రవర్తించటంతో పాటు కొందరు ఆత్మహత్య చేసుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.సిండికేట్‌కు పొలిటికల్ అండ....ఈ కల్తీ కల్లు సిండికేట్‌కు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయి. అధికారంలో ఉన్న పార్టీల నేతలను తమ వైపుకు తిప్పుకుంటారు. కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు తాగి కొందరు అస్వస్థకు గురై ఆస్పత్రులలో చేరిన విషయం అందరికీ విదితమే.ప్రభుత్వమైనా పట్టించుకోవాలి... నూతన రూపు కల్తీ కల్లు మాఫియా అక్రమ ఆగడాలను అంత మొందించాలని ప్రజలు కోరుతున్నారు. కల్తీ కల్లు విక్రయాలు అరికడి తేనే పేద ప్రజల బ్రతుకులు బాగుపడతాయని తెలిపారు. మేధావులు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం

సత్తుపల్లి, మే 02 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి పట్టణం, ఎమ్ ఆర్ గార్డెన్ లో శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువళ్ళ దుర్గాప్రసాద్, సంస్థగత స్థానిక ఎన్నికల ఖమ్మం జిల్లా పార్లమెంట్ స్థాయి ఇంచార్జ్ నాయిని రాజేంద్ర రెడ్డి, పచ్చిమ వరంగల్ ఎమ్మెల్యే, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బత్తిని శ్రీనివాస్, కో-ఆర్డినేటర్ ఎల్డి ఎమ్ ఆర్సి అనిల్, ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, బివి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ శేఖర్ గౌడ్, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి, కల్లూరు ఎఎంసి వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వనాథ్, ఎన్ ఎస్ యు ఐ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ గౌడ్, సత్తుపల్లి నియోజకవర్గ 5 మండలాల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సభ ప్రారంభం ముందు పహాల్గామ్ తీవ్ర వాదుల దాడిలో మృతి చెందిన వారికీ మౌనం పాటించారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ కిచ్చారెడ్డి వర్ధంతి వేడుకలు

మఠంపల్లి, మే2(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామ మాజీ సర్పంచ్, సింగల్ విండోమాజీ చైర్మన్, నీటి సంఘం చైర్మన్ కీర్తిశేషులు గాయం కిచ్చా రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పెదవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు వారి అభిమానులు శుక్రవారం పెద్ద ఎత్తున పాల్గొని కిచ్చారెడ్డి కి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులంతా గాయం కిచ్చా రెడ్డి ఆశయాలను సర్పంచిగా ఉన్నప్పుడు గ్రామానికి చేసిన అభివృద్ధిని భవిష్యత్తు తరాలకు గుర్తు చేస్తూ వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కిచ్చా రెడ్డి గారి ఆదర్శ భావాలే భవిష్యత్తు తరాలకు ఉన్నత విలువలను అందిస్తాయని పేర్కొన్నారు. అధికారం అంటే దర్పం కాదని అది ఒక బాధ్యతని నీతి నిజాయితీగా ప్రతి పౌరుడి అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని వారు చూపించిన మార్గంలో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కరీం, గ్రామ మాజీ సర్పంచ్ చిలక సీతమ్మ గురువయ్యసూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగిలి మట్టపల్లి యాదవ్

# ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించండి.

- మంత్రి సీతక్కకు మెమొరాండం అందజేసిన ములుగు జిల్లా ఉద్యోగుల జేఏసీ సభ్యులు.

ఏటూరునాగారం(ములుగు) మే2 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఉద్యమ కార్యాచరణలో భాగంగా, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 57 సమస్యల పరిష్కారానికి, ప్రజా ప్రతినిధులకు మెమొరాండం సమర్పించడం లో భాగంగా నేడు ములుగు జిల్లా కేంద్రంలో ములుగు శాసనసభ్యులు మరి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కి ఉద్యోగుల, గజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల మరియు పెన్షనర్ల, వర్కర్స్ సమస్యల పై మెమోరాండం సమర్పించడం జరిగింది.ఉద్యోగుల పెండింగ్ బిల్స్, పెండింగ్ 5 డిఎ లు, పి ఆర్ సీజ్ హెల్త్ కార్డులు, సిపిఎస్ రద్దు, పెన్షనర్ల బకాయిలు, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యూలరైజ్ మొదలగు 57 సమస్యలను చైర్మన్ పోలు రాజు, జేఏసీ సభ్యులు మంత్రి కి క్షుణ్ణంగా వివరించి ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి తో చర్చించి అన్ని రకాల ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత త్వగా పరిష్కరించాలని వారికి విన్నవించడం జరిగింది. ముఖ్యంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను ప్రవేశపెట్టాలని మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలను నిలబెట్టుకోవాలని వారినీ కోరడం జరిగింది.ఈ సందర్భంగా మంత్ర మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తాననీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో లో ఉన్నటువంటి 25 సంఘాల ప్రతినిధులు మరియు కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలపోలు రాజు, టిజిఇజేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవో ములుగు జిల్లా అధ్యక్షులు, మహమ్మద్ సర్వర్ అహ్మద్,



టిటియుఅధ్యక్షులు, ఎస్ ముకుంద రెడ్డి, పి ఆర్. టి యూ తెలంగాణ అధ్యక్షులు, జి ఆదిరెడ్డి, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, కే శ్రీరంగం, జనరల్ సెక్రెటరీ, అన్నవరం రవికాంత్, సి పి ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు, మహమ్మద్ మక్బుల్ పాషా, తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు, బి. అప్పలనాయుడు, టీజీవో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, గుగులోతు రమేష్ ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల అధ్యక్షులు, ఎనగందుల సునీత అంగన్వాడి టీచర్ల సంఘం అధ్యక్షురాలు, రేగా నరేంద్ర కుమార్, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, పిట్టల రవి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు, మేడి చైతన్య టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి, ఇ.సదయ్య, ఇంజనీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, సిహెచ్ భాస్కర్ రెడ్డి, సమగ్ర శిక్షా ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు, ఎం. మధు, రాష్ట్ర కార్యదర్శి,, ఈ ఓదెమ్మ, వసతి గృహ అధికారుల కార్యవర్గ సభ్యులు, వి ఉదయ్ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ, పి చంద్రశేఖర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిఎన్జీవోస్, పి. శ్రీవాణి, జాయింట్ సెక్రెటరీ , ఎం. పరం సింగ్ పబ్లిసిటీ సెక్రటరీ, టి దిలీప్ కుమార్ కార్యవర్గ సభ్యులు టిఎన్జీవోస్, గుణ తేజస్విని దేవి, జాయింట్ సెక్రెటరీ టీఎన్జీవోస్ మహిళా విభాగం, ఎం. రాజేందర్, లక్ష్మీకాంతమ్మ, ఎం.లత, ఏ. సుగుణ మొదలగు వారు ఉన్నారు.

# విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి....




**- ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానంలో మీడియా రంగం, పాత్రికేయులు....**
**- సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం..**
**- తెలంగాణప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నాసత్యనారాయణరెడ్డి.**


కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 2:ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం , లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్టమొదటి కమ్యూనికేటర్ , దివ్య జర్నలిస్ట్ నారద మహర్షి యేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడుగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం , పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధత తో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు. సత్యం, కచ్చితత్వం, నిస్పాక్షికత అనేవి జర్నలిజం నీతికి మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ఆ దిశలో సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయ రంగాన్ని సేవా మార్గంగా ఎంచుకొని తమ రచనలు, వ్యాఖ్యానాల ద్వారా ప్రజల్లో , సమాజంలో చైతన్యం కోసం నిత్యం కృషి చేస్తున్న పాత్రికేయులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కీలకపాత్ర సమాచార రంగానిదేనిని , అలాంటి సమాచార వ్యవస్థలో పనిచేస్తున్న పాత్రికేయులందరూ గొప్ప వారన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య , గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్ , విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా , యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు , కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో రైస్ మిల్లుల దోపిడీ..?

**- ఒక్క లారీకే 13 క్వింటాళ్ల కోత పట్టించుకోని అధికారులు**
**- నష్టపోతున్న రైతులు రైతుల నష్టాన్ని ఆపేదెవరు**



కామారెడ్డి, మే 02,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మేందుకు వస్తే అందిన కాడికి తరుగు పేరుతో దోపిడీకి గురవుతున్నారు . అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. ఇంకా ఎవరికి చెప్పాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. ధాన్యానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా గిట్టుబాటు ధర లభిస్తుంది అంటే, అధికారుల నిర్లక్ష్యం కు తోడుగా రైస్ మిల్లుల యజమానులు దోపిడీ కీ గురి చేస్తు రైతన్నల ఉసురుతీస్తున్నారు. చీడపీడల పాడిన పడకుండా తమ పంటల్ని కాపాడుకొని నాలుగు రూపాయల కల్లా చూద్దామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని విక్రయించాలని తీసుకు వస్తున్న రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద నిరాశ మిగులుతోంది. జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రైస్ మిల్లుల దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతుంది. రైస్ మిల్లుల దోపిడి పై ఆరా తీయగా ఏకంగా ఒక్క లారీకే 13 క్వింటాళ్ల 20 కిలోల ధాన్యాన్ని కోతవిదించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటన కు సంబంధించి పూర్తి వివరా లు ఇలా ఉ న్నాయి. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని ఇందిరాకాంతి పథకం ద్వారా మర్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా బిచ్కుంద మండలంలోని రాదే ఫుడ్ ఇండస్ట్రీస్ (174382) రైస్ మిల్ కు ఏప్రిల్ 25వ తేదీన 619 బస్తాల ధాన్యాన్ని (247.60)కిలోల ధాన్యాన్ని రైస్ మిల్లుకు పంపగా, తరుగు పేరుతో 33 బస్తాలు 13క్వింటల్ల 20 కిలోల ధాన్యన్ని కోత విధించారు. కేవలం 586బస్తాలకు కుదించి 23 క్వింటాళ్ల 440 కిలోలు మాత్రమే ఐకెపి అధికారులకు ట్రక్ షీట్లో రాసి పంపించారు. ఇంత జరుగుతున్న రైతుల పక్షాన తొంగిచూసే నాధుడు లేకపోవడంతో రైతులు లబోది దిబో అంటున్నారు.రైస్ మిల్లుల యజమానుల దోపిడీని అరికట్టేది ఎవరు అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైస్ మిల్లర్లు అధికారులతో కుమ్మక్కై ఈ దందా కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులను ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న రైస్ మిల్లులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో పూర్తిస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నా ఇప్పుడు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు చేల రేగుతున్నాయి. జిల్లాస్థాయి అధికారుల సమగ్ర పర్యవేక్షణ లేకపోవడంతోనే రైస్ మిల్లుల ఆగడాలు మితిమీరు తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరుగు పేరుతో మోసం చేస్తున్న రైస్ మిల్లపై క్రిమినల్ కేసు లు నమోదు చేసి రైతులను కాపాడాలని వేడుకుంటున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘూ వాన్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా స్థాయి అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను సమన్వయం



చేసుకుంటూ రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై నిజాంసాగర్ మండలం ఇందిరా క్రాంతి పథకం ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ ను విజయ క్రాంతి ప్రతినిధి వివరణ కోరగా నిర్లక్ష్య సమాదా నం లభించింది. కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఛన్ని పట్టించి తూకం వేయాల్సి ఉన్న సదరు లారీ చెన్ని పట్టకపోవడంతో తరుగు వచ్చిందని నిర్లక్ష్యపు సమాధానం చెప్పారు. సదరు అధికారి పర్యవేక్షణ లోపంతోనే ఇలా జరుగుతుందనేది స్పష్టమవుతుంది. కనీసం రైతు తరఫున సదరు రైస్ మిల్లు యజమానులతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాల్సిన అధికారి తమకేం పట్టనట్టు వ్యవహరించడం విడ్డూరంగా ఉంది. తరుగు పేరుతో ఒకే లారీలో 13 క్వింటాళ్ల 20 కిలో ల చొప్పున ధాన్యాన్ని కోత విధించారు . 33 సంచుల ధాన్యాన్ని కోత విధించడంతో సుమారు 30,492 రూపాయలు నష్టపోవాల్సి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యంతో రైస్ మిల్లుల ఇష్టారాజ్యం తో నష్టపోవాల్సి వచ్చిందని మర్పల్లి గ్రామానికి చెందిన చేనబోయిన రాములు తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల ధాన్యాన్ని తరుగు పేరుతో దోపిడీ చేయడం అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

# కామారెడ్డి జిల్లా లోని పంచాయతీ కార్యదర్శులకు ఆర్‌టిఐ పై అవగాహన సదస్సు

కామారెడ్డి మే 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలుప్రజా ఫిర్యాదుల విభాగం (%ణూా్రా+%), సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు చేసిన 'సమాచార హక్కు గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో కామారెడ్డి ఐ డి ఓ సి నందు పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ. ఆశిష్ సంగ్వాన్ గారు హాజరై సలహాలు సూచనలు ఇచ్చి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొనుటకు పంచాయతి కార్యదర్శులకు సుచించినారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ సభ యొక్క పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం మరియు స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామ సభలను బలోపేతం చేయడం, మహిళా-



స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత మరియు బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభసమాచార హక్కువంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన యొక్క ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర , వివిధ శాఖలు, స్వయం సహాయక



బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించారు. అనంతరం మహిళా గ్రామ సభల ద్వారా మహిళా మరియు శిశు-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున పంచాయతీ కార్యదర్శులు పాల్గొనగా ఇట్టి కార్యక్రమమునకు శ్రీ. యం.రాజేందర్ ఇంచార్జ్ శ్రీమతి. పి.సవిత తదితరులు పాల్గొన్నారు

# అందాల పోటీలతో మహిళలను అవమానించవద్దు

**- ప్రపంచ అందాల పోటీల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడం సిగ్గు సిగ్గు**
**- ఆర్.సీత పి ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 02మహిళలు అంటే మన అమ్మలు.మహిళలు అంటే మన బంధువులు.మహిళ లంటే మనకుటుంబం.మన సమాజం.మరి మనం చేస్తున్న దేమిటి?మన కుటుంబ పరువును,మన ఇంటి ఇల్లాలు ను బజారుపాలు కీడ్చి అవమాన పర్చడమేమిటి!మహిళల అందాలను వీధిలో పోటీగా పెట్టి ఆదాయాన్ని సమకూర్చుకోవడం సిగ్గు మాలిన పని కాదా!మహిళలంటే దేవతలని,పూజించాలని కీర్తిస్తారు కదా!మరి అలాంటి స్త్రీల అందాలను బజారులో పెట్టడం మన ఇంట్లోని మహిళలను కించపర్చడం,అవమానించడం కాదా అని ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ)రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత ప్రశ్నించారు.ఏప్రిల్ 2(శుక్రవారం)నాడు ఆలేరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు ఓ అంబేద్కరా మీరే ఉంటే మహిళలకు ఈ దేశంలో జరుగుతున్న అవమానాలను ముఖ్యంగా మహిళల అందాల పోటీలను చూసి తట్టుకునేవారా అని ఆవేదన చెందుతూ,అందాల పోటీలను బే శరత్ గా రద్దు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పీ ఓ డబ్ల్యూ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గం రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు నల్ల జెండాలతో నిరసనను వ్యక్తం చేశారు.రాకెట్ యుగంలో ఉ న్నామని,ఇది స్వతంత్ర దేశంగా అవతరించిందని గొప్పలు చెపుతున్న ఈ కాలంలోతెలంగాణ లో మహా లక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం ను ప్రవేశపెట్టిన రెవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచ మహిళల అందాల పోటీలను నిర్వహించడం దీనికి నిదర్శనమో మహిళా లోకం అర్థం చేసుకోవాలని, మహిళల అందాలను బజారు కీడ్చే దుర్మార్గ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ,ఈ అందాల పోటీలను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో




పీ వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్,ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీను,గడ్డం లక్ష్మి,ముత్తమ్మ, కొమ్మిడి లత, పంజాల మురళి,ఇక్కిరి సంపత్,చింతకింది సిద్దులు, చిట్టిమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# "రాజీవ్ యువ వికాసం" లబ్ధిదారులకు ఇక్కట్లు..

**- నీడను, నీటిని ఏర్పాటు చేయాలేని అధికారులు...**

కోనరావుపేట మే 2 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ, కార్పొరేషన్ల ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం అనే పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకోవాలని కోరింది. అందులో భాగంగానే రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 1లక్ష నుండి 2 లక్షల రూపాయల యూనిట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిని గురువారం అధికారులు ఇంటర్వ్యూలకు పిలిచారు.ఇట్టి ఇంటర్వ్యూకు మండల నలుమూలల నుండి వందల మంది అభ్యర్థులు,మహిళలు చిన్నపిల్లలను సైతం ఎత్తుకొని వచ్చి హాజరయ్యారు. హాజరైన వారికి అధికారులు కనీస నీటి వసతిని కల్పించలేకపోయారని,మే నెలలో ఎండలు దంచి కొడుతున్నప్పటికీ ఎండ తీవ్రతను అధికారులు లెక్కచేయకుండా



కార్యాలయం ముందు నీడ కోసం ఎలాంటి టెంట్ ను కూడా ఏర్పాటు చేయలేదని ఇంటర్వ్యూకు వచ్చిన అభ్యర్థులు అధికారుల తీరు పట్ల తీవ్ర అసహనాన్ని వెలగక్కారు.రానున్న రోజుల్లో3 నుండి4 లక్షల యూనిట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వేల సంఖ్యలో ఉన్నందున కనీసం తదుపరి వచ్చే వారికైనా నీడ,నీటి వసతిని కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

నర్సంపేట (తెలంగాణపత్రిక) నర్సంపేట: నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభను చాటారు. తాళ్లపల్లి నికిత 530 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. బోరగాని మనస్విని 528, ఎండీ. చాందిని 527, బీ రుచిత 521 తరువాతి స్థానాల్లో ఉన్నారు. దాదాపుగా పది మందికి పైగా 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ఉన్న వసతులతోనే ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఇటుకాలపల్లి పాఠశాల నడుస్తుండటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు పీ రమాదేవి ఆధ్వర్యంలో అభినందించారు. పట్టుదలతో మరింత కృషి చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో




అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ శ్రీమతి పొన్నం మహేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు కిరణ్, సుధాకర్, రఘుపతి, వెంకటయ్య, పూర్వ విద్యార్థి మొదటి బ్యాచ్ టాఫర్ నాంపల్లి మురలీధర్, సీఆర్పీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
- అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి






కామారెడ్డి ,మే 2 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉ ంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలో లింగంపేట్ మండలంలో 23 రెవిన్యూ గ్రామాలలో ఏప్రిల్ 17 నుండి 30 వరకు నిర్వహించడం జరిగిందని, ఆయా గ్రామాల్లో షెడ్యూల్ కు రెండు రోజుల ముందే టామ్ టామ్ చేసి, నిర్ణీత దరఖాస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 4225 వివిధ సమస్యలపై దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులోగా ఆయా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి,అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, హౌసింగ్ పిడి జైపాల్ రెడ్డి, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్ రెడ్డి, ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్, లింగంపేట్ తహసీల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు,

# సకలైశ్వర్య ప్రధాయిని శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ





- అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 02శుక్రవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని జగదాచార్యులైన భగవద్ రామానుజాచార్యులు 1008 తిరునక్షత్ర మహొత్సవం లో భాగంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం శ్రీ సన్నిధి రామానుజాచార్య స్వామి వారికి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు.అనంతరం శ్రీ వారి పాదాల వద్ద ఉన్న శ్రీ శ్రీవ భాష్యకార రామానుజ స్వామివారికి కూడా అభిషేకం నిర్వహించారు.శ్రీ విశ్వ వసు నామ సంవత్సరము ఉ త్తరాయణం వైశాఖము శుక్ల పక్షములు వసంత ఋతువు పంచమి శుక్రవారం మే 2వ తేదీ కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహొత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉ త్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నరు.

# అర్హత గల ప్రజలందరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతాయి

- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి లో ఖమ్మం ఎంపీ, సత్తుపల్లి ఎమ్మెల్యే, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే



సత్తుపల్లి, మే 02 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణ పరిధిలోని, సిద్దారం రోడ్డులో గల ఎం ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి టౌన్, సత్తుపల్లి మండలం లోని కళ్యాణ లక్ష్మి చెక్కులు 79, షాదీ ముబారక్ చెక్కులు 13 మొత్తం 92 చెక్కులు గాను రూ. 9210672/- రూపాయలు విలువ గల చెక్కులు, వేంసూరు మండలంలోని కల్యాణలక్ష్మి చెక్కులు 40, షాదీ ముబారక్ 02 చెక్కులు గాను మొత్తం రూ. 42,04,872/- రూపాయిలు విలువ గల చెక్కులు, ఐదు మండలాల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, సుమారు రూ. 38,45,000/-రూపాయలు చెక్కులను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు, అర్హులు గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అందుతాయని తెలిపారు. మరెన్నో కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే దిశగా ప్రభుత్వం ప్రణాళిక లు రూపొందిస్తుంది అన్నారు. సర్వే లు పూర్తి కాగానే త్వరలో ఇందిరమ్మ ఇల్లు, 2 లక్షలు రుణమాఫీ, సన్న రకం ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ తో రైతు సోదరులకు అందుతున్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, పేద ప్రజల ప్రభుత్వం అన్నారు. ఆరోగ్య శ్రీ తో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు, అత్యవసరం అయినా వైద్యం అందుతుంది అని తెలిపారు. 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం పథకం తో మహిళల్లో ఆనందం గా వున్నారన్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బత్తిని శ్రీనివాస్, కో- ఆర్డినేటర్ ఎల్డిఎం ఆర్ సి అనిల్, ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ శేఖర్ గౌడ్, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఏ ఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి, కల్లూరు ఎఎంసి వైస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వనాధ్, ఎన్ ఎస్ యుఐ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ గౌడ్, సత్తుపల్లి నియోజకవర్గ 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కూల్ డ్రింక్స్ తో అనారోగ్య సమస్యలు



- సహజ పానీయాలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రజిత సూచన

సిరిసిల్ల టౌన్ మే 2 (తెలంగాణ పత్రిక) కలెక్టరేట్ ఆవరణంలో శు క్రవారం జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "కూల్ డ్రింక్స్ మానేద్దాం - సహజ పానీయాలు సేవిద్దాం" అనే నినాదంతో ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత మాట్లాడుతూ కూల్ డ్రింక్స్ యొక్క అనర్థాలను వివరించారు. వేసవి కాలంలో ప్రజలు రసాయనాలతో తయారు చేసిన కూల్ డ్రింక్స్ అధికంగా తాగుతారనీ. వీటివల్ల అనేక అనారోగ్య సమస్యల వస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా క్యాన్సర్, బిపి, ఆడవాళ్ళలో ఇన్ ఫెర్టిలిటీ ప్రాబ్లమ్స్ , మధుమేహం లాంటి సమస్యలు వస్తాయని అన్నారు.

# అకాల వర్షంతో ఆగమైన రైతులు...

- సకాలంలో ఆదుకోవాలని రైతుల వేడుకోలు






భీమారం మే 2 ( తెలంగాణ పత్రిక) భీమారం మండల కేంద్రంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఈదురు గాలులకు ఇండ్ల పైకప్పు రేకులు కొట్టుకపోవడం జరిగింది. ఈదురు గాలులకు రోడ్డుకి ఇరువైపులా భారీ నుంచి అతి భారీ వృక్షాలు పడడం వల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. అదేవిధంగా ఈ అకాల వర్షానికి ఎదురుగాల్లకు వరి పంట నేల గురిగి రైతులు ఇబ్బంది పడ్డారు మామిడి రైతులకు కూడా తీరని నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని చేతికిచ్చిన పంట ఇలా ఆకాల వర్షం చేత నేలపాలయిందని రైతులు ఆందోళన పడుతున్నారు. భీమారం మండల కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాలైన పోలంపల్లి,ఆరెపల్లి,మద్దికంటి, కొత్త పెల్లి గ్రామాలలో విపరీతమైన పంట నష్టం తో పాటు ఇండ్లు కూడా పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. అదేవిధంగా గ్రామాలలో వరి పంటతో పాటు పెద్ద ఎత్తున మామిడికాయలు రాలిపోయి మామిడి రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సకాలంలో రైతులను ఆదుకోవాలని అదేవిధంగా నష్టపోయిన ఇండ్ల ఇండ్లను కూడా నష్ట పరిహారం కల్పించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సారా దందాతో సామాజిక తెలంగాణ ఎలా సాధ్యం

## - ఎమ్మెల్సీ కవిత పై కాంగ్రెస్ లీడర్ అజీమ్ కామెంట్



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 2:మేడే రోజు బీ ఆర్ ఎస్ నాయకురాలు ఎమ్మల్సి కవిత సామాజిక తెలంగాణ సాధించుకోలేక పోయామని మాట్లాడటం పై యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజిమ్ స్పందిస్తూ అధికారం లో ఉండి సారదందా కేసుల్లో ఉంటే సామాజిక తెలంగాణ ఎలా సాధిస్తారన్నారు. శ్రమించి పంటలు పండించే రైతుల బాధలు పట్టించుకోలేదన్నారు. తొండలు గుడ్లు పెట్టని స్థలాలకు, కోళ్ల ఫాంలకు, వెంచర్లకు, రహదారులకు, రాళ్లకు, రప్పలకు రైతుబంధు పేరుమీద రాజా మార్గంలో తెలంగాణ ప్రజల సొమ్మును దొబ్బి తిన్నవిషయాలను కూడా ఏదో ఘనకార్యం చేసినట్టు చెప్పడం సిగ్గుచేటు అన్నారు.ప్రభుత్వంలో ఉన్నప్పుడు నిరుద్యోగుల నుండి పరీక్షల పేరు మీద ఫీజులు దొబ్బి తిని , ఎవరితోనైనా కేసులు వేయించి ఆపడం, పేపర్ లీకేజీ చేయించడం, చివరికి నిరుద్యోగులకు ఎలాంటి ఉద్యోగం రాకుండా చేసి యువతను రోడ్డున పడేసిన ఘణ చరిత్ర ఎమ్మెల్సీ కవిత కుటుంబానిదాన్నారు. బీ ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు భూమిలేని రైతులకు 3ఎకరాల భూమి ఇస్తామని ఎగనామం పెట్టారన్నారు. నమ్మిన తెలంగాణ ప్రజలను నట్టేట ముంచేసి. అన్యాయం చేశామని బాధపాడుతూ ముసలి కన్నీరు కారుస్తే మళ్ళీ ఓట్లేసి అధికారం ఇస్తారనే భ్రమలో మాట్లాడుతున్నారన్నారు. రేపటి తెలంగాణలో భూమి ఉన్నా... లేకపోయినా... కార్మికుడు అయినా, చిరు ఉద్యోగి అయినా ఆదుకుని సోమరిపోతులను తయారు చేసే అందని ద్రాక్ష లాంటి స్కీములు పెట్టి స్కాములు చేద్దామన్న ఆలోచనే తప్ప ఉపాధి కల్పిస్తే జీవితాంతం వారి అభివృద్ధికి ఉంటుందనే సోయి లేకుండా మాట్లాడడం బీ ఆర్ ఎస్ నాయకులకె తెలుసన్నారు. రెండు సార్లు అధికారం లో ఉండి పెద ప్రజలకు ఏమి చెయ్యలేకపోయామని చెప్పుకోవడం వారి బాధాకరం అన్నారు. మళ్ళీ కళ్ళి బొల్లి మాయ మాటలు చెప్పి అధికారం లోకి రావాలని పగటి కళలు కంటున్నారని హితువు పలికారు. పదేండ్లు దొరల తెలంగాణ గా ఏలి , అక్రమ కేసులు పెట్టి కార్మికులను, కర్షకులను ప్రజలను భయభ్రాంతులకు గురి సేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు మళ్ళీ నమ్మి మోసపోరు అని అన్నారు.

# రాహుల్ గాంధీ సంకల్ప ఫలితమే...

# బిజెపి కుల గణన నిర్ణయం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్ టేకుల సోమవారం గ్రామం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో, మీడియా తో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే, అతని సంకల్పమే దేశంలో జన గణనతో పాటు కుల గణన చేయాలని,భారత్ జూడో యాత్రలో సం దర్భంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు గ్రామాల్లో వివిధ కులాల గురించి కూలంకషంగా పరిశీలన జరిపారని అన్నారు, ఈ అంశాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని భారతదేశంలో కుల గణన అత్యంత ఆవశ్యకమని గుర్తించి తన సంకల్పాన్ని ప్రకటించారన్నారు. జన గణనతో పాటు కుల గణన జరుగుతే ఎవరి వాటా ఎంత ఉందో స్పష్టమవుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో తెలంగాణలో కుల గణన చేపట్టి విజయవం తమయ్యారని వివరించారు. అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవే శపెట్టి ఆమోదింపజేసి పార్లమెంట్లో సైతం దీనిని ఆమోదించాలని కేంద్రానికి పంపినట్టు తెలిపారు. అలాగే దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలను, బీసీ సంఘా లను కూడగట్టి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన విష యాన్ని గుర్తు చేశారు. దీనిని గమనించిన బిజెపి ప్రభుత్వం కుల గణన విషయాన్ని పక్కన పెడితే ప్రజలు ఊరుకోరనీ, భావించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు జన గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చేసినందుకు బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. కుల గణన చేస్తామని చెప్పామని దాన్ని చేసి చూపించామని అన్నారు. దీనికి ప్రధాన కారకులైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి,లకు కృతజ్ఞతలు తెలిపారు.

# దళితులకు... దైవత్వం శాపమా!?

## అధికార యంత్రాంగం, చట్టాలు కొందరికే అనుకూలమా.?

### - దళిత /బుడిగ జంగాల యువకుడు ఆంజనేయస్వామి దేవాలయంలోకి వెళ్లి నందుకు... బట్టలూడదీసి, రోడ్డుపై నడిపించి, తాళ్లతో కట్టేశారు



చేర్యాల, మార్చి 02 , (తెలంగాణ పత్రిక): ఆధునిక సమాజంలో దళితుల పట్ల దౌర్జన్యానికి పాల్పడుతూ.. దాడులకు దిగుతూ... బజార్లలో బట్టలూడదీసి అవమానకరంగా ఆడుకుంటున్నారు కొందరు అగాంతకులు. ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతూ... ఇంకా అణచివేతకు గురి చేస్తూ దళితులపై దాడులకుదురుతున్నారు. ఇలాంటి దుర్ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో దళిత యువకునిపై ప్రయోగించారు. అకారణంగా దళిత/ఎస్సీ సామాజిక వర్గంగా లెక్కించబడిన (బుడగ జంగాల కులానికి చెందిన) యువకులపై దాడికి పాల్పడ్డారు. దాడికి పాల్పడుతూ వారు విచక్షణ రహితంగా ప్రవర్తించుచు... నడిరోడ్డుపై బట్టలూడదీసి నడిపిస్తూ.. సదరు యువకుని తాడుతో కట్టి వేసి వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం దారుణమని దళిత, ప్రజా సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో దళితుడు వెళ్లి మొక్కుతే తప్పేంటని... దళితుడు వెళ్లొద్దని ఏ చట్టం చెబుతుందని ప్రశ్నిస్తున్నారు. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వెల్లివెరుస్తున్న సమాజంలో ఇలాంటి దుష్పరిణామాలకు కారణమవుతున్నటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంగా డిమాండ్ చేస్తున్నారు. వెంటనే ఈ ఘటనపై పోలీస్ యంత్రాంగం, న్యాయస్థానాలు..(చట్టాలు) స్పందించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దళిత యువకునిపై దాడి చేసి...నడి రోడ్డు మీద బట్టలు విప్పి విచక్షణ రహితంగా దాడి చేసిన నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టని.. లేనియెడల జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామన్నారు.

# శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక మే 02 రాయికోడ్ శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సంగమేశ్వర్ కూతురు నూతన వస్త్రధారణకి ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై చిన్నారులను దీవించారు.అనంతరం బిఆర్ఎస్ యువ నాయకులు ఆరిఫ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. కామ్ జమాల్పూర్ గ్రామానికి చెందిన వీరారెడ్డి శుభకార్యం లో పాల్గొన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవే అని ఆయన కార్యకర్తలకు భీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ఉపాధ్యక్షులు మల్లేష్ కుర్మా బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మారుతి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ , మాజీ వరం వైస్ చైర్మన్ తుకారం, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ కురుమ, మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, బీ ప్రవీణ్ కుమార్ నాగార్జున ,మండల నాయకులు బసవరాజ్, మల్లు పటేల్ కాశీ బసవరాజ్ పటేల్, ఆప్షన్ మెంబర్ ఆబేద్ . యూత్ ప్రెసిడెంట్ అంజి బీసీ సెల్ అధ్యక్షులు ఆంజనేయులు గ్రామ యూత్ ప్రెసిడెంట్ శివశంకర్ గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా

# 2 రోజులలో తయారు చేయాలి

### పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి మే 02 ( తెలంగాణ పత్రిక) ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొదటి విడతల్లో పాలకుర్తి మండలానికి 594 , అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, 2 రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలన్నారు. మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించవచ్చన్నారు.ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తాహాసిల్దార్ జ్యోతి, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సంకల్ప ఫలితమే...

# బిజెపి కుల గణన నిర్ణయం

### - జోడోయాత్ర ఫలితమే కులగనన నిర్ణయం.

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ వలిగొండ.



తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం మే 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే, అతని సంకల్పమే దేశంలో జన గణన తో పాటు కుల గణన చేయాలని,భారత్ జూడో యాత్రలో సందర్భంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు గ్రామాల్లో వివిధ కులాల గురించి కూలంకషంగా పరిశీలన జరిపారని అన్నారు, ఈ అంశాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని భారతదేశంలో కుల గణన అత్యంత ఆవశ్యకమని గుర్తించి తన సంకల్పాన్ని ప్రకటించారన్నారు. జన గణనతోపాటు కుల గణన జరుగుతే ఎవరి వాటా ఎంత ఉందో స్పష్టమవుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన తో తెలంగాణలో కుల గణన చేపట్టి విజయవంతమయ్యారని వివరించారు. అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసి పార్లమెంట్లో సైతం దీనిని ఆమోదించాలని కేంద్రానికి పంపినట్టు తెలిపారు.అలాగే దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను, బీసీ సంఘాలను కూడగట్టి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిని గమనించిన బిజెపి ప్రభుత్వం కుల గణన విషయాన్ని పక్కన పెడితే ప్రజలు ఊరుకోరనీ, తమ పరిస్థితి ఘోరంగా ఉంటుందని భావించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు జన గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చేసినందుకు బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. జన గణనలో కుల గణన చేస్తామని చెప్పామని దాన్ని చేసి చూపించామని అన్నారు. దీనికి ప్రధాన కారకులైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి,లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో లే అవుట్ కమిటీ సమావేశం

### - జిల్లాలో అర్హతలు ఉన్న నాలుగు లే అవుట్స్'కు ఆమోదం పొందాయి

### నిబంధనలాకు విరుదంగా లే అవుట్స్ ఉంటే పరిమిషన్ ఇచ్చే ప్రాసేక్తే లేదు



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి:వనపర్తి జిల్లా ప్రతినిధి మే 02 తెలంగాణ పత్రిక: కొత్తగా ఏర్పాటు చేసే లే అవుట్ లలో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని నిబంధనలు పాటిస్తేనే కమిటీ ద్వారా ఆమోదం పొందుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన లే అవుట్ లను దస్తావేజులు, గూగుల్ ఎర్త్ మ్యాపింగ్ ద్వారా పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న లే అవుట్ లను ఆమోదించారు. ఇరిగేషన్ కెనాల్, ముంపు, నాలా సమస్యలు లేకుండా నిబంధనల ప్రకారం రోడ్లు, ఖాళీ స్థలం, పార్కింగ్ ఉన్న లే అవుట్ లను మాత్రమే కమిటీ ద్వారా ఆమోదించడం జరుగుతుందన్నారు. రోడ్లు,10 శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున రిజిస్టర్ చేయాల్సి ఉంటుందని, అదేవిధంగా రోడ్లు, డ్రైన్, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఒక్కో లే అవుట్ ను గూగుల్ మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి ఇరిగేషన్, మున్సిపల్ అధికారి, రోడ్లు భవనాల ఇంజనీరు, టౌన్ ప్లానింగ్ అధికారుల అభిప్రాయం అభ్యంతరాలు తెలుసుకొని కమిటి ఆమోదించడం లేదా తిరస్కరించడం జరిగింది. కమిటీ ముందు మొత్తం ( 6) లే అవుట్'లు పరిశీలనకు రాగా ఇందులో నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉన్న (4) లే అవుట్ లు ఆమోదించడం జరిగింది. మిగిలిన (2) పెండింగ్'లో పెట్టినట్టు కలెక్టర్ తెలిపారు. నిబంధనలు పూర్తి చేయగానే పెండింగ్ లో ఉన్న వాటిని సైతం కమిటీ ద్వారా ఆమో దించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఇరిగేషన్ ఇంజనీర్లు, డి. ఈ ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్లు, టి. పి. ఒ లు, లే అవుట్ యజమానులు, ప్లానర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ కృషి వల్లనే దేశంలో కులగణన జనగణన...

## కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా...



కోనరావుపేట మే 2 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి చీఫ్ మహేష్ గౌడ్,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ రాహుల్ గాంధీ కృషి వల్లనే భారత దేశంలో కుల గణన, జనగణన జరుగుతుందని అన్నారు.కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న ప్రజలందరినీ ఏకం చేసేందుకు భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేపట్టినప్పుడే ఈ దేశంలో కులగణన జరిగితే అనేక జాతులు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందని ఆనాడే పేర్కొన్నారని అన్నారు. అంతేకాకుండా పార్లమెంటులో ఎన్నోసార్లు తన గలాన్ని విప్పి దేశంలో కులగనన చేయాలని కేంద్ర ప్రభుత్వానికి వినిపించారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాహుల్ గాంధీనే ఫాలో అవుతున్నారని ఆయన తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలలో ఆది శ్రీనివాస్ కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ బిజెపి ఫిరోజ్ పాషా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్,గొట్టే రుక్మిణి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాషెట్టి నాగరాజు, అజీమ్ పాషా, వెంగళ వెంకన్న, మాందాల లింబయ్య,నాయకుల చందనగిరి గోపాల్, నాలుక సత్యం,కర్రోళ్ళ భాస్కర్,సదానందం, పాల్గొన్నారు.

# భారీగా కల్తీ నిత్యవసర వస్తువుల పట్టివేత

శంషాబాద్ : నకిలీ కిరాణా వస్తువుల తయారీ కేంద్రంపై ఎస్ఓటీ పోలీసుల దాడులు నిర్వహించారు. పక్క సమాచారంతో మంగళవారం రాత్రి రాజేంద్రనగర్ జోన్ ఎస్వోటీ పోలీసుల బృందం ఒక్కసారిగా దాడులు నిర్వహించి, నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 8 లక్షల విలువ చేసే నకిలీ కిరాణా వస్తువులు స్వాధీనం చేసుకున్న ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్ కాలనీలో చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ ఎస్ఓటి సిఐ రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్ కాలనీలో నకిలీ కిరాణా వస్తువులు తయారు చేస్తున్నారని పక్క సమాచారం వచ్చింది. దీంతో ఎస్వోటీ పోలీసులతోపాటు మైలార్దేవుపల్లి పోలీసుల బృందం ఒక్కసారిగా నకిలీ తయారీ కేంద్రంపై దాడుల నిర్వహించామని తెలిపారు. ఈ దాడులలో ఘనోబా, ఖుషి,రీత,మనీషా నలుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ,మరో వ్యక్తి వీరేంద్ర గహ్లాట్ పరారీలో ఉన్నాడని తెలిపారు. వీరి వద్ద నుంచి నకిలీ బ్రూక్ ప్యారేట్ కొబ్బరినూనె, కంఫర్ట్ కండిషనర్, క్లీనిక్ ప్లస్ హెయిర్ షాంపూ, కార్న పౌడర్, బాడీ లోషన్ లాంటి 20 రకాల కిరణా వస్తువులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మొత్తం వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వాటి విలువ 8 లక్షలు ఉంటుందని అంచనా వేశామన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సి ఐ రాజు



మఠంపల్లి, మే 2(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుర్రంబోడు తండాలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని హుజుర్ నగర్ సి ఐ గజ్జె చరమందరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అన్నిధానాలలో కన్న అన్నదానం మహా గొప్పద్దన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజునాయక్, ఎస్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు దారావత్ నవీన్ నాయక్, రామచంద్రపురం మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్, బానోతు తులసి రామ్ నాయక్, మూడవత్ యాంక్ నాయక్, కేతావత్ మోహన్ నాయక్, ఇస్లావత్ చెన్నా నాయక్, కేతావత్ దేశ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువుల తరలింపు.. ఆరుగురిపై కేసు :ఎస్ ఐ శ్రీకాంత్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 02 :- నేరడి గొండ మండలంలోని . రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టి ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వైపు పశువులను కంటైనర్లో పశువులను అక్రమంగా తరలిస్తున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు నేరడిగొండ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. తరలిస్తున్న కంటైనర్ను పట్టుకున్నారు. అందులోని 29 ఎద్దులను స్వాధీనం చేసుకొని తమిళనాడు 5 . వరదరాజు, అలెక్స్ పాండ్యన్, మురుగన్ ,హరి రంజిత్ కుమార్, జబర్ అలీ, ఒకరు ఇమ్రాన్ – మహారాష్ట్ర. ఈ ఆరుగురు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ వెల్లడించారు.

## ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షించడం మన బాధ్యత



వెలిజర్ల, మే 2 (తెలంగాణ పత్రిక):వెలిజర్ల గ్రామ శివాలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి రూ.51,000 విరాళంగా అందజేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఆలయ పునర్నిర్మాణాన్ని గ్రామస్థులు చేపట్టిన నేపథ్యంలో, ఎమ్మెల్సీ ముందుకొచ్చి సముచిత సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన, చెక్కును ఆలయ కమిటీకి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ"మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. గ్రామాల్లోని ఆలయాలు మన హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. అలాంటి దేవస్థానాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్సీకి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ రేణుక మాత ప్రతిష్ట మహోత్సవాము



సదాశివపేట, మే 2,(తెలంగాణ పత్రిక )సదాశివపేట మండలంలోని పెద్దాపురం గ్రామంలో శ్రీ రేణుక మాత ప్రతిష్ఠ మహోత్సవ%శీ%లో భాగంగా శుక్రవారం నాడు ఉదయం అమ్మవారికి నిత్యార్చన, గంగా పూజ, గంగాజలం తీసుకురావడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో గంగాజలంతో అమ్మవారికి అభిషేకం చేయడం జరిగింది. అనంతరం అర్చన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది.

## విజేతలకు బహుమతుల ప్రధానం

మఠంపల్లి, మే 2(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి లో మేరీమాత తిరుణాల సందర్భంగా ఏసు మల్ల మేరెమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి టోర్నమెంట్ ని నిర్వహించగా శుక్రవారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తున్న మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదురికిషోర్ రెడ్డి, ఏసు మల్ల రాములు, చింతల నాగయ్య ఈ క్రీడల్లో మొదటి బహుమతి పొందిన వారు కానుక మాత మఠంపల్లి,రెండవ బహుమతి పొందిన ఫ్రెండ్స్ యూత్ పాలెం, మూడో బహుమతి ఫ్రెండ్స్ యూత్ మఠంపల్లి, నాలుగో బహుమతి మల్లికంటి విష్ణు మెమోరియల్ మఠంపల్లి కైవసం చేసుకోవడం జరిగింది. ఈ క్రీడల్లో బెస్ట్ బ్యాట్స్మెన్ కొండల్ బెస్ట్ బౌలర్,సురేందర్ బెస్ట్ కీపర్ సుభాని బెస్ట్ ఆల్ రౌండర్ గా ధీరజ్ ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో నిర్వాహన కమిటీ వారు ఏసు మల్ల ముక్కంటి, బాలరాజు, రవి,రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక వేతన ఒప్పందం కోసం సీఐటీయూ గెలిపించండి

సదాశివపేట, మే 2,( తెలంగాణ పత్రిక ) ఉద్యోగ భద్రత -కార్మిక హక్కుల కోసం పోరాడే సీఐటీయూ ను ఆదరించండి. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో జరగబోయే ఎన్నికల్లో కార్మిక పక్షపాతి కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటి సంఘాన్ని ఆదరించాలని పరిశ్రమలో కార్మికులకు చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం జరగాలంటే అది సీఐటీయూ నాయకత్వం తోనే సాధ్యమవుతుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు కార్మికులకు పిలుపునిచ్చారు. నిన్న సాయంత్రం బంగారు మైసమ్మ గుడి ఫంక్షన్ హాల్ లో ఎంఆర్ఎఫ్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చుక్కా రాములు గారు హాజరై మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన ఘనత కేవలం సిఐటి నాయకత్వానికి మాత్రమే ఉంది అన్నారు గతంలో సిఐటి నాయకత్వాన జరిగిన అగ్రిమెంట్లు (వేతన ఒప్పందాలు) కార్మికులు జీతాలు మెరుగైనది అన్నారు. దసరా కామన్ హాలిడే ,వీడిఏ పాయింట్లు పెంచడం, అనేక మంది కార్మికులకు గ్రేడ్ చేంజ్ చేయడం . అనేక విధానపరమైన అంశాలు సాధించడంలో సిఐటియు ఆనాడు కృషి చేసింది అన్నారు . ఉద్యోగ భద్రత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా %ఎ్జబ% సంఘం అనేక పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులకు అనుకూలంగా ఉన్న 29 కార్మిక చట్టాలను మార్చి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడ్ లుగా తయారు చేసింది అన్నారు. ఈ లేబర్ కోడ్ వల్ల కార్మిక హక్కులు మొత్తం కాలరాస్తున్నాయి పెట్టుబడుదారులకు అనుకూలంగా ఈ లేబర్ %ఎశీఎవ శ్రీబ% ఉపయోగపడుతున్నాయి అన్నారు 8 గంటల స్థానంలో 12 గంటల



పని విధానం అమలు చేయాలని ప్రయత్నం జరుగుతుంది . కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాల ఉనికికి ప్రమాదం వచ్చే పరిస్థితి తెచ్చింది అన్నారు కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉన్న 11 కార్మిక సంఘాలు ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నారు అన్నారు ఈ సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ నెలలో జరిగే ఎంఆర్ఎఫ్ పరిశ్రమ ఎన్నికల్లో కార్మికులకు చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం కోసం కార్మిక ఉద్యోగ భద్రత కోసం సిఐటియును గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేశం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్,ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు, రాజు,కృష్ణమూర్తి, రమేష్ రెడ్డి,శ్రీనివాస్, బాగా రెడ్డి, వెంకటేష్,గోవర్ధన్, శివకుమార్, రేవనప్ప,విజయ్, వీర్, హాజీ, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమన్న పౌరసరఫరాల శాఖకు అంతర్జాతీయ గుర్తింపునకు శుభాకాంక్షలు.



కోదాడ : మే 02 (తెలంగాణ పత్రిక )తెలంగాణ పౌరసరఫరాల శాఖ అందిస్తున్న మెరుగైన సేవలకు సన్న బియ్యం పంపిణీకి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని, తాను తీసుకున్న శాఖలో పురోగతి సాధించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చారని తెలంగాణ ప్రజల కలల స్వప్నాన్ని నెరవేర్చారని దేశానికే తలమానికంగా సన్న బియ్యం పంపిణీలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలిపారని తెలుపుతూ తెలంగాణ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ సంస్కరణలపై అధ్యయనం చేసిన హెచ్ వై ఎం సంస్థ 5 స్టార్ రేటింగ్ తో ఐ ఎస్ ఓ 9001 సర్టిఫికెట్ ను ప్రధానం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం హైదరాబాదులోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇస్మాయిల్, మంద ఏసు పాదం, తగరం సంజోష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక నిబంధనలకు విరుద్ధం (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి మే 2 (తెలంగాణ పత్రిక)ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి సుమారు 3500 వరకు మంజూరి అయినవి ఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంతకు ముందు ప్రభుత్వం నుండి లబ్ధిపొందిన వారు కాకుండా ఇల్లు లేని వారికి స్వంత ప్లాటు ఉండి ఇల్లు కట్టే స్థోమత లేని వారికి దివ్యా%శీ%గులకు ఒంటరి మహిళలకు వితంతువులకు అనాదలకు పాకిపని వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాల్సి ఉంది కానీ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరిగిన తీరును పరిశీలిస్తే నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లు ఉన్న వారికి ఇంతకు ముందు లబ్ధిపొందిన వారికి కేటాయించినట్లు తెలుస్తున్నది. ఈ ఇండ్లకు ప్రభుత్వం ఇచ్చేది కేవలం 5 లక్షలు మాత్రమే దానికి అధికారులు వారు ఇచ్చిన ప్లాను ప్రకారం కట్టాలని నిర్బంధం చేస్తున్నారు వారు ఇచ్చిన ప్లాను ప్రకారం కట్టితే 2రేట్లు అధిక వ్యయం అయ్యే అవకాశం ఉంది మిగతా డబ్బులు వారు ఎక్కడి నుండి తేవాలి వారు ముందే బీదవారు ఇల్లు కట్టలేని పస్థితిలో ఉన్నప్పుడు ఈ అధిక వ్యయం ఎక్కడినుండి తేవాలి అదనపు భారం కొరకు తప్పని సరి అప్పులు చేయాల్సిన పరిస్థితి అంటే ఇండ్లు పొందిన వారు అప్పుల పాలు కావల్సిందేన కాబట్టి ప్రభుత్వం అధికారులు కేవలం నాయకులు చెప్పిన వారికి కాకుండా నిబంధనల ప్రకారం అర్హులైన వారికి మాత్రమే కేటాయించాలని మరియు ప్రభుత్వం ఇచ్చే డబ్బులకు సరిపడే విధంగా ఇంటి ప్లాన్ కుదించాలని ఆపై ఇల్లు కట్టు కుంటే లబ్ధిదారుల ఇష్టానికి వదలాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్సింలు యస్ గోపాల్ పాల్గొన్నారు

## శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుడు గుండెపోటుతో మృతి



శంషాబాద్ ప్రతినిధి మే 02 తెలంగాణ పత్రిక.. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం నాడు ప్రయాణికుడు తీవ్ర గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఝార?ండ్ కు చెందిన ఆజాద్ తన కూతురు నస్రిన్ బీదర్ లోని షాహిన్ యూనివర్సిటీలో ఇంటర్ చదువుతుండగా తనను పంపేందుకు రాంచి నుండి ఇండిగో విమానంలో ప్రయాణించి శంషాబాద్ ఎయిర్పోర్టులో దిగారు.ఆజాద్ కు ఒక్కసారిగా తీవ్ర గుండె నొప్పి రావడంతో స్థానిక ఎయిర్పోర్ట్ సిబ్బంది సిపిఆర్ చేసి ఏర్పోర్ట్ అపోలో ఆసుపత్రికి పంపగా అప్పటికే ఆజాద్ మృతి చెందినట్లు హాస్పటల్ వైద్యులు తెలిపారు. ఈ విషయం తన కూతురు నస్రిన్ తన బాబాయ్ కు జరిగిన విషయం తెలుపగా హైదరాబాద్ గోల్కొండ లో నివసిస్తున్న సజ్జత్ ఎయిర్పోర్ట్ కి చేరుకొని జరిగిన విషయాన్ని పోలీసులకు తెలిపి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై వీడియో కాన్ఫరెన్స్'తో సమీక్ష

### - మంజూరు అయిన ఇళ్లు త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చూడాలి

### - ఎంపీడీఓలు, ఎంపిఒలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించిన



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి:వనపర్తి జిల్లా ప్రతినిధి మే 02 తెలంగాణ పత్రిక: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మొదటి విడతలో మంజూరు అయిన ఇళ్లు త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎంపీడీఓ లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తహాశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపిఒ లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. జనవరి 26న మొదటి విడతలో ప్రతి మండలం నుంచి ఒక్కో గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని 1300 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం 414 మంది లబ్ధిదారులు మాత్రమే నిర్మాణం ప్రారంభించుకున్నారని, వాటిలో 94 బేస్మెంట్ వరకు పూర్తి అయ్యాయని, 54 ఇళ్లకు మొదటి విడత బిల్లు పేమెంట్ అయినట్లు తెలిపారు. అందువల్ల ఎవరైతే ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభించుకోలేదో వారితో రేపు సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా మాకు ఇష్టం లేదు అంటారో వారి నుండి లిఖిత పూర్వకంగా రాయించుకోవాలని ఆదేశించారు. ఇష్టం లేని వారిస్తానంలో ఇతర పేద కుటుంబాలకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ మే 10 నాటికి పూర్తి కావాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభించిన వారు 600 చదరపు అడుగులలో మాత్రమే కట్టుకోవాలని ఎవరైనా ఎక్కువ స్థలంలో ఇల్లు ప్రారంభించుకొని ఉంటే కుదించుకునే విధంగా ఒప్పించాలని లేనిపక్షంలో ఇందిరమ్మ ఇళ్లు రద్దు చేయాలని సూచించారు. రెండవ విడతలో భాగంగా ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన నివేదిక ఆధారంగా లక్ష్యం మేరకు ప్రత్యేక అధికారులు స్క్రూటినీ చేసిన జాబితాను కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, హౌసింగ్ పి.డి. పర్వతాలు, డి. ఈ విటోభ, తహాశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపిఒలు తదితరులు పాల్గొన్నారు.

## పులి కనకదర్గయ్య కు నివాళి అర్పించిన. ఎంపి



తెలంగాణ పత్రిక ఖమ్మం ప్రతినిధి: తల్లాడ మే 2వైరా ప్రజాపక్షం రిపోర్టర్ పులి కృష్ణార్జున్ రావు తండ్రి పులి కనకదుర్గయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసాయం రఘురామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్ తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామం వెళ్లి పులి కనకదర్గయ్య చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాలి అర్పించారు .అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ పులికృష్ణార్జును పరామర్శించారు

## వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్

రాయికోడ్ మే 2,(తెలంగాణ పత్రిక ప్రతినిధి బి బాబురావు) :వేసవి కాలంలో వడ దెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమయితే తప్ప బయటికి వెళ్లకూడదని రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ తెలిపారు జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వేసవిలో చేయవలసినవి తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ద్వారా గ్రామాల్లో పాటల రూపంలో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు చల్లని ప్రదేశాల్లో ఉండటానికి ప్రయత్నించాలని, బయటికి వెళ్ళడం అత్యవసరం అయితే గొడుగు లేదా టోపీ, తలపాగా కట్టుకోవాలని తెలిపారు. ఎండలో తేలికపాటి శారీరక శ్రమకు మాత్రమే హాజరు కావాలన్నారు. ఉప్పుతో గల మజ్జిగ లేదా గ్లూకోజ్ నీటిని ఎక్కువగా తీసుకోవాలని, ద్రవ పదార్థాలు, పండ్లరసాలు తీసుకోవడం జరగాలని తెలిపారు. వడ దెబ్బకు గురైన వ్యక్తులను చల్లని ప్రదేశాలకు తరలించాలని, వేడితో బాధపడుతున్న వారికి వదులు దుస్తులు ధరించాలని అన్నారు. వడ దెబ్బ సోకిన వారు తీవ్రంగా ఉంటే వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని అన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రత్యక్ష సూర్యకాంతికి గురికాకుండా ఉండాలని, నలుపు, సింథటిక్, మంద పాటి దుస్తులను వినియోగించకూడదని తెలిపారు. వేసవిలో ఉప్పు కలిపిన ద్రావణం ను ఎక్కువగా తీసుకోవాలని, నివసించే గదుల్లోకి వేడి గాలి సోకకుండా ఉండే విధంగా చూసుకోవాలన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

చిన్న శంకరంపేట మే 2( తెలంగాణ పత్రిక) మండలంలోని బాగిర్తి పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సూళ్ళ దయానంద్ యాదవ్ సోదరుడి కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి రాజు, మండల తాజా మాజీ సర్పంచులు పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బందెల ప్రభాకర్, పడాల శ్రీనివాస్, బాగారెడ్డి, రవీందర్ రెడ్డి, వడ్లూరి చంద్రం, ఇమ్మడి నరేష్, బైండ్ల రాజకుమార్, సూళ్ళ పోచయ్య తదితరులు పాల్గొన్నారు



# దళిత యువకుడి పై దాడి చేసిన సంఘటనలో పలువురిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

చేర్యాల మే 1 (తెలంగాణ పత్రిక):చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో ఎల్ల దాస్ నగర్ కు చెందిన ఊపిరి ఉదయ్ అనే బేడ బుడగ జంగాల కుల%శీ%కు చెందిన దళిత వ్యక్తిపై ఆర్ఎస్ఎస్, బిజెపి ,వి హెచ్ పి, బజరంగ్ దళ్ శాఖలకు చెందిన నాయకులు మరికొంతమంది గుంపుగా వచ్చి బట్టలు చింపి కర్రలతో దాడి చేసి బూతులు తిడుతూ వీడియోలు తీసి వైరల్ చేసినారు. దళిత జాతికి అవమానకరంగా మనోభావాలను విఘాతం కలిగించేదిగా రాజ్యాంగ విరుద్ధంగా చట్టాన్ని చేతులకు తీసుకొని దాడికి పాల్పడినారు ఈ సంఘటనకు బాధ్యులైన ప్రతి వ్యక్తిపై %ంఎ,ర్%, అట్రాసిటీ ఆక్టితో పాటు మత విద్వేషాలకు కారకులైనారు . వీరిపై తగు చర్యలు తీసుకొని న్యాయం చేయగలరని చేర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మల్లి గారి యాదగిరి , మాల మానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, సి ఎ పి ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు జెరీజులు పోతులపరశురాములు , కెవిపిఎస్ బి ఎస్ పి షెడ్యూల్ కులాలు, అంబేద్కర్ సంఘం , రామగుల నరేష్ భూమిగారి




రాజేందర్, పుట్టరాజు, బుట్టి భిక్షపతి , సనివాల ప్రసాద్ , భూమిగారి ప్రభాకర్, మల్లి శ్రీనివాస్ దళిత ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం తదితర విభాగాల సిబ్బందిలతో కార్యక్రమం

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి( సాయన్న ) మే 02, 2025 భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (%ణూా్రా+%), కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్హెచ్ఆర్డీ), తెలంగాణ పంచాయతీరాజ్శాఖ భాగస్వామ్యంతో నిర్మల్లో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ శిక్షణను నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జెడ్పీ సీఈవో గోవిందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామసభలు ప్రజల అభిప్రాయాలకు అద్దం పడే వేదికలని, ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం ద్వారా పాలనలో పారదర్శకత, బాధ్యతా భావం పెరుగుతుందని తెలిపారు. శిక్షణ ద్వారా పంచాయతీ కార్యదర్శులు తమ విధులను మరింత మెరుగుపరుచుకునే అవగాహన పొందుతారని ఆయన వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామసభల ప్రాధాన్యం, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన, సమాచార హక్కు చట్ట అమలు, మహిళా సాధికారత, బాలల సంరక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. మొదటి రోజు గురువారం కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు, మహిళా గ్రామసభలు, స్వయం సహాయక బృందాలతో సమన్వయం వంటి అంశాలపై నిపుణులు అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్హెచ్ఆర్డీ ఆదిలాబాద్ శిక్షణ కేంద్ర మేనేజర్ ఏ. రాజేశ్వర్,





ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, రిసోర్స్ పర్సన్స్ సాయిప్రసాద్, తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి మే 02 ((తెలంగాణ పత్రిక)ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నాం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు.ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నాం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు.చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని,ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

# సారయ్యకు ఘన నివాళి

## తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి తొర్రూర్ మండలంలోని గోపాలగిరి గ్రామంలో ఇటీవల మృతిచెందిన యనమల సారయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ల నరేందర్ రెడ్డి, బీజాల వరప్రసాద్, చర్లపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,గోపాలగిరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మణ్, మహేందర్, రవి, దర్గయ్య, యాకన్న, చిట్టి మల్ల, మహేష్, యనమల రాకేష్, యనమల అంజయ్య, యనమల శ్రీనివాస్, గోపాలగిరి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కార్తీక్,



టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించే దిశగా ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్టమొదటి బ్యాచ్ విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తీర్ణులైన సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధి అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. మొట్టమొదటి బ్యాచ్ 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం



పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలను చదివి ఉత్తమ మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారని, భవిష్యత్తులో మంచి స్థానాన్ని సాధించి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన కేశంపేట బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి %-% షాద్నగర్ (రాజమోని. రవీందర్ గౌడ్):తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీష్ రావును శుక్రవారం నాడు హైదరాబాద్లో కేశంపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఆయన్ను ఆత్మీయంగా కలిసిన సందర్భంగా పలువురు నేతలు పార్టీ విషయాలు, ప్రాంతీయ అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ భేటీలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు పల్లె నర్సింహ రావు, షాద్నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, దశరత్, ఇతర మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.వారు హరీష్ రావుకు మండలంలోని స్థానిక పరిస్థితులపై విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా పల్లెభివృద్ధి, వ్యవసాయ రంగ సమస్యలు, నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి, విద్యా ఆరోగ్య రంగాల అభివృద్ధిపై ఆలోచనలు పంచుకున్నారు. హరీష్ రావు తనదైన శైలిలో ప్రతి నాయకుడి అభిప్రాయాన్ని శ్రద్ధగా విని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ



సందర్భంగా నాయకులు హరీష్ రావుతో దిగిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా, పార్టీ వర్గాల్లోనూ కార్యకర్తల్లోనూ హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను చూపిస్తూ, భవిష్యత్తులో నాయకత్వం మరింత బలపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు

# ,టీపీసీసీ ఆదేశానుసారం ఈ రోజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు పాలాభిషేకం,సంబురాలు కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ .



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 2): కేంద్ర క్యాబినెట్ జనఘననతో పాటు కులఘనన కూడా చేయాలని ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఇది ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విజయం, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వ విజయంగా సంబురాలు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో దేశ వ్యాప్తంగా కులఘనన చేపట్టాలని డిమాండ్ చెయ్యడం, తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ అడుగడుగునా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , మంత్రి వర్గం శ్రీ రాహుల్ గాంధీ ఆశయాలను సాధించాలన్న కృతనిశ్చయంతో, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులఘనన చేపట్టి క్యాబినెట్ ఆమోదం తెలిపి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిణీ విషయం తెలిసిందే.ఈ పరిణామాలు పరిగణలోకి తీస్కొని ఈ రోజు జిల్లా కేంద్రం లో పెద్దఎత్తున సంబరాలు చేపట్టారు. లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,మంత్రివర్యులు పొంగులేటి. శ్రీనివాస రెడ్డి ,మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్లకు పాలాభిషేకం మరియు టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ ఎం ఎల్ ఏ నాయిని.రాజేందర్ రెడ్డి ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాల్ల.దుర్గ ప్రసాద్ ,పార్లమెంట్ ఇంచార్జ్ అనిల్ ,పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ ,మాజీ ఏం ఎల్ సి పొట్ల.నాగేశ్వర్ రావు అనుబంధ సంఘాల నాయకులు,కార్పొరేటర్లు, మహిళ నాయకురాళ్ళు, హారిక నాయుడు ఓ బి సి వైస్ చైర్మన్ ప్రతిభా రెడ్డి గోవిందమ్మ నేలవేణి భవాని జ్యోతి రామ చంద్రిక స్వరూప సమీరా రమాదేవి సుగుణ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో జర్నలిస్ట్ ల సమస్యలపై సంఘటిత పోరాటం

## ఏపీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఎస్ హష్మీ



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 02 తెలంగాణ పత్రిక :మేడే స్ఫూర్తితో జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఎస్ హష్మీ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల జర్నలిస్ట్ లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ )ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం శుక్రవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా హష్మీ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల చిన్నచూపు ఉందన్నారు. సకాలంలో అక్రిడిటేషన్ కార్డులు కూడా పొందలేని పరిస్థితిలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ లు సంఘటితంగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య మాట్లాడుతూ 8 గంటల పనివిధానం, కనీస వేతనాల అమలు కోసం కార్మికులు చేసిన పోరాట ఫలితమే మేడే అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మారుస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ అడుగు జాడల్లోనే నడుస్తున్నదని విమర్శించారు. జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికుల శ్రమకు తగ్గ వేతనాలు పొందడం లేదన్నారు. కనీస వేతనాలు అమలు కావడం లేదని చెప్పారు. మేడే సందర్భంగా కార్మికులకు సాధారణ సెలవు ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. హెచ్ యూజే కార్యదర్శి బి జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా, కే నిరంజన్, బి దామోదర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి హెచ్ మధుకర్, పి విజయ, హెచ్ యూజే ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రూ 5 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

జహీరాబాద్ ప్రతినిధి మే 2( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ మండలం మల్చేల్మా గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సహకారం తో రూ 5 లక్ష రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు గ్రామస్థుల కోరిక మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ గారు ఇప్పేపల్లి పిఎసిఎస్ చైర్మన్ మచ్చే0దర్ మరియు మండల గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తో కలిసి ప్రారంభించారు ఈ సంధర్భంగా గ్రామ నాయకులు ప్రజలు ఎమ్మెల్యే మాణిక్ రావు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ కి ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనందం మాజీ ఎంపీటీసీ లు ఇస్మాయిల్ మోయిన్ రాములు ప్రేమ్ సింగ్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్ అలీ అధ్యక్షులు మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ మండల యూత్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచులు చిన్నారెడ్డి నాయకులు గోరెప్ప భీమ్ రావ్ దత్తు రెడ్డి మోహన్ రాథోడ్ శ్రీకాంత్ పిజి శంకర్ యేసు శ్రీనివాస్ పాపన్న కయ్యూమ్ నసీర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు



# సర్కారీ స్కూళ్లలో ఏఐ

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఎంపిక చేసిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 15 నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఏ.ఐ ను వినియోగిస్తూ సులభతరంగా విద్యాబోధన చేసేందుకు చర్యలు చేపట్టారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ ఈ విషయమై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రకటించారు. పాఠశాల విద్యార్థుల పరిజ్ఞానం, నైపుణ్యం పెరిగేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా రాష్ట్రంలోని సర్కార్ బడుల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు ఏఐ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరిలో సర్కార్ బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగి స్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు గతంలో పైలెట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాలో ప్రారంభించారు. వాటిలో..మెదక్ జిల్లాలో బూర్గుపల్లి, మాసాయిపేట , నిజాంపేట,తూప్రాన్, కాళ్లకల్, నర్సాపూర్, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్స్ఎంపికయ్యా యి. భద్రాద్రి జిల్లాలో హన్మాన్బస్తీ, కేటీపీఎస్ కాలనీ, వికలాంగుల కాలనీ, తాతగుడి సెంటర్, పాలకొయ్య తండా, ఓల్డ్ కొత్తగూడెం ప్రైమరీ స్కూల్, ఖమ్మం జిల్లాలో ఎన్ఎస్ సీ ఖమ్మం, మల్లెమడుగు, పాండురంగాపురం, సత్తుపల్లి, సింగారెడ్డిపాలెం, రాజేంద్రనగర్ ప్రైమరీ స్కూల్స్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జనతానగర్, కొంపల్లి, ప్రగతి నగర్, మల్లాపూర్, ఎల్లమ్మ బండ, బహదూర్పల్లి, నారాయణపేట్జిల్లాలో గూడె బెల్లూర్, ముడుమల్, కొల్లంపల్లె, దామరగిద్ద, కర్ని, శివాజీ నగర్, వికారాబాద్ జిల్లాలో ఓల్లాందూరు(తెలుగు మీడియం), దౌల్తాబాద్, కొట్బాస్పల్లి, రేగడ్మేల్వేర్, మల్కాపూర్గని, తాండూర్(ఉర్దూ మీడియం) స్కూళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను అందించే ప్రోగ్రామ్ అమలైంది.అది మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## తిరుమలగిరి తహసీల్దార్ (ఎఫ్ఏసీ) డి.హారిక పదవి బాధ్యతలు స్వీకరణ



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 02 తెలంగాణ పత్రిక : తిరుమలగిరి డిప్యూటీ తహసీల్దార్ గా పని చేస్తున్న డి.హారిక ను తహసీల్దార్ (ఎఫ్ఏసీ) గా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి నియమించారు. ఇక్కడ తహసీల్దార్ పనిచేస్తున్న ఎస్.అశోక్ కుమార్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్.అశోక్ కుమార్, తహసీల్దార్ (ఎఫ్ఏసీ) డి.హారికు బాధ్యతలు అప్పగించారు.

## ఆత్మకూరులో ఉచిత వాలీబాల్ శిక్షణ ప్రారంభం



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక మే 2 ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం సాయంకాలం తెలంగాణ ప్రభుత్వం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం మండల విద్యాధికారి బాలరాజ్ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి పట్టణంలోని వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు వాలీబాల్ క్రీడాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా ఏ చంద్రశేఖర్ అదేశాలతోరూ 8,02,000/- సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



జహీరాబాద్ ప్రతినిధి మే 2( తెలంగాణ పత్రిక):జహీరాబాద్ నియోజక వర్గంలోని న్యాలకల్ కోహిర్ ఝూరసంగ్యం మొగుడంపల్లి జహీరాబాద్ మండలాల గ్రామాల లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను నాయకులు న్యాలకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు కోహిర్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి మొగుడంపల్లి మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్ కాంగ్రెస్ నాయకులు హుగేల్లి రాములు వెంకట్ రెడ్డి అడ్వొకేట్ వాజహత్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ పంపిణీ చేశారు అనంతరం లబ్దిదారులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి డా ఏ చంద్రశేఖర్ కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## గంజాయి స్వాధీనం మహిళపై కేసు నమోదు



నల్లబెల్లి మే 02 (తెలంగాణ పత్రిక) ఎస్ ఐ గోవర్ధన్ సిబ్బంది వేణు, విజయ్ రేవంత్ స్వర్ణ లతో శుక్రవారం రోజు సమయం 10.30 లో నల్లబెల్లి బస్సు స్టాండ్ వద్ద పెట్రోలింగ్ చేయుచున్న సమయం లో ఒక మహిళ మమ్ములను చూసి పారిపోతుండగా మేము అ మహిళను అపి విచారించి చెక్ చేయగా ఆమె పేరు బానోతు తులసి బాయ్ భర్త బిచ్య, గ్రామం సోమ్లా తండా ములుగు అని తెలిపి వ్యవసాయం చేయటం వల్ల వచ్చే ఆదాయం సరిపోక ఒరిసా నుండి గంజాయి తీసుకొచ్చి అవసరం ఉన్న వారికీ ములుగు లో వరంగల్ లో అమ్మేదాన్ని, ఇదే క్రమంలో ఒరిస్సా నుండి తీసుకొచ్చిన గంజాయి ని వరంగల్ మొగిలిచర్ల లో అమ్మటానికి నల్లబెల్లి బస్సు స్టాండ్ లో బస్సు ఎక్కి వెళ్లుదమానుకన్నా క్రమంలో నల్లబెల్లి పోలీస్ వారు అట్టి మహిళను పట్టుకొని ఆమె పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నా ట్లు అ మహిళ వద్ద 15000 విలువగల గంజాయి దొరికిందని ఎస్ ఐ గోవర్ధన్ తెలిపారు

## కవ్వగుడలో భారీ అక్రమ నిర్మాణం పట్టించుకోని అధికారులు

శంషాబాద్ ప్రతినిధి, మే 02,తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కొవ్వగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో భారీ అక్రమ నిర్మాణం చేపట్టారు. 111జీవో లో భారీ కట్టడాలకు అనుమతులు లేనప్పటికీ నిర్మాణదారులు ఎటువంటి అనుమతులు లేకుండా భారీ అక్రమ కట్టడాలను బహుళ అంతస్తులను నిర్మిస్తున్నారు. ఓవైపు శంషాబాద్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు జరుగుతున్న మరోవైపు బహుళ అంతస్తుల నిర్మాణాలను నిర్మిస్తున్నారు. 111జీవోకు తూట్లు పొడుస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మండిపడుతున్నారు. 111 జీవోలో జరుగుతున్న అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేసి ట్రిబుల్ వన్ జిఓ ను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్

శంషాబాద్ ప్రతినిధి, మే 02, తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం, రామాంజపూర్ నుండి వేరుపడి బోటిగూడ ప్రతేక గ్రామ పంచాయతీగా ఏర్పడిన సందర్భంగా నూతన పంచాయతిగా విధులు నిర్వహించెందుకు నూతన భవనాన్ని నిర్మించారు. శుక్రవారం నాడు నూతన భవన ప్రారభోత్సవ కార్యక్రమనికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని పంచాయతీ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచారు.బోటిగూడ గ్రామ ప్రజలు వారి సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నో ఏండ్ల బాధలు తిరాయని,వృద్ధులు, వికలాంగులు పింఛన్ డబ్బులకు,రేషన్ బియ్యనికి రామాంజపూర్ వెళ్లే అవస్థలు తప్పాయని తెలిపారు. దీనికి పూర్తిగా సహాయ, సహకారం అందజేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు,వారిని శాలువా,పూల మాలలతో సత్కారిచారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు గ్రామస్తులు పట్టు పట్టి బోటిగూడ గ్రామపంచాయతి గా ఏర్పాటు చేసుకొనందుకు వారికి అభినందనలు తెలిపారు,అందరూ ఐక్యత తో ఉండి వచ్చే ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా పంచాయతీ పాలకవర్గం ఎన్నుకోవాలని,చిన్న గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం గా తీర్చిద్దికోవాలని ఆయన



పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చేర్మెన్ రవి గౌడ్, వైస్ చేర్మెన్ ప్రభు సాగర్,మాజీ జడ్పీటీసీ తన్వి రాజ్, శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,ఎంపీడీఓ, ఎంపీవో,స్పెషల్ ఆఫీసర్, సెక్రటరీ, స్థానిక నాయకులు ఉన్నారు.

## డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులుకు నోటీసులు జారీ

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 02 తెలంగాణ పత్రిక :కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో మూడు తహసీల్దార్ కార్యాలయం నుంచి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు నోటీసులు జారీ చేశారు.18 నెలలు క్రితం దుండిగల్,నాగారం,బండ్లగూడ ప్రాంతాలలో ప్రభుత్వం డబల్ బెడ్ రూములు కేటాయించింది.గృహ నిర్మాణ,రెవెన్యూ శాఖ అధికారులుసంయుక్తంగా విచారణ చేసి ఇళ్లల్లో లేని వారికి నోటీసులు జారీ చేస్తున్నారు. లబ్ధిదారులకు ఫోన్లు చేసి మండలానికి వచ్చి నోటీసులు తీసుకోవాలని హుకుం జారీ చేస్తున్నారు. డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉండటం లేన్ని లబ్ధిదారులు గా 608 మంది కి గాను గుర్తించారు. ఇప్పటివరకు 200 మంది కి లబ్ధిదారులకు నోటీసులు తీసుకోవడం జరిగింది.మిగతావారు కూడా త్వరలో అందజేస్తామని,ఎందుకు ఉండటం లేదో వారి నుంచి వివరాలతో నోటీసులకి సమాధానం ఇవ్వాలని,సమాధానం ఇవ్వని లబ్ధిదారులు పట్టని రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తిరుమలగిరి తాహాసిల్దార్ (ఎఫ్ఏసి)డి.హారిక తెలియ



జేశారు.. నోటీసులు అందుకున్న లబ్ధిదారులు తిరుమలగిరి తాహాసిల్దార్ కార్యాలయంలో వివరాలు అంద జేశారు.కొందరు డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారు మౌలిక సదుపాయాలులేని కారణంగా నివాసం ఉండటం లేదని, సదుపాయాలు కనిపిస్తే ఉండడానికి సిద్ధంగా ఉన్నామని శ్రీనివాసు తెలియజేశారు..

## భూ భారతి చట్టం అమలులో భాగంగా మే 5 నుంచి 20 వరకు జిల్లాలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

### -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు ఆదేశాలు

నిర్మల్ జిల్లా : ప్రతినిధి (సాయన్న ) మే 02, 2025:- తెలంగాణ పత్రిక భూ భారతి చట్టం అమలులో భాగంగా మే 5 నుంచి 20 వరకు జిల్లాలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌లతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ (ఎంసీఆర్ ఎచ్ఆర్డీ) నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 12,759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్రవ్యాప్తంగా రాబోయే సదస్సుల్లో సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, ప్రతి దరఖాస్తును మే నెలాఖరులోపు పూర్తిగా పరిశీలించి, జూన్ 2 నాటికి పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ప్రజలకు సాయం చేసేందుకు గ్రామ స్థాయిలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూముల్లో పోజిషన్ ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పట్టాలు ఉండి పోజిషన్ లేకపోయినా, తగిన దశల వారీగా పరిశీలన చేయాలని అన్నారు. మే 5న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు విస్తృత చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగు నీరు, పారిశుధ్యం, మెడికల్ క్యాంపులు, విద్యుత్ సరఫరా కల్పించాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ప్రశ్నా పత్రాల రక్షణ కోసం సీసీ కెమెరాలు, పోలీసు భద్రత కల్పించాలని, మధ్యాహ్నం 1.30 తర్వాత గేట్లు మూసి, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోనికి అనుమతించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మంజూరైన 51 వేల ఇండ్లలో



10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే మొదలయ్యాయని, మే 10 నాటికి ఇంటి నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. అర్హుల జాబితా ప్రకటించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సమయానికి అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణ కింద ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేయాలని, భూ సర్వే, ఆర్ఎస్ఆర్ ఎక్సెస్ సమస్యలను పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. అసైన్డ్ భూముల విక్రయాలపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం కింద దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని, అధికారుల సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. నీట్ పరీక్షపై గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల సమాచారం పత్రికలు, మీడియా ద్వారా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఏ డి సర్వ్ అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి సతీమణి.. అమ్మలాంటి గుణం



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 2:) ఖమ్మం : వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు.. చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రిగారి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పళ్లెంలోకి వస్తే.. ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి. ఇంతకీ విషయమేమిటంటే.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు.. స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు.

## ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ ' ప్రతినిధి (తెలంగాణ పత్రిక):రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఆఫ్ ఎం.ఎస్.ఎం.ఈ. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంస్థ అభివృద్ధి కేంద్రంలో ఒప్పంద పద్ధతిన పోస్టులు భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలు తెలిపారు. ర్యాంప్ పథకం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా రంగాల అభివృద్ధికి, మార్కెట్, సాంకేతిక ఆధునికరణ పెంపొందించడానికి కృషి చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలో ఏర్పాటు చేసిన సంస్థ అభివృద్ధి కేంద్రంలో మేనేజర్, సహాయ మేనేజర్ పోస్టులను సృష్టించి, ఒప్పంద పద్ధతిన భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని,




వివరాలకు ఆన్లైన్ లో www.nimsme.gov.in వెబ్ సైట్ లో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పోతంగల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా కల్లూరి హన్మాండ్లు ఎన్నిక



పోతంగల్ తెలంగాణ పత్రిక మే 2. పోతంగల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా కల్లూరి హన్మాండ్లు ఎంపిక అయ్యారని నిజామాబాద్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు నీలం చిన్న రాజులు ప్రకటించరని నూతన అధ్యక్షునిగా ఎంపికైన కల్లూరి హన్మాండ్లు పాత్రికేయులతో తెలిపారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గంలోని పోతం గల్ వర్ని నసురుల్లాబాద్ బాన్సువాడ మండలాలకు బిజెపి పార్టీ నూతన అధ్యక్షులుగా నియమించారని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ నాపై నమ్మకం ఉంచి పోతంగల్ మండలం అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. నాతోటి కార్యకర్తలతో కలిసి పార్టీ కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.బిజెపి పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పోతంగల్ మండలంలోని గ్రామాలలోని సమస్యలపై పోరాటం చేస్తానని ఆయన అన్నారు. నాపై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షుడు బాధ్యతలు అప్పజెప్పినందుకు జిల్లా పార్టీ అధ్యక్షునికి జిల్లా పార్టీ కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు.

## చారిత్మాత్మక నిర్ణయం తీసుకున్న మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు



నిర్మల్- జిల్లా మామడ, మండల్ రిపోర్టర్ మే-2- ( తెలంగాణ పత్రిక)కుల గణన సర్వే చేపట్టాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని లిబిజెపి మండల అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ అన్నారు.ప్రతీ 10సంవత్సరాలకు ఒకసారి చేసే జన గణన కరోనా కారణం గా 2021లో జరగలేదు. కానీ 1950 తర్వాత మొట్ట మొదటి సారి బిజెపి ప్రభుత్వం కేంద్ర కాబినెట్ కుల గణన చేయాలనీ ప్రతిష్టాత్మక నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఉదయం మామడ మండల కేంద్రంలోనీ గాంధీ సర్కిల్ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆశన్న, పవన్, పందిరి సురేందర్, నరేందర్ రెడ్డి, శమంత్ రెడ్డి, రాజు, వంశీ, మల్లేష్, లింగన్న, అనిల్, నితిన్, ,సుధాకర్, లు పాల్గొన్నారు.

## 53వ డివిజన్ లో చలివేంద్రం ప్రారంభం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 2): ఖమ్మం గట్టయ్య సెంటర్ లో భారతీయ జనతా పార్టీ 53వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీలత , ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ యాదవ్ సమక్షంలో మండుతున్న ఎండలకు ప్రయాణికుల మరియు 53వ డివిజన్ ప్రజల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్నటువంటి చలివేంద్రాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షులు నెల్లూరికోటీశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గోవిందరావు , పెరుగు వెంకటరమణ , సన్నే ఉదయ ప్రతాప్ , అల్లిక అంజయ్య , నున్న రవి , ఈవి రమేష్ , మంద సరస్వతి , మేకల నాగేందర్ , వేల్పుల సుధాకర్ , వీరవెల్లి రాజేష్ , రవి రాథోడ్ , శ్యామ్ రాథోడ్ , తాజనత భద్రం , గుత్తా వంశీ కుమిలి శీను , కొనతం లక్ష్మణ్ , గడిల నరేష్ , మారుతి వీరభద్ర ప్రసాద్ , అనిత , విజయ రెడ్డి , 2 టౌన్ నాయకులు డివిజన్ ప్రజలు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సెంట్రల్ టీం



తుర్కపల్లి, మే 2( తెలంగాణ పత్రిక ) తుర్కపల్లి మండలం మాదాపురం, గోపాలపురం గ్రామాల్లో 2023- 24 ఆర్థిక సంవత్సర ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వ జల శక్తి అభియాన్ డిపార్ట్మెంట్ సీనియర్ సైంటిస్ట్ టి .మాధవ్, బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా కొండలు, గుట్టల ప్రాంతాల్లో చేపట్టిన కంటూరు కందకాలు, నీటి నిలువ కందకాల పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రౌండ్ వాటర్ పెరుగుదల రిపోర్టును కేంద్ర జల సంఘమునకు సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, వాటర్ షెడ్ పిఓ వినాయత్ ఆలీ, ఏ పీ ఓ లింగంపల్లి నరసయ్య, ఈసీ సింగమల్ల యశోద, టి ఏ లు చంద్రశేఖర్, జ్యోతి ,భాస్కర్ నాయక్, ఎఫ్ఎస్ లు వెంకటేష్, బాలరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు మహేష్, రామచంద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు .

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహాసిల్దార్



తుర్కపల్లి, మే 2 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తహసిల్దార్ దేశ్య నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం సేకరణ రిజిస్టర్ ను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యమును త్వరితగతిన లారీలతో గోదాములకు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దివ్య, కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం అన్నదాన సత్ర నూతన కమిటీ ఎన్నిక



మఠంపల్లి, మే 2(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్న నాయి బ్రాహ్మణ సత్ర అన్నదాన సత్ర నూతన కమిటీ శుక్రవారం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా మేళ్లచెరువు గ్రామానికి చెందిన గరిడేపల్లి సాంబయ్య.. ఉపాధ్యక్షులుగా మఠంపల్లికి చెందిన మునగపాటి ఆదినారాయణ.. గౌరవాధ్యక్షులుగా పిల్లుట్ల మల్లారావును ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీ మాట్లాడుతూ ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు పదవిలో కొనసాగుతున్నట్లు సత్ర అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తాం అన్నట్లు తెలిపారు ఈనెల 11 12 తేదీల్లో జరుగు మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి తిరు కళ్యాణోత్సవాలు ఉచితంగా అన్నదానం మరియు సాంస్కృతి కార్యక్రమాఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



కొమరం భీం ఆసిఫాబాద్ : ప్రతినిధి (తెలంగాణ పత్రిక): భూ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలో భాగంగా ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాకు ఒక మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సి సి ఎల్ ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, గృహ నిర్మాణ శాఖ ఎం.డి. గౌతమ్, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ క్రిస్టియానో జెడ్ చంగ్తు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, నీట్ పరీక్షలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై మొదటి విడతగా రాష్ట్రంలోని 4 జిల్లాలలో 4 మండలాలలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి వివిధ రకాల సమస్యలపై అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇంకా రాష్ట్రంలోని 28 జిల్లాలలో జిల్లాకు ఒక మండలంలో ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. జూన్ 2వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్రవ్యాప్తంగా జరిగే రెవెన్యూ సదస్సులలో దాదాపు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు సక్రమంగా జరిగేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమిలేని అర్హులైన నిరుపేదలు ఉన్నట్లయితే పట్టాలు ఇచ్చేందుకు సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంతో పాటు భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్లతో పూర్తి చేయాలని తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే కేంద్ర ప్రభుత్వ నిధులు రావని లబ్ధిదారులకు వివరించి నిర్ణీత ప్రదేశంలో ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలట్ గ్రామాలలో మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటి వరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, మిగతా వాటి ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు తమకు అందిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి అనర్హులను తొలగించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 4వ తేదీన నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రాష్ట్రంలోని 24 జిల్లాలలో 190 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 507 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలో భాగంగా పైలట్ మండలముగా జిల్లాలోని పెంచికల్పేట్ మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో బృందాలను నియమించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, నిర్ణీత నమూనాలు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభకు 2 రోజుల ముందే గ్రామాలలో ప్రజలందరికీ తెలిసే విధంగా టామ్ టామ్ నిర్వహిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన జాబితాలో అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగిందని, 287 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నిరంతర విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సిబ్బంది నియామకం, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, నీట్ పరీక్ష సమన్వయకర్త లక్ష్మీనరసింహ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిచే జారీ చేయడమైనది భారత్ సంచార్ నిగం లిమిటెడ్ నెట్వర్క్ టవర్ల నిర్మాణ ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, కాగజ్ నగర్ డివిజన్ ఫారెస్ట్ అధికారి సుశాంత్ బొగాడే తో కలిసి తహసిల్దార్లు, రేంజ్ అధికారులు, బిఎస్ఎన్ఎల్ అధికారులతో టవర్ల ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మారుమూల ప్రాంతాలకు మొబైల్ నెట్వర్క్ సేవలు అందించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల నిర్మాణం, నూతన టవర్ల నిర్మాణం కొరకు స్థలాల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన చోట అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి టవర్ల నిర్మాణం కొరకు స్థలాలను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ తహసిల్దార్ కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామాన్ని జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి జిల్లా ఎస్పీ

### - ఆరోగ్యంగా ఉంటేనే పోలీసులు విధులు సమర్థవంతంగా నిర్వహించవచ్చు



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 02 తెలంగాణ పత్రిక: జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి దృశ్యశ్రవణ మాధ్యమం ద్వారా డాక్టర్ మురళీధర్ తో ఆరోగ్య సమస్యలు – జాగ్రత్తల గురించి రావుల గిరిధర్, ఐపిఎస్ జిల్లా పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది ఉదయం సాయంత్రం వేళల్లో వ్యాయామం చేసి ఆరోగ్యవంతమైన పోలీసుగా ప్రజలకు భరోసా కల్పిస్తూ బాధ్యతగా నిలవాల్సిన అవశ్యకత ఉందని ఎస్పీ అన్నారు. వ్యాయామంలేని మానవుడు ఈ సమాజంలో అనేక రోగాలబారిన పడుతూ చిన్నతనంలోనే షుగర్, బీపీ, థైరాయిడ్, రకరకాల వ్యాధులతో మానవుని జీవితం ప్రశ్నార్థకంగా మారుతున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరు వ్యాయామంపైన శ్రద్ధ పెట్టాలని, మార్నింగ్ వాకింగ్ ఈవెనింగ్ వాకింగ్ ముఖ్యమని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ పోలీసుఅధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకపోవడంతో ఎన్నోరకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, అలాగే వారి కుటుంబసభ్యుల ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగాను మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహారపదార్థాలలో కల్తీ ఉంటుందని వాటిని నివారించాలని సూచించారు. కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్యభద్రతను సద్వినియోగం చేసుకోవాలని, 40 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, డిసిఆర్బి ఎస్సై తిరుపతి రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్ కి బలమైన బాట బాలశక్తి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.






నిర్మల్ జిల్లా : ప్రతినిధి ( సాయన్న ) మే 02, 2025 బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ సంస్థలోరాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు, రీజినల్ డైరెక్టర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణ ఆహ్వానం మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలలలో అమలవుతున్న 'బాలశక్తి' కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంలోని నాలుగు కీలక అంశాలైన హెల్త్ అండ్ వెల్నెస్, ఫైనాన్షియల్ లిటరసీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఎక్స్పోజర్ విజిట్స్ పై విస్తృతంగా వివరించారు. బాలశక్తి కార్యక్రమంలో ఆరోగ్యం, వెల్నెస్, ఆర్థిక అవగాహన, నైపుణ్య అభివృద్ధి, సామాజిక సంస్థల సందర్శనలపై కేంద్రంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, బాలికలకు పోషకాహారం, కళ్లద్దాలు, అవసరమైన వైద్యసాయం అందించినట్లు పేర్కొన్నారు. బాలికల్లో ఆర్థిక, సాంఘిక అవగాహన, క్రమశిక్షణ పెంచేందుకు జిల్లాలోని ప్రముఖ బ్యాంకులకు, ప్రభుత్వ రంగ సంస్థలకు, చారిత్రాత్మక ప్రదేశాలను విద్యార్థులు సందర్శించినట్లు తెలిపారు. కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి స్కిల్ కోర్సులు అమలు చేస్తున్నామని తెలిపారు. నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలల విద్యార్థులు చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడంతో వారికి విశేష అనుభవం లభించిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్ హెచ్ఆర్డీ డైరెక్టర్ రమేష్, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనరసమ్మ, జిల్లాల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల జ్ఞాపకాలు



భీమదేవరపల్లి మండల ప్రతినిధి, మే 2 (తెలంగాణ పత్రిక) మండలంలోని ముల్కనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1986-1987 సంవత్సరములో పదవ తరగతి చెందిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా 38 సంవత్సరాల క్రిందట తాము చదువుకున్న పాఠశాల రోజులు గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు రాబోయే రోజుల్లో ఆరోగ్యం గురించి మెలుకువలు పాటించాలని గుర్తు చేసుకున్నారు కలసి భోజనం చేశారు మృతి చెందిన చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులకు నివాళులర్పించి మౌనము పాటించారు. ఈ కార్యక్రమంలో సదాలక్ష్మి, మారేపల్లి అనిత రాణి, ఐలన్న అలిగి రెడ్డి సదాశివరెడ్డి, గుడికందుల ప్రభాకర్, గిరబోయిన కొమురయ్య, చిగురాల శ్రీనివాసు, గంజి రాజమౌళి, మాడుగుల శ్రీనివాసు, విక్రమ్ కుమారులతోపాటు 60 మంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



సూర్యాపేట జిల్లా బ్యూరో, మే 02 (తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణం కేంద్రంలో శ్రీనగర్ కాలనీ ఫ్రెండ్స్ యూత్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు స్థలం హై స్కూల్ దగ్గర శ్రీనగర్ కాలనీ ప్రారంభకులు 19 వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి అట్లూరి మంజుల శ్రీ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ హుజూర్నగర్ శ్రీనివాసుల రవి కుమార్ సీనియర్ అడ్వకేట్ బహుమతుల వివరాలు ప్రథమ బహుమతి 15,116లు ద్వితీయ బహుమతి 12,116 తృతీయ బహుమతి 10,116 చతుర్థ బహుమతి 8,116 ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మంజుల రవికుమార్ చిన్నగాని బాలకృష్ణ గౌడ్ నక్క బాలకృష్ణ గౌడ్ చామకూరి అంజి గౌడ్ లైట్ మోటార్ అసోసియేషన్ అధ్యక్షులు

# వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

తుర్కపల్లి, మే 2 (తెలంగాణ పత్రిక)స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుర్కపల్లి మండలం వడ్డెర సంఘం నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4 వ తేదీన ఆలేరు పట్టణ కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లెపు మహేందర్, ఒర్సు బిక్షపతి, దండ్ల పెంటయ్య, విగ్రహ దాత ఇరగదీడ్ల వెంకటేష్, గొల్లెన శీను, ఏత్తరి గణేష్, పల్లపు నర్సింలు, లక్ష్మయ్య, దండ్ల శీను, పల్లపు రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.




# 10వ తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం




భీమారం తెలంగాణ పత్రిక మే 2 జీర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమారం పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సన్మానం. భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమారం లో ఇటీవల ప్రకటించిన పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించి 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు సిహెచ్. శ్రీజ 540, పి. రచన 531, ఏం. మనుశ్రీ 530 సిహెచ్. సుచిత్ర 519 జి. రిషిత 511 మరియు డి. పవిత్ర 509 లను ఈరోజు జీర్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీర్స్ స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని మరియు విద్యార్థులను అభినందిస్తూ ఉన్నత చదువులలో కూడా విద్యార్థులు ఇలాగే చదువు కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగడి ఆనంద్ కుమార్ తో పాటుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్, భీమారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, నాయకులు బక్కురి నరేష్, చెక్కపల్లి సంజీవ్ ,దేవనపల్లి సుధీర్,బొమ్మెన ప్రశాంత్,ఇండ్ల శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.